# విషయ సూచిక


71. ఆరాధన (WORSHIP)

72. బైబిలు ధ్యానము (BIBLE STUDY)

73. ప్రార్థన (PRAYER)

74. ఆత్మీయ క్రమ శిక్షణలు (SPIRITUAL DISEIPLINES)

75. నీ కుటుంబం కొరకు జాగ్రత్త ( CARING FOR YOUR FAMLY)

76. ఇరుగు పొరుగు వారి పట్ల జాగ్రత్త (CARING FOR YOUR NEIGHBORS)

77. సంఘము కొరకు జాగ్రత్త (CARING FOR THE CHURCH)

78. సంఘ ఐక్యత (CHURCH UNITY)

79. స్వస్థత కొరకు ప్రార్థన (PRAYINIG FOR HEALING)

80. సాక్ష్యమిచ్చుట (WITNESSINGS)

81. సువార్తీకరణ (EVANGELISM)

82. దేవుని పిలుపు (THE CALL OF GOD)

83. సువార్త కొరకు శ్రమ పడుట (SUFFERING FOR THE GOSPEU)

84. మిళిత సంస్కృతి సేవలు (CROSS-CULTURAL MISSIONS)

## 71. ఆరాధన

## యెహోను 4 : 4-26

**యెహోను 4**

4. ఆయన సమరయ మార్గమున వెళ్లవలసి వచ్చెను గనక
5. యాకోబు తన కుమారుడైన యోసేపుకిచ్చిన భూమి దగ్గరనున్న సమరయలోని సుఖారను ఒక ఊరికి వచ్చెను.
6. అక్కడ యాకోబు బావి యుండెను గనుక యేసు ప్రయాణము వలన అలసియున్న రీతినే ఆ బావి యొద్ద కూర్చుండెను. అప్పటికి ఇంచుమించు పండ్రెండు గంటలాయెను.
7. సమరయ స్త్రీ ఒకతె నీళ్ళు చేదుకొనుటకు అక్కడికి రాగా యేసు - నాకు దాహమునకిమ్మని ఆమె నడిగెను.
8. ఆయన శిష్యులు ఆహారము కొనుటకు ఊరిలోనికి వెళ్ళియుండిరి.
9. ఆ సమరయ స్త్రీ యూదుడవైన నీవు సమరయ స్త్రీనైన నన్ను దాహమున కిమ్మని యేలాగు అడుగుచున్నావని ఆయనతో చెప్పెను. ఏలయనగా యూదులు సమరయలతో సాంగత్యము చేయరు.
10. అందుకు యేసు నీవు దేవుని వరమును నాకు దాహమునకిమ్మని నిన్ను అడుగుచున్న వాడెవడో అదియు ఎరిగియుంటే నీవు ఆయనను అడుగుదువు. ఆయన నీకు జీవజలమిచ్చునని ఆమెతో చెప్పెను.
11. అప్పుడా స్త్రీ అయ్యా, ఈ బావి లోతైనది, చేదుకొనుటకు నీకేమియు లేదే ; ఆ జీవజలము ఏలాగు నీకు దొరుకును?
12. తానును తన కుమాళ్ళును, పశువులను, ఈ బావి నీళ్ళు త్రాగి మాకిచ్చిన మన తండ్రియైన యాకోబు కంటే నీవు గొప్ప వాడవా ? అని ఆయనను అడిగెను.
13. అందుకు యేసు ఈ నీళ్ళు త్రాగు ప్రతివాడును మరల తప్పిగొనును ;
14. నేనిచ్చు నీళ్ళు త్రాగు వాడెప్పుడును దప్పిగొనడు ; నేను వానికిచ్చు నీళ్ళు నిత్య జీవమునకై వానిలో ఊరెడి నీటి బుగ్గగా ఉండునని ఆమెతో చెప్పెను.
15. ఆ స్త్రీ ఆయనను చూచి అయ్యా, నేను దప్పిగొనకుండునట్లును, చేదుకొనుట కింతదూరము రాకుండునట్లును, ఆ నీళ్ళు నాకు దయచేయమని అడుగగా
16. యేసు నీవు వెళ్ళి నీ పెనిమిటిని పిలుచుకొని యిక్కడకి రమ్మని ఆమెతో చెప్పెను.
17. ఆ స్త్రీ నాకు పెనిమిటి లేడనగా, యేసు ఆమెతో నాకు పెనిమిటి లేడని నీవు చెప్పిన మాట సరియే;
18. నీకు అయిదుగురు పెనిమిట్లుండిరి, ఇప్పుడు ఉన్నవాడు నీ పెనిమిటి కాడు, సత్యమే చెప్పితివనెను.
19. అప్పుడా స్త్రీ అయ్యా, నీవు ప్రవక్తవని గ్రహించుచున్నాను.
20. మా పితరులు ఈ పర్వతమందు ఆరాధించిరి గాని ఆరాధింపవలసిన స్థలము యెరూషలేములో వున్నదని మీరు చెప్పుదురని ఆయనతో అనగా యేసు ఆమెతో ఇట్లనెను.
21. అమ్మా, ఒక కాలము వచ్చుచున్నది, ఆ కాలమందు ఈ పర్వతము మీదనైనను యెరూషలేములో నైనను మీరు తండ్రిని ఆరాధింపరు. నా మాట నమ్ముము.

22. మీరు మీకు తెలియని దానిని ఆరాధించువారు, మేము మాకు తెలిసిన దానిని ఆరాధించువారము; రక్షణ యూదులో నుండియే కలుగుచున్నది.
23. అయితే యదార్థముగా ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను తండ్రిని ఆరాధించుకాలము వచ్చుచున్నది. అది ఇప్పుడును వచ్చేయున్నది. తన్ను ఆరాధించువారు అట్టివారే కావలెనని తండ్రి కోరుచున్నాడు.
24. దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధింపవలెనననెను.
25. ఆ స్త్రీ ఆయనతో క్రీస్తనబడిన మెస్సీయ వచ్చునని నేనెరుగుదును. ఆయన వచ్చినప్పుడు మాకు సమస్తమును తెలియజేయునని చెప్పగా
26. యేసు నీతో మాటలాడుచున్న నేనే ఆయనని ఆమెతో చెప్పెను.

## 71. ఆరాధన (యోహాను 4 : 4-26)
## ధ్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయం**: (INTRODUCTION) :- ఆరాధన తరచుగా పాటలు పాడడము మరియు ప్రభువును స్తుతించుటతోను కూడియున్నది. అయినప్పటికినీ, ఆరాధన చాలా ఎక్కువై వుంది. ఆరాధన జీవిత విధానమైయున్నది. మన స్వరముతో దేవుని స్తుతించుట, కానీ బాగా ప్రభువుతో మన సత్సంబంధము యొక్క దృక్పదాలన్నియు ఇమిడ్చిబడి యున్నది. మన నిత్య జీవితములో ఇతరులతో కలిసి యుండే విధానము కూడా ఆరాధనలో ఒక భాగమై యున్నది. ఆరాధన అనగా మన జీవితములో ప్రతిది దేవునికి సమర్పింపబడడము. అనగా మనము చేసే ప్రతి పని వలన దేవుని మహిమ ఘనతను తీసుకొని రావడము (యోహాను 17 :4) యేసు సమరయలో వున్నప్పుడు నీళ్ళు తోడుకొనుటకు బావి యొద్దకు వచ్చిన స్త్రీతో మాట్లాడడము మొదలు పెట్టెను. ఆమె వ్యక్తిగత జీవితములో ఆరాధన యొక్క అంశమును గ్రహించుటకు ఆయన దేవుని వరమును గూర్చి మరియు జీవ జలమును గూర్చి మాట్లాడ మొదలిడెను. మెస్సీయాయైన యేసును ఎలా ఆరాధించవలెనో తెలియని ఆ సమరయ స్త్రీ యొక్క జీవితము ఆరాధన నుండి మార్చబడెను.

**గురి, ఆశయాలు** : (GOALS)

**జ్ఞానము** : (KNOWLEDGE)

ఆరాధన జీవిత విధానమని, తద్వారా దేవునికి మహిమ అని గ్రహించుట.

ఆత్మతో, సత్యముతో ఆరాదించుట ప్రాముఖ్యమని గుర్తించుట. సత్య వాక్యముతో శరీర భావనలు, స్పందనలు సముచితమై యుండాలి.

**తీరు, విధము** : (ATTITUDE)

యేసుతో సత్సంబంధము వలన జీవ జల ప్రవాహమునందు లోతైన ఆనందాన్ని కలిగియుండుట.

**కార్యాలు** :(ACTIONS)

మన జీవితాన్ని తన ఆధీనములోకి తీసుకొనుటకు పరిశుద్ధాత్మకు అనుమతినిచ్చుట.

సజీవ యాగముగా శరీరాన్ని సమర్పించుకొనుట, దేవుని యెదుట పరిశుద్ధంగా, సంతోషంగా వుండుట సత్యమైన సరియైన ఆరాధన.

**జ్ఞాపకముంచుకోవలసిన వాక్య బాగాలు :**

కొలొస్స 3 : 15-17 "క్రీస్తు అనుగ్రహించు సమాధానము మీ హృదయములలో ఏలుచుండనియ్యుడి; ఇందు కొరకే మీరొక్క శరీరముగా పిలువబడితిరి, మరియు కృతజ్ఞులై యుండిడి. సంగీతములతోను కీర్తనలతోను ఆత్మ సంబంధమైన పద్యములతోను ఒకనికొకడు భోదించుచు, బుద్ధి చెప్పుచూ కృపా సమితముగా దేవుని గూర్చి గానము చేయుచు, సమస్థ విధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివశింపనియ్యుడి. మరియు మాట చేతగాని క్రియ చేతగాని, మీరేమి చేసినను ప్రభువైన యేసు ద్వారా తండ్రియైన దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లించుచు సమస్థమును ఆయన పేరట చేయుడి".

హెబ్రి 10:25 "కొందరు మానుకొనుచున్నట్లుగా, సమాజముగా కూడుట మానక, ఒకనినొకడు హెచ్చరించుచు, ఆ దినము సమీపించుట మీరు చూచిన కొలది మరి యెక్కువగా ఆలాగు చేయుచు, ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురి కొల్పవలెనని ఆలోచింతము".

**ధ్యానము కొరకైన వాక్య బాగాలు** :
కీర్తనలు 150, యోహాను 4 : 23 -24, అపొకా 2 : 42 -48, 16 : 13-33,
ఎఫెసీ 5 : 19-22, కొలొస్స 3 : 12-17, హెబ్రీ 10 : 19-25

**పాఠము నందలి ప్రశ్నలు** :

1. సమరయ గుండా వెళ్లడము వలన యేసు మన:పూర్వకంగా ఎలాగు జీవించియుండెను? ఆరాధనతో ఏమి జరగవలెను ?
   (యోహాను 4 : 4)
2. యేసు అలసిపోవడము తండ్రి కొరకు ఆయన సామర్థ్యము ఎలాగుండెను ?
   (యోహాను 4 : 6-7)
3. సమరయ స్త్రీతో మాట్లాడడము వలన యేసు సాంప్రదాయాలను నిషేదించాడు అవి ఏమిటి?
   (యెహాను 4 : 9, 27)
4. అంటరాని ఒక వ్యక్తి పట్ల యేసు ఎలాగు తన సంబంధాన్ని సాగించాడు ?
   (యెహాను 4 : 7-14)
5. సమరయ స్త్రీకి యేసు ఏమి ఇస్తానని చెప్పాడు ?
   (యెహాను 4 : 10,14)
6. జీవ జలమును పొందుకొనుటకు ఈ బావి లోతైనది కదా అని ఆ స్త్రీ అనడములో జీవ జలమును గూర్చి ఆ స్త్రీ ఏమని తలంచింది?
   (యెహాను 4 : 11)
7. బావి నీటిని, జీవజలమును గూర్చి యేసు ఎలా పోల్చి చెప్పాడు ?
   (యోహాను 4 : 13-15)
8. జీవ జలము కొరకు ఆ స్త్రీ ఎలా అభ్యర్ధన చేసుకొన్నది ?
   (యోహాను 4 : 15)
9. నీ భర్తను పిలుచుకొని రమ్మని యేసు ఆ స్త్రీతో ఎందుకు చెప్పాడు ?
   (యోహాను 4 : 16-18)
10. యేసుతో ఆ స్త్రీ చెప్పిన చివరి సాకు ఏమిటి ?
    (యోహాను 4 : 19-20)
11. ఆరాధనను గూర్చి యేసు ఆ స్త్రీతో ఏమి చెప్పాడు ?
    (యోహాను 4 : 21-25)
12. మన:పూర్వకంగా ప్రభువు కొరకు జీవించుటకు ఎదురయ్యే సవాళ్లను పేర్కొనుము?
    (యోహాను 4 : 6-22)
13. యేసు మెస్సీయా అనడములోని వాస్తవికత ఏమిటి ?
    (యెహాను 4 : 25-26)

**చర్చనీయాంశాలు :**

1. ఆరాధన అనగా ఏమి ?
   (రోమా 12 : 1)
2. ప్రభువు కొరకు జీవించుటకు ఎలాగు అడుగు వేయవలెను ?
   (యోహాను 4 : 4)
3. మనము అలసియున్నప్పుడు, ఇతరులతో ఎలాగు ప్రభావము చూపవలెను ?
   (యోహాను 4 : 6-7)
4. సువార్తనందిచుటకు మనము ఎదుర్కొనే సామాజిక ఆటంకాలు ఏమిటి ?
   (యోహాను 4 : 8)
5. ఆరాధనలో ఎవరు దాగియున్నారు ? ఏవైన సూక్ష్మ బేధాలున్నాయా ?
   (యోహాను 4 : 9)
6. యేసు కొరకు ప్రజలను పట్టడములో సామాజిక అడ్డంకులను ఎలాగు అధిగమించగలము?
   (యోహాను 4 : 10)
7. ఆరాధనకు జీవ జలము ఎలాంటి సంబంధము కలిగియున్నది ?
   (యోహాను 4 : 10)
8. ఆరాధనలోని చెడ్డ అవరోదాలు లేక భేదములు ఏమిటి ?
   (యోహాను 4 : 11)
9. ప్రభువు ఆరాధన మార్గములో వున్న స్వార్ధ కదలికల యొక్క రకాలు ఏమిటి ?
   (యోహాను 4 : 15)
10. దేవున్ని ఆరాదించుటకు గల కారణాలు ఏమిటి ?
   (యోహాను 4 : 13 -19)
11. ఆరాధనకు ఎక్కడ మనము కూడుకొనాలి అనేది విషయమా ? ఎందుచేత ?
   (యోహాను 4 : 21)
12. ఎందుకు దేవుని ఆరాదించువారు ఆత్మతోను సత్యముతో ఆరాధించాలి ?
   (యోహాను 4 : 23 - 24)
13. ఎందుకు మనము దేవున్ని స్తుతించి ఆరాధించాలి అనడానికి యేసు ఇచ్చిన కారణాలు ఏమిటి ?
   (యోహాను 4 : 26)

## 72. బైబిల్ ధాన్యము

## అ.కా 11 : 19-26 మరియు లూకా 24 : 13-32

**అపొస్తలుల కార్యములు 11**

19. స్తెఫను విషయముతో కలిగిన శ్రమను బట్టి చెదరిపోయిన వారు యూదులకు తప్ప మరి ఎవనికిని వాక్యము బోధింపక ఫెనీకే, కుప్ర, అంతియొకయ ప్రదేశముల వరకు సంచరించిరి.

20. కుప్రీయులు కొందరును కురేనీయులు కొందరును వారిలో ఉండిరి. వీరు అంతి యెకయకు వచ్చి గ్రీసు దేశపు వారితో మాటలాడుచు ప్రభువైన యేసును గూర్చిన సువార్త ప్రకటించిరి.

21. ప్రభువు హస్తము వారికి తోడై యుండెను గనుక నమ్మిన వారనేకులు ప్రభువు తట్టు తిరిగిరి.

22. వారిని గూర్చిన సమాచారము యెరూషలేములో నున్న సంఘపు వారు విని బర్నబాను అంతియెకయ వరకు పంపిరి.ఆరాధన

23. అతడు వచ్చి దేవుని కృపను చూచి సంతోషించి, ప్రభువును స్థిర హృదయముతో హత్తుకొనవలెనని అందరిని హెచ్చరించెను.

24. అతడు పరిశుద్ధాత్మతోను విశ్వాసముతోను నిండుకొనిన సత్పురుషుడు బహుజనము ప్రభు పక్షమున చేరిరి.

25. అంతట అతడు సౌలును వెదుకుటకు తార్సునకు వెళ్ళి అతనిని కనుగొని అంతియెకయకు తోడుకొని వచ్చెను.

26. వారు కలసి యొక్క సంవత్సరమంతయు సంఘములో వుండి బహుజనులకు వాక్యమును భోధించిరి. మొట్టమొదట అంతియెకయలో శిష్యులు క్రైస్తవులనబడిరి.

**లూకా 24 : 13-32**

13. ఇదిగో ఆ దినమందే వారితో ఇద్దరు యెరూషలేమునకు ఆమడ దూరమున వున్న ఎమ్మాయు అను గ్రామమునకు వెళ్ళుచు

14. జరిగిన ఈ సంగతులన్నిటిని గూర్చి యొకరితోనొకరు సంభాషించుచుండిరి.

15. వారు సంభాషించుచు ఆలోచించుకొను చుండగా, యేసు తానే దగ్గరకు వచ్చి వారితో కూడా నడిచెను.

16. అయితే వారాయనను గుర్తు పట్టలేకుండా వారి కన్నులు మూయబడెను.

17. ఆయన మీరు నడుచుచు ఒకరితో ఒకరు చెప్పుకొనుచున్న ఈ మాట లేమని అడుగగా వారు దు:ఖముఖులై నిలిచిరి.

18. వారితో క్లెయొపా అనువాడు యెరూషలేములో బసచేయుచుండి, ఈ దినములలో అక్కడ జరిగిన సంగతులు నీవొక్కడవే యెరుగవా ? అని ఆయనను అడిగెను.

19. ఆయన అవి ఏవని వారిని అడిగినప్పుడు వారు నజరేయుడైన యేసును గూర్చిన సంగతులే ; ఆయన దేవుని యెదుటను ప్రజల యెదుటను క్రియలోను వాక్యములోను శక్తి గల ప్రవక్తయై యుండెను.

20. మన ప్రధాన యాజకులును అధికారులను ఆయనను ఏలాగు మరణశిక్షకు అప్పగించి, సిలువ వేయించిరో నీకు తెలియదా ?

21. ఇశ్రాయేలును విమోచించబోవువాడు ఈయనే అని మేము నిరీక్షించి యుంటిమి ; ఇదిగాక ఈ సంగతులు జరిగి నేటికి మూడు దినములాయెను.

22. అయితే మాలో కొందరు స్త్రీలు తెల్లవారగానే సమాధి యొద్దకు వెళ్ళి, ఆయన దేహమును కానకవచ్చి

23. కొందరు దేవదూతలు తమకు కనబడి ఆయన బ్రతికియున్నాడని చెప్పిరని మాతో చెప్పి మాకు విస్మయము కలుగచేసిరి.

24. మాతో కూడా వున్న వారిలో కొందరు సమాధి యొద్దకు వెళ్ళి ఆ స్త్రీలు చెప్పినట్లు కనుగొనిరి గాని, ఆయనను చూడలేదని ఆయనతో చెప్పిరి.

25. అందుకాయన - అవివేకులారా, ప్రవక్తలు చెప్పిన మాటలన్నిటిని నమ్మని మందమతులారా

26. క్రీస్తు ఈలాగు శ్రమపడి తన మహిమతో ప్రవేశించుట అగత్యము కాదా అని వారితో చెప్పి

27. మోషేయ సమస్త ప్రవక్తలును మొదలుకొని లేఖనములన్నిటిలో తన్ను గుర్చిన వచనముల భావము వారికి తెలిపెను.

28. ఇంతలో తాము వెళ్ళుచున్న గ్రామము దగ్గరకు వచ్చినప్పుడు ఆయన ఇంకా కొంత దూరము వెళ్ళినట్లు అగుపడగా

29. వారు సాయంకాలము కావచ్చినది, ప్రొద్దు గ్రుంకినది, మాతో కూడా ఉండమని చెప్పి, ఆయనను బలవంతము చేసిరి. గనుక ఆయన వారితో కూడా ఉండుటకు లోపలికి వెళ్ళెను.

30. ఆయన వారితో కూడ భోజనమునకు కూర్చున్నప్పుడు, ఒక రొట్టెను పట్టుకొని స్తోత్రము చేసి దాని విరిచి వారికి పంచిపెట్టగా

31. వారి కన్నులు తెరువబడి ఆయనను గుర్తు పట్టిరి. అంతట ఆయన వారికి అదృశ్యుడాయెను.

32. అప్పుడు వారు ఆయన త్రోవలో మనతో మాటలాడుచు లేఖనములను మనకు భోదపరచుచున్నప్పుడు మన హృదయము మనలో మండుచుండలేదా అని యొకనితో ఒకడు చెప్పుకొనిరి.

## 72. బైబిలు ధ్యానం : చెదిరిపోయిన సంఘం - ఎమ్మాయి మార్గము

## అపో॥కా 11 : 19-26, లూకా 24 : 13-32)

## ధ్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయం** :(INTRODUCTION) :- అంతియొకయలో అనేకమంది క్రైస్తవులుగా పిలువబడిరి. యేసు పునరుత్థానుడైన తరువాత, శిష్యులకు ఏమి చేయవలెనో ప్రభువు వివరించి యుండెను. పౌలు మరియు బర్నబా ఒక సంవత్సర సేవా పరిచర్య ఫలితంగా అనేకమంది క్రైస్తవులుగా తయారైరి. మనం నిరంతరం ఆత్మీయతలో ఎదుగునట్లు నిత్యము క్రీస్తుతో సత్సంబందాన్ని కలిగియుడాలి. అనగా దేవుని వాక్యము నందు పెంపారు చుండవలెను. వాక్యము మనలో ఉండడం వలన ఆయన మనలో ఉన్నాడని ఎరుగుదుము ఎందుకనగా ఆయన సజీవమైన దేవుని వాక్యమై యున్నాడు. "ఆ వాక్యము శరీర ధారియై , కృపా సత్యసంపూర్ణుడుగా మన మధ్య నివశించెను" (యోహాను 1:14) దురదృష్టవశాత్తు దేవుని వాక్యము ప్రక్కన అనేకమైనవి చేరి మనలను వేరు చేయడం .జరుగుతుంది. దేవుని వాక్యము వైపు చూడడము బదులుగా మన స్వంత జ్ఞానము వైపు చూచుచున్నాము. బైబిల్ దేవుని వాక్యమై యున్నది. ఆయన వాక్యము మార్పులేనిది, ఖచ్చితమైనది మన జీవితాలకు అన్వయించు కొనదగినది. దేవుని వాక్య ద్యానము తప్పనిసరైనది. ఎందుకనగా ఆ వాక్యము మన పాదములకు దీపమును మన త్రోవకు వెలుగైయున్నది (కీర్తనలు 119:105)

**గురి, ఆశయాలు :** (GOALS)

జ్ఞానము : (KNOWLEDGE)

దేవుని వాక్యము అద్దం వంటిది, అది లోపాలు తెలియజేస్తుంది, మన జీవితాలకు మార్గదర్శి అని గ్రహించుట. మన అవసరతలు తెలియజేస్తుంది, సరియైన మార్గములో నడిపిస్తుంది, మరియు యేసులో సరియైన సత్సంబంధానికి దోహద పడుతుందని గ్రహించవలెను.

యేసుతో దగ్గరి సంబంధము కొరకు నిరంతరము వాక్యమును ధ్యానించవలెనని గుర్తించుట.

**తీరు విదము :** (ATTITUDE):-

అనుదిన ఆహారంగా దేవుని వాక్యము కొరకు ఆకలికలిగి యుండుట

**కార్యాలు :** (ACTIONS)

దేవుని వాక్యమును చదువుటకు సమయము కేటాయించుట.

మన జావితములో ఆయన చిత్తము కొరకు అనుదినము దేవుని వాక్యమును ద్యానించుట.

**జ్ఞాపకముంచుకొనవలసిన వాక్యబాగాలు:-**

కీర్తనలు 119 : 9 -11 యౌవనులు దేని చేత తమ నడతను శుద్ధిపరుచుకొందురు? నీ వాక్యమును బట్టి దానిని జాగ్రత్తగా చూచుకొనుట చేతనే గదా ? నా పూర్ణ హృదయముతో నిన్ను వెదకి యున్నాను నన్ను నీ ఆజ్ఞలను విడచి తిరుగనియ్యకుము. నీ యెదుట నేను పాపము చేయకుండునట్లు నా హృదయములో నీ వాక్యము ఉంచుకొనియున్నాను". మత్తయి 4:4 " అందుకాయన మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదుగాని దేవుని నోటినుండి వచ్చు ప్రతి మాట వలనను జీవించును అని వ్రాయబడి యున్నదనెను".

**<u>ద్యానము కొరకైన వాక్యబాగాలు:-</u>**

ద్వితీ 6: 6-9,యెహోషువా 1 :8 కీర్త 42 : 1,  119 :9 -11

మత్తయి 4 : 1 -11, లూకా 4 :1-12  అపో ॥కొ 17:11 2 తిమోతి 3: 16-17, హెబ్రి 4 :12

**పాఠమునందలి ప్రశ్నలు** :-

1. వర్తమానమును తీసుకొని వెళ్ళునది ఎవరు ?
   (అపో॥కా 11 : 19 -21 )
2. దేవుని వాక్యమును లోకము లోనికి తీసుకొని వెళ్ళినపుడు వచ్చిన ఫలితము ఏమిటి ?
   (అపో ॥కా 11 :21 -23 )
3. బర్నబా ఎలాగు వివరించబడెను ?
   (అపో ॥ కా 11 : 24 )
4. ఎందుకు బర్నబా పౌలును విడిచి వెళ్ళాడు ?
   (అపో ॥కా 11 : 25 - 26 )
5. పౌలు, బర్నబా వారి సంవత్సర సేవ గురించిన అంతర్భావమేమిటి ?
   (అపో ॥ కా 11 : 26 )
6. ఎమ్మాయి మార్గములో నడచి వెళ్ళే ఇద్దరు శిష్యులను యేసు కలవడములోని భావమేమిటి ?
   (లూకి 24 : 13-16 )
7. ఎందువలన వారు విస్మయము నొందరని వారు తెలుసుకొనిరి ?
   (లూకా 24 : 17 -14 )
8. అవివేకులారా ప్రవక్తలు చెప్పిన మాటలు నమ్మని మందమతులారా అని యేసు ఎందుకు అన్నాడు?
   (లూకా 24 : 25 )
9. యేసును గూర్చి మోషేయు మరియు ప్రవక్తలు ఏమి చెప్పిరి ?
   (లూకా 24 : 27 )
10. యేసు ఎందుకు వారికి లేఖనాలను చూపించాడు ?
    (లూకా 24: 27, 32 )
11. యేసు రొట్టెను విరిచి కృతజ్ఞతాస్తుతులు చెల్లించి వారికివ్వడము గూర్చిన ఆంతర్యమేమిటి ?
    (లూకా 24 : 30 )
12. వారి కన్నులు తెరువబడినప్పడు వారు గ్రహించినదేమిటి ?
    (లూకా 24 : 32 )

**చర్చనీయాంశాలు** :-

1. ఏ పరిస్థితులలో మనము ఇతరులకు దేవుని వాక్యమును అందించగలము ?
   ( అపో ॥ కా 11 : 19 -20, లూకా 24 : 27 )
2. దేవుని మహిమ కొరకు కష్టములను మనము ఎలా ఉపయోగించగలము ?
   (అపో ॥ కా 11 : 19 - 21 )
3. ఉదాహరణకు దేవుడు తన వర్తమానము అందించుటకు ఎవరిని పంపుతారు ?
   (అపో ॥ కా 11 : 19 -21 )
4. దేవుని పనికొరకు వెళ్ళడానికి ఎవరి శక్తి మనకు సామర్థ్యాన్నిస్తుంది ?
   (అపో ॥ కా 11 : 21 )
5. మార్పు చెంది యేసును అంగీకరించిన వారినుండి ఇతరులు గమనించేవి ఏమిటి ?
   (అపో ॥ కా 11 : 22, 26 )
6. నీ చుట్టూ ఉన్న వారికి క్రీస్తును గూర్చి నీవు చెప్పగలవా ? వారు నీలో ఏమి చూస్తారు ?
7. ఏ విదంగా నీ హృదయమంతటితో ప్రభువు కొరకు సత్యవంతులముగా మనము ఉండగలము ?
8. పరిశుద్ధాత్మతో నిండి యుండడమనగా అర్థమేమిటి ?
9. పరిచర్యలో ముందుకెళ్ళు వారిగా మనము కలిగియుండవలసిన అవసరత ఏమిటి ?
   (అపో ॥ కా 11 : 25 - 26 )
10. ఇతరుల నుండి మనము నేర్చుకొన్నప్పడు, ఆ నేర్చుకొనిన దానిని అనగా దేవుని వాక్యమును మనము ఎవరికి బోధించాలి ?
   (అపో ॥ కా 11 : 26 )
11. జీవితము ద్వారా మనతో యేసు ఎలాగు నడుచును ?
   (లూకా 24 : 15 )
12. ఎప్పడు మనము మన జీవితములో అనవసరంగా తలవంచుకొనే పరిస్థితి వస్తుంది ?
   (లూకా 24 : 17 )
13. నీ జీవితములో నీ చుట్టూ ఆవరించి పని చేయుచున్న యేసును చూచుటకు నీవు కన్నులను కలిగి యున్నవా ? ఎలాగు మనము మరెక్కువగా యేసును గుర్తించగలము ?
   (లూకా 24 : 32 )
14. నూతన నిబంధన మరియు పాతనిబంధన లేఖనాలు ఎలాగు యేసును తెలియజేయుచున్నాయి?
   (లూకా 24 :27 )
15. లేఖనాలు తెరువబడినప్పడు నీహృదయములో మంట కలిగిందా ?
   (లూకా 24 : 32 )

## 73. ప్రార్థన

## మత్తయి 6 : 5 - 15 మరియు కీర్తనలు 54

**మత్తయి 6**

5. మరియు మీరు ప్రార్థన చేయునప్పుడు వేషధారుల వలె ఉండవచ్చు మనుష్యులకు కనబడవలెనని సమాజ మందిరములలోను వీధుల మూలలోను నిలిచి ప్రార్థన చేయుట వారికిష్టము, వారు తమ ఫలము పొందియున్నారని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను.

6. నీవు ప్రార్థన చేయునప్పుడు, నీ గదిలోనికి వెళ్లితలుపు వేసి, రహస్యమందున్న నీ తండ్రికి ప్రార్థన చేయుము , అప్పడు రహస్యమందు చూచు నీ తండ్రి నీకు ప్రతి ఫలమిచ్చును.

7. మరియు మీరు ప్రార్థన చేయునప్పుడు అన్యజనులవలె వ్యర్థమైన మాటలు వచింపవద్దు, విస్తరించి మాటలాడుటవలన తమ మనవి వినబడునని వారు తలంచుచున్నారు,

8. మీరు వారివలె ఉండకండి. మీరు మీ తండ్రిని అడగకమునుపే మీకు అక్కరగా నున్నవేవో ఆయనకు తెలియును.

9. కాబట్టి మీరీలాగు ప్రార్థన చేయుడి.

10. పరలోకమందున్న మా తండ్రీ, నీ నామము పరిశుద్ధపరుచబడునుగాక, నీ రాజ్యము వచ్చుగాక, నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరును గాక,

11. మా అనుదినాహారము నేడు మాకు దయచేయుము.

12. మా ఋణస్థులను మేము క్షమించియున్న ప్రకారము మా ఋణములు క్షమించుము.

13. మమ్మును శోధనలోకి తేక దుష్టునినుండి మమ్మును తప్పించుము.

14. మనుష్యుల అపరాధములను మీరు క్షమించిన యెడల, మీ పరలోకపు తండ్రియు మీ అపరాధములను క్షమించుము.

15. మీరు మనుష్యుల అపరాధములను క్షమింపక పోయినయెడల మీ తండ్రియు మీ అపరాధములను క్షమింపడు.

**<u>కీర్తనలు 54</u>**

1. దేవా నీ నామమునుబట్టి నన్ను రక్షింపుము.
   నీ పరాక్రమమునుబట్టి నాకు న్యాయము తీర్చుము.
2. దేవా, నా ప్రార్థన ఆలకింపుము.
   నా నోటి మాటలు చెవినిబెట్టుము.
3. అన్యులు నా మీదికి లేచియున్నారు.
   బలాఢ్యులు నా ప్రాణము తీయజూచుచున్నారు.
   వారు తమయెదుట దేవుని ఉంచుకొన్నవారు కారు.
   (సెలా)
4. ఇదిగో దేవుడే నాకు సహాయకుడు
   ప్రభువే నా ప్రాణమును ఆదరించువాడు.
5. నా శత్రువులు చేయు కీడు ఆయన వారిమీదికి రప్పించును
   నీ సత్యమును బట్టి వారిని నశింపజేయుము
   సేచ్ఛార్పణలైన బలులను నేను నీకర్పించెదను.
6. యెహోవా, నీ నామము ఉత్తమము
   నేను దానికి కృతజ్ఞతాస్తుతలు చెల్లించుచున్నాను.
7. ఆపదలన్నిటిలోనుండి ఆయన నన్ను విడిపించియున్నాడు
   నా శత్రువుల గతిని చూచి నా కన్ను సంతోషించుచున్నది.

## ప్రార్థన
## 73. ప్రభువు ప్రార్థన మరియు దావీదు ప్రార్థన
## (మత్తయి 6 : 5 -15 కీర్తనలు 54)
## ధ్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయం**:(INTRODUCTION) :- ప్రార్థన విశ్వాసి జీవితమునకు ప్రాముఖ్యమైన భాగమైయున్నది. ఇది దేవునితో అనుసంధానమునకు దోహదపడుతుంది. తండ్రియైన దేవునికి ప్రార్థించవలెనని యేసు తన శిష్యులతో చెప్పెను. పరలోకపు తండ్రికి, వారికి సంబంధాన్ని గ్రహించవలెనని తన శిష్యులను కోరెను. హృదయ శుద్ధి కొరకు యేసు వారిని ఆహ్వానించెను. కీర్తన 54 లో దేవా నాకు సహాయ చెయ్యమని దావీదు ఏడ్చాడు. ఆయన కనికరించేవాడని గ్రహించాడు. దావీదువలె మనము ఏ సమయములోనైన, స్థలములోనై,ఎట్టి క్లిష్ట పరిస్థితులోనైనా ఉన్నప్పడు వేడుకొన్నట్లయితే దేవుడు వింటాడని గ్రహించవలెను.

ప్రార్థన ద్వారా సామాన్యంగా దేవునితో మాట్లాడడమే అయినప్పటికి హృదయాలు తెరవబడి ఆయన యెదుట నిజాయితీ పరులుగా చేస్తుంది ప్రార్థన. పెద్ద పెద్ద ధ్వనితో కూడిన వేదాంత పదాలు వల్లించనవసరము లేదు. తండ్రితో కుమార్తె మాట్లాడినట్లుగా మన పరలోకపు తండ్రి యెదుట ఆయన బిడ్డలుగా మన హృదయాన్ని కుమ్మరించడం చాలు. ప్రభువు ప్రార్థనకు యేసు మాదిరి ఇచ్చియుండెను. మన తండ్రిగా ఆయనను పిలిచినట్లయితే మనలను ఆయన బిడ్డలుగా అనుమతినిస్తాడు. ఇరువురి మధ్య సంబంధాన్ని పెంచేదే ప్రార్థన.

**గురి, ఆశయాలు**:(GOALS)

**జ్ఞానము** : (KNOWLEDGE)

దేవునితో సంబంధమును మరియు ప్రార్థన అవసరతను గ్రహించుట.

ఏ సమయములోనైనా, ఏ స్థలములోనైనా దేవుని యెద్దకు వచ్చి, ఆయనకు కృతజ్ఞత చెల్లించి మన అవసరాలను ఆయన యెదుట ఉంచాలని గుర్తించుట.

దేవుడు పరిశుద్ధుడు, ఆయన తండ్రి గనుక తన వలె పరిశుద్ధులుగా ఉండాలని ఆయన రాజ్యము గురించి, ఆయన చిత్తము మరియు మన అవసరతలు, శోధనలలో కూడా తపన పడుటకు గుర్తించుట.

**తీరు, విధము**:(ATTITUDE)

ఆయన చిత్త ప్రకారంగా మన ప్రార్థనలకు జవాబును అనుగ్రహిస్తాడని ప్రభువు నందు విశ్వాసముతో ఉ ండుట.

అడిగి ఊహించు దాని కంటే విస్తారంగా దయచేస్తాడని నమ్ముట.

**కార్యాలు** : (ACTIONS)

నిరంతరము ప్రార్థనలో ఆయనకు కలుసుకొనుట మరియు హృదయార్పణ చేయుట.

పాపములను ఒప్పుకొని ఆయన రాజ్యమున వెతకుట ఆయన నామమును పరిశుద్ధంగా ఉంచుట.

**<u>జ్ఞాపక ముంచుకొనవలసిన వాక్య బాగాలు</u>** :-

" అడుగుడి మీకియ్య బడును, వెదకుడి మీకు దొరకును, తట్టుడి మీకు తీయబడును, అడుగు ప్రతి వాడును పొందును, వెదకు వానికి దొరకును, తట్టు వానికి తీయబడును".

2 దిన 7 : 14 "నా పేరు పెట్టబడిన నా జనులు తమ్మును తాము తగ్గించుకొని ప్రార్ధన చేసి నన్ను వెదకి తమ చెడు మార్గములను విడిచిన యెడల, ఆకాశము నుండి నేను వారి ప్రార్ధనను విని, వారి పాపమును క్షమించి, వారి దేశమును స్వస్థపరుచుదును".

**<u>ధ్యానము కొరకైన వాక్య బాగాలు</u>** :-

2 దిన 7 : 14, యిర్మియా 33 : 3, మత్త 7 : 7-11, 21 : 20-22, లూకా 18 : 1-5,
ఎఫెసీ 3 : 20, 1 దెస్స 5 : 17, హెబ్రి 11 : 6, యాకోబు 4 : 1-3, 1 యోహాను 5 : 14-22

**పాఠమునందలి ప్రశ్నలు** :-

1. ప్రార్ధన గురించి ఏ విధమైన వైఖరి అవసరమై వున్నది?
   (మత్తయి 6 : 5-8)
2. గదిలోనికి వెళ్లి తలుపు వేసుకొని ఎందుకు ప్రార్ధించవలెను ?
   (మత్తయి 6 : 6-8)
3. రెండు బహుమానాల మధ్య వున్న వ్యత్యాసము ఏమిటి ?
   (మత్తయి 6 : 5-6)
4. ప్రభువు నేర్పిన ప్రార్ధన లోని ముఖ్యమైన అంశాలు ఏమిటి ?
   (మత్తయి 6 : 9-13)
5. తండ్రిగా దేవునికి ప్రార్ధించవలెనని యేసు ఎందుకు తన శిష్యులకు బోధించెను ?
   (మత్తయి 6 : 9)
6. ఎందుకు యేసు తన శిష్యులకు దేవుని నామాన్ని బోధించెను ?
   (మత్తయి 6 : 9)
7. దేవుని రాజ్యము వచ్చును గాన అనే మాట యొక్క అర్ధము ఏమిటి ?
   (మత్తయి 6 : 10)
8. మా అనుదినాహారము మాకు దయచేయుమని యేసు ఎందుకు చెప్పాడు ?
   (మత్తయి 6 : 11)
9. పాప క్షమాపణ గురించి శిష్యులు నేర్చుకొనవలసిన అవసరత ఏమిటి ?
   (మత్తయి 6 : 12)
10. " శోధనలోనికి తేక" అని ప్రభువును అడుగవలసిన అవసరత వారికెందుకు ?
    (మత్తయి 6 : 13, యాకోబు 1 : 13)
11. ఇతరులను క్షమించవలెనని ఎందుకు యేసు శిష్యులకు హెచ్చరికనిచ్చాడు ?
    (మత్తయి 6 : 14-15)

12. దావీదు దేవునికి చేసిన వివిధ రకాలైన ఫిర్యాదులు ఏమిటి ?
(కీర్తనలు 54 : 1-2)
13. ఎలా రక్షింపబడతాడని దావీదు గుర్తించాడు ?
(కీర్తనలు 54 : 1)
14. దేవుని గుణ గణాలను గూర్చి దావీదు ఎలా వర్ణించెను ?
(కీర్తనలు 54 : 1, 4-7)
15. దేవా కరుణింపుమని కేక వేసినపుడు దావీదు ఎట్టి పరిస్థితులలో వున్నాడు ?
(కీర్తనలు 54 : 3)
16. దేవుడు ఏమి చేయగలడని దావీదు చెప్పాడు ?
(కీర్తనలు 54 : 6)

**చర్చనీయాంశాలు :**

1. రక్షణ మరియు బలము కొరకు ఎవరి వైపు చూచుచున్నావు ? ప్రభువు వైపా ? లేక చుట్టూ వున్న వారి వైపా ?
2. ప్రభువు వేడుకొనడానికి సమయాన్నిస్తున్నావా ?
3. ప్రార్థించునపుడు మనము తీసుకొనవలసిన జాగ్రత్త ఏమిటి ?
(మత్తయి 6 : 5-8)
4. ఎవరితో మనము ప్రార్థించవలెను ?
(మత్తయి 6 : 6, అపో ॥కా 12 : 5)
5. నీ వ్యక్తిగత ప్రార్థనా సమయము ఎప్పుడు ?
6. దేవుడు మన తండ్రి అనగా దాని అర్థమేమిటి ?
(మత్తయి 6 : 9)
7. ఎలాగు మనము దేవుని నామాన్ని పరిశుద్ధంగా ఉంచగలము ?
(మత్తయి 6 : 9)
8. ప్రభువు రాజ్యము మరియు ఆయన చిత్తము కొరకు ఎలాగు మన జీవితాలను ఇవ్వగలము?
(మత్తయి 6 : 10)
9. దేవుడు ప్రతిదానిని దయచేస్తాడని ఎలా గుర్తించగలము ?
(మత్తయి 6 : 11)
10. మన అవసరతాల నిమిత్తము వేడుకొనుటలో ప్రభువు అనుమతిని ఎలా చూడగలము ?
(మత్తయి 6 : 11)
11. ఏ రకమైన శోధనలను మనము ఎదుర్కొంటాము ?
(మత్తయి 6 : 13) (1 యోహాను 2 : 16)

12. మనకు వ్యతిరేకంగా పాపము చేసిన వారిని ప్రతి దినము క్షమించడం ఎందువలన ప్రాముఖ్యమై యున్నది ?

    (మత్తయి 6 : 14-15)

13. ప్రార్థన జవాబుకు అసాధ్యమైన పరిస్థితులు ఏమిటి ?

    (అపో॥కా 12 : 6-12) (ఏమి లేవు)

14. నీ ప్రార్థనకు దేవుడు జవాబులిచ్చానపుడు నీవు ఎలా స్పందిస్తావు ?

15. దేవుని జవాబునకు మన స్పందన ఏమిటి ?

    (మత్తయి 12 : 17)

16. ప్రార్థనలో మనము దేవునికి ఏమి చేయాలి ?

    (కీర్తనలు 54)

## 74. ఆత్మీయ క్రమశిక్షణలు
## దానియేలు 1:1-20

**దానియేలు -1**

1. యుదారాజగు యోహోయాకీను ఏలుబడిలో మూడవ సంవత్సరమున బబులోనురాజగు నెబుకద్నెజరు మెరూషలేము మీదికి వచ్చి దాని ముట్టడివేయగా
2. ప్రభువు యూదారాజగు యెహోయాకీనును దేవుని మందిరములోని శేషించిన ఉపకరణములను. ఆ రాజుచేతి కప్పగించెను. గనుక అతడు అతడు ఆ వస్తువలను షీనారు దేశములోని తన దేశములోని తన దేవతాలయమునకు ఉంచెను.
3. రాజు అష్పెనజు అను తన నపుంసకుల యధిపతిని పిలిపించి అతనికీలాగు ఆజ్ఞాపించెను.
4. ఇశ్రాయేలీయుల రాజవంశములలో ముఖ్యులై, లోపములేని సౌందర్యమును సకల విద్యా ప్రవీణతయు జ్ఞానమును గలిగి, తత్వజ్ఞానము తెలిసినవారై రాజు నగరు నందు నిలువదగిన కొందరును రప్పించి, కల్దీయుల విద్యను భాషను వారికి నేర్పుము.
5. మరియు రాజు తాను భుజించు ఆహారములో నుండియు తాను పానము చేయు ద్రాక్షా రసములో నుండియు అనుదిన భాగము వారికి నియమించి, మూడు సంవత్సరములు వారిని పోషించి పిమ్మట వారిని తన యెదుట నిలువబెట్టునట్లు ఆజ్ఞ ఇచ్చెను.
6. యూదులలో నుండి దానియేలు, హనన్యా, మిషాయేలు, అజర్యా అనువారు వీరిలో నుండిరి.
7. నపుంసకుల యధిపతి దానియేలునకు బెల్తెషాజరు అనియు, హనన్యాకు షద్రకనియు, మిషాయేలునకు మేషాకనియు, అజర్యాకు అబేద్నెగో అనియు పేళ్ళు పెట్టెను.
8. రాజు భుజించు భోజనమును పానము చేయు ద్రాక్షారసమును పుచ్చుకుని తన్ను అపవిత్ర పరచుకొనకూడని దానియేలు ఉద్దేశించి, తన అపవిత్రుడు కాకుండునట్లు వాటిని పుచ్చుకొనకుండా సెలవిమ్మని నపుంసకుల యధిపతిని వేడుకొనగా
9. దేవుడు నపుంసకుల యధిపతి దృష్టికి దానియేలునకు కృపాకటాక్షము నొంద ననుగ్రహించెను గనుక నపుంసకుల యధిపతి దానియేలుతో ఇట్లనెను.
10. మీకు అన్నపానములను నియమించిన రాజగు నా యజమానునికి నేను భయపడుచున్నాను ; మీ ఈడు బాలుర ముఖముల కంటె మీ ముఖములు కృషించినట్లు ఆయనకు కనబడనేల ?
11. నపుంసకుల యధిపతి దానియేలు, వానన్యా, మిషాయేలు, అజిర్యా అనువారి మీద నియమించిన నియామకునితో దానియేలు ఇట్లనెను.
12. భోజనమునకు శాకధాన్యాదులను పానమునకు నీళ్ళను నీ దాసులమగు మాకిప్పించి, దయచేసి పది దినముల వరకు మమ్మును పరీక్షింపుము.
13. పిమ్మట మా ముఖములను, రాజు నియమించిన భోజనము భుజించు బాలుర ముఖములను చూచి నీకు తోచినట్లుగా ని దాసులమైన మా యెడల జరిగింపుము.
14. అందుకతడు ఈ విషయములో వారి మాటకు సమ్మతించి పది దినముల వరకు వారిని పరీక్షించెను.

15. పది దినములైన పిమ్మట వారి ముఖముల కంటె సౌందర్యముగాను కళగాను కనబడగా
16. రాజు వారికి నియమించిన భోజనమును పానము కొరకైన ద్రాక్షారసమును ఆ నియామకుడు తీసివేసి, వారికి శాకధాన్యాదుల నిచ్చెను.
17. ఈ నలుగురు బాలుర సంగతి ఏమనగా, దేవుడు వారికి జ్ఞానమును సకల శాస్త్ర ప్రవీణతయు వివేచనము అనుగ్రహించెను. మరియు దానియేలు సకల విధములగు దర్శనములను స్వప్న భావములను గ్రహించు తెలివిగలవాడై యుండెను.
18. నెబుకద్నెజరు తన సముఖమునకు వారిని తేవలెనని ఆజ్ఞ ఇచ్చి నియమించిన దినములు కాగానే నపుంసకుల యధిపతి రాజు సముఖమున వారిని నిలువబెట్టెను.
19. రాజు వారితో మాటలాడగా వారందరితో దానియేలు, హనన్యా, మిషాయేలు, అజర్యా వంటి వారెవరును కనబడలేదు గనుక వారే రాజు సముఖమున నిలిచిరి.
20. రాజు వీరి యొద్ద విచారణ చేయగా జ్ఞాన వివేకముల సంబంధమైన ప్రతి విషయములో వీరు తన రాజ్యమందు తట నుండు శకున గాండ్రకంటెను గారడీ విద్య గలవారందరి కంటెను పదియంతలు శ్రేష్టులని తెలియబడెను.

## 74. ఆత్మీయ క్రమశిక్షణలు
## బబులోనులో దానియేలు (దానియేలు 1 : 1-20)

**పరిచయం** :(INTRODUCTION) :-ఆత్మీయ క్రమశిక్షణలు జీవితాన్ని ప్రభువునకు లోబరుచుకొనుటకు ఒక తర్ఫీదు వంటివి. పాప స్వభావాన్ని పాతి పెట్టి ఆత్మలో జీవింపచేయును. ఆత్మీయ క్రమశిక్షణనేది కష్టముతో కూడుకొని యున్నది. బైబిలు సూత్రాలకు రాజీపడడములో బాగంగా సమర్పణ చేయబడడము అనగా గొప్ప వత్తిడితో కూడిన బోధను భరించే నిగ్రహశక్తిని పెంపొందించుకొనుటయే ఆత్మీయ క్రమశిక్షణ దానియేలు బబులోను చెరకు కొని పోవడము అతనికి చేదు అనుభవము రాజు యొక్క సేవలో శిక్షణ పొందుటకు అతడు వేరు చేయబడినప్పుడు, అది అతని ఘనతకు మూలుమాయెను. రాజు బల్ల యొద్ద రాజు భోజన సదుపాయము కలిగినపుడు ఆయన దానిని తిరస్కరించెను. దానియేలు తనకు తానుగా సరియైన తీర్మానము చేసుకొనెను.

దానియేలు అతని స్నేహితులు విగ్రహార్పితమైన రాజు భోజనమును తిరస్కరించి దానికి బదులుగా శాఖాహార భోజనము ద్వారా దేవుని యందు విశ్వాసముగా నుండిరి. దేవుని మహిమార్థమై శరీర రీత్యా వారికి ఎదురైన జయించిరి. దానియేలు శోధన అరణ్యములో యేసు ఎదుర్కొన్న శోధనకు ఒక పటము వంటిది.

**గురి, ఆశయాలు** : (GOALS) :-

**జ్ఞానము** : (KNOWLEDGE) :-

దేవుడొక్కడే ఆత్మ నిగ్రహశక్తినిచ్చువాడని మరియు పోరాటము ఆయన శక్తి పొందవలసిన అవసరమున్నదని గ్రహించుట.

ప్రభువు కొరకు నిలబడినపుడు ఆయన మన పక్షంగా వుంటాడని గుర్తించుట.

**తీరు, విధము** : (KNOWLEDGE) :-

జీవితములో యేసు కంటే మరెక్కువైన కోరిక ఏది వుండకూడదు.

దేవునితో సత్సంబంధమును కలిగి యుండుటకు గాను క్రమశిక్షణను ప్రేమించవలెను.

**కార్యాలు** : (ACTIONS) :-

శరీరానుసారంగా నడుచుకొనక ఆత్మానుసారంగా నడుచుకొనుట

దేవుని కుమారులుగా ఉండుటకు శిక్షా ఫలమును సహించవలయును. (హెబ్రి 12 : 7)

**జ్ఞాపకముంచుకొనవలసిన వాక్య బాగము** :-

తీతు 2 : 11-12 " ఏలయనగా సమస్థ మనుష్యులకు రక్షణ కరమైన దేవుని కృప ప్రత్యక్షమై మనము భక్తి హీనతను, ఇహలోక సంబంధమైన దురాశలను విసర్జించి, శుభప్రధమైన నిరీక్షణ నిమిత్తము".

**ద్యానము కొరకైన వాక్య బాగాలు** :-

ఆది 39 : 1-12, సామె 25 : 28, మత్తయి 6 : 16-18

1 కొరింధీ 7 : 3-5, 9 : 24-27, గలతీ 5 : 22-23, 2 తిమోతి 1 : 7,

తీతు 2 : 2, 6, 11-14, హెబ్రి 11 : 24-26, యాకోబు 1 : 2-4.

**<u>పాఠము నందలి ప్రశ్నలు :</u>**

1. ఎందుకు దేవుడు తన ప్రజలను చెరలోనికి పంపెను ?
   (దాని 1 : 1-2)
2. బబులోను చెరలోనికి ఏ రకమైన వారు బానిసలుగా చెరపట్టబడిరి ?
   (దాని 1 : 3-4)
3. ఏ విదమైన అర్హతలు గలవారు కల్దీయుల బాషను నేర్చుకొనుటకు రప్పింపబడిరి?
   (దాని 1 : 3-4)
4. వారు (దానియేలు, హనన్యా, మిషాయేలు, అజర్యా) ఎదుర్కొన్న రెండవ పరీక్ష ఏమిటి ?
   (దాని 1 : 4-6)
5. రాజు యొక్కఅన్నపానాదాలు భుజించకూడదని దానియేలు తీర్మానము చేశాడు ?
   (దాని 1 : 8)
6. అపవిత్రమైన రాజు బోజన పానము భుజించకుండ ఉండడానికి గాను రాజు అనుమతి పొందుటకు దానియేలు కనబరచి అభ్యర్థన వైఖరి ఎలాగుండెను?
   (దాని 1 : 8, 12)
7. దానియేలు , అతని స్నేహితులు తన పరీక్షలో బాగుగా వారు చేసిన సవాలు ఏమిటి ?
   (దాని 1 : 12-14)
8. వారు పరీక్షలు ఎదుర్కునే సమయములో దేవుడెలాగు వారిని కలుసుకొనెను ?
   (దాని 1 : 9, 15,17)
9. ఏ విధంగా ఈ పరీక్షలో వారి ఆత్మీయ క్రమశిక్షణ మహిమ తెచ్చింది ?
   (దాని 1 : 8-20)
10. ఆ నలుగురికి దేవుడనుగ్రహించిన జ్ఞానమునకు మరియు ఆహార పరీక్షకు మధ్య ఏమైనా సంబంధము వుందా ?
    (దాని 1 : 17)
11. రాజు యెదుటను మరియు ఆయన రాజ్యమందును దేవుడు ఎలాగు మహిమ పరచబడెను ?
    (దాని 1 : 18-20)

**చర్చనీయాంశాలు :-**

1. ఎందుకు దేవుడు మన జీవితాలలో చెడును అనుమతించనియ్యడు ?
   (దాని 1 : 1-2)
2. చుట్టూ వున్న దేవతా స్థంభాలు, ప్రతిమలు మనకు క్షేమాన్ని, భద్రతను ఇవ్వగలవా ?
   (దాని 1 : 1-2)
3. ఈ లోక సంబంధమైన సంతోషాలలో మనకు పాలు పంపులు లభించినపుడు మనము ఎలా స్పందించాలి?
   (దాని 1 : 5)
4. ఏ విధంగా మనము ఆత్మీయ క్రమశిక్షణను అలవర్చుకొనగలము?
   (దాని 1 : 6-12)
5. ఎలాగు మనము శోధనను తప్పించుకొనగలము ?
   (దాని 1 : 12, 1 కొరింధీ 10 : 13)
6. మనకు సంభవించిన విషయాల మధ్యలో దేవుడు ఎక్కడ ఉంటాడు ?
   (దాని 1 : 9, 17) (హెబ్రీ 4 : 15 ధ్యానించండి)
7. నీవు చేసేది సరియైనదో కాదో తెలుసుకొనుటకు ఇష్టపడుచున్నావా ?
8. ఆత్మీయ క్రమశిక్షణకు ఉపవాసము, ప్రార్ధన మరియు ధ్యానము వలన కలుగు ఉపయోగము ఏమిటి?
9. లోకము మనలను గుర్తించినపుడు మన జీవితము ద్వారా ఎలాగు దేవునికి మహిమ తేగలము?
   (దాని 1 : 12)
10. దానియేలుకు చేసినట్టు ఏ మార్గాల ద్వారా దేవుడు మనలను ఉపయోగించుకొనగలడు ?
   (దాని 1 : 8-20)
11. నీ జీవితములో దిన దినము దేవుడు తన నమ్మకత్వాన్ని నీకు ఎలా కనబరుచుకొనును?
12. నీ జీవితము గుండా ప్రజలు ఏమి చూచుచున్నారు ? నీ పనులలో వారు దేవున్ని చూస్తున్నారా?

## 75. నీ కుటుంబం కొరకు జాగ్రత్త
## యెహాను 19 : 25-27, లూకా 15 : 11-32

**19 : 25-27**

1. ఆయన తల్లియు, ఆయన తల్లి సహోదరియు, క్లోపా భార్యయైన మరియయు, మగ్దలేనే మరియయు యేసు సిలువ యొద్ద నిలుచుండిరి.
2. యేసు తన తల్లియు తాను ప్రేమించిన శిష్యుడును దగ్గర నిలుచుండుట చూచి - అమ్మా, ఇదిగో నీ కుమారుడు అని తల్లితో చెప్పెను.
3. తరువాత శిష్యుని చూచి - యిదిగో నీ తల్లి అని చెప్పెను ఆ గడియ నుండి ఆ శిష్యుడు ఆమెను తన యింట చేర్చుకొనెను.

**15 : 11-32**

11. మరియు ఆయన ఇట్లనెను - ఒక మనుష్యునికి ఇద్దరు కుమారులుండిరి.
12. వారిలో చిన్నవాడు - తండ్రి, ఆస్తిలో నాకు వచ్చు భాగమిమ్మని తన తండ్రి నడుగగా, అతడు వారికి తన ఆస్తిని పంచిపెట్టెను
13. కొన్ని దినములైన తరువాత ఆ చిన్న కుమారుడు సమస్తమును కూర్చుకొని దూర దేశమునకు ప్రయాణమై పోయి, అచ్చట తన ఆస్తిని దుర్వ్యాపారము వలన పాడుచేసెను.
14. అదంతయు ఖర్చు చేసిన తరువాత ఆ దేశమందు గొప్ప కరవు రాగా
15. వాడు ఇబ్బంది పడసాగి, వెళ్లి ఆ దేశస్తులలో ఒకని చెంత చేరెను. అతడు పందులను మేపుటకు తన పొలములోనికి వానిని పంపెను.
16. వాడు పందులు తిను పొట్టుతో తన కడుపు నింపుకొన ఆశపడెను. గాని యెవడును వాని కేమియు ఇయ్యలేదు.
17. అయితే బుద్ధి వచ్చినపుడు వాడు నా తండ్రి యొద్ద ఎంతో మంది కూలి వాండ్రకు అన్నము సమృద్ధిగా వున్నది. నేనైతే ఇక్కడ ఆకలికి చచ్చిపోవు చున్నాను.
18. నేను లేచి నా తండ్రి యొద్దకు వెళ్లి - తండ్రీ నేను పరలోకమునకు విరోధముగాను నీ యెదుటను పాపము చేసితిని ;
19. ఇక మీదట నీ కుమారుడనని అనిపించుకొనుటకు యోగ్యుడను కాను ; నన్ను నీ కూలి వారిలో ఒకనిగా పెట్టుకొనుమని అతనితో చెప్పుదుననుకొని లేచి తండ్రి యెద్దకు వచ్చెను.
20. వాడింక దూరముగా వున్నపుడు తండ్రి వానిని చూచి కనికరపడి పరుగెత్తి వాని మెడమీద పడి ముద్దు పెట్టుకొనెను.
21. అప్పుడు ఆ కుమారుడు అతనితో - తండ్రీ, నేను పరలోకమునకు విరోధము గాను నీ యెదుటను పాపము చేసితిని ; ఇక మీదట నీ కుమారుడనని అని పించుకొనుటకు యోగ్యుడను కాననెను.
22. అయితే తండ్రి తన దాసులను చూచి - ప్రశస్త వస్త్రము త్వరగా తెచ్చి, వీనికి కట్టి, వీని చేతికి ఉ వుంగరము పెట్టి పాదములకు చెప్పులు తొడిగించుడి ;
23. క్రొవ్విన దూడను తెచ్చి వధించుడి ; మనము తిని సంతోషపడదము ;

24. ఈ నా కుమారుడు చనిపోయి మరలా బ్రతికెను. తప్పిపోయి దొరకెనని చెప్పెను ; అంతట వారు సంతోషపడసాగిరి.

25. అప్పుడు అతని పెద్ద కుమారుడు పొలములో వుండెను. వాడు(పొలము నుండి) వచ్చుచు ఇంటి దగ్గరకు రాగా, వాద్యములును నాట్యమును జరుగుట విని

26. దాసులలో ఒకని పిలిచి - ఇవి ఏమిటని అడుగగా

27. ఆదాసులు అతనితో - నీ తమ్ముడు వచ్చియున్నాడు, అతడు తన యొద్దకు సురక్షితముగా వచ్చినందున నీ తండ్రి క్రొవ్విన దూడను వధించెననెను.

28. అయితే అతడు కోపపడి లోపలికి వెళ్ళనొల్లక పోయెను గనుక అతని తండ్రి వెలుపలికి వచ్చి (లోపలికి రమ్మని) బతిమాలుకొనెను.

29. అందుకతడు తన తండ్రితో - ఇదిగో ఇన్ని యేండ్లనుండి నిన్ను సేవించుచున్నానే, నీ ఆజ్ఞను నేనెన్నడును మీరలేదే ; అయినను నా స్నేహితులతో సంతోషించునట్లు నీవు నాకు ఎన్నడును ఒక్క మేక పిల్లనైనను ఇయ్యలేదు.

30. అయితే నీ ఆస్తిని వేశ్యలతో తిని వేసిన యీ నీ కుమారుడు రాగానే వీని కొరకు క్రొవ్విన దూడను వధించితివని చెప్పెను.

31. అందుకతడు - కుమారుడా, నీ వెల్లప్పుడును నాతో కూడా ఉన్నావు ; నావన్నియు నీవి,

32. మనము సంతోషపడి ఆనందించుట యుక్తమే ; ఈ నీ తమ్ముడు చనిపోయి తిరిగి బ్రతికెను, తప్పిపోయి దొరకెనని అతనితో చెప్పెను.

## 75. నీ కుటుంబం కొరకు జాగ్రత్త
## యేసు సిలువపై మరియు తప్పిపోయిన కుమారుడు
## (యోహాను 19 : 25-27 - లూకా 15 : 15-32)
## ద్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయం** : (INTRODUCTION) :- యేసు శిలువపై వ్రేలాడదీయబడిన సమయములో తన కంటే ఎక్కువగా తల్లిని గూర్చిన జాగ్రత్త కలిగియున్నాడు, యోహాను మరియు మరియతో యేసు మాట్లాడినట్టుగా తన తల్లియైన మరియ పట్ల భౌతికమైన జాగ్రత్తను తీసుకొనుటలో బాగంగా తన ప్రియశిష్యుడైన యెహోనుకు తన స్థానమును ఇచ్చి తల్లి పట్ల తన బాద్యతను నెరవేర్చాడు. తను ప్రియంగా ప్రేమించిన యోహాను తన కుమారత్వపు స్థానాన్ని కల్పించడము ఘనతను ఇచ్చాడు కుమారుడిగా భూమిపై తన బాధ్యతని జరిగించడానికి యెహోనును చూపి పరలోక సంబంధమైన అవసరము నిమిత్తము సిలువపైకి ఎక్కాడు. ఈ రకమైన ప్రేమ అమూల్యమైనది. ఇతరులెవ్వరు జరిగించలేని విషయము. ఆ ప్రేమను దారి తప్పిన వారి పట్ల బహిర్గతము చేయబడడము జరిగింది. ఆ పరితమైన ప్రేమను గురించి లూకా 15వ అద్యాయము లోని తప్పిపోయిన కుమారుని కథ నుండి గ్రహించగలము. ఆ ఇద్దరు అన్నదమ్ములు పరిమితమైన ప్రేమను కలిగియున్నారు. వారి ప్రేమ స్వార్ధముతో కూడుకొని వున్నది. అందుకే ఒకరు వేరైపోయాడు. వాడు తప్పు తెలుసుకొని తిరిగి రాగా మరొకడు ముఖము చిన్న బుచ్చుకొని వ్యసనపడ్డాడు అసూయపడ్డాడు.

దేవుడు మన ప్రతి ఒక్కరి కుటుంబాల పట్ల జాగ్రత్త కలిగియున్నాడు. మనము పిల్లలుగా భార్యలుగా మన తల్లి తండ్రులపట్ల బాద్యతలు జరిగిస్తుంటాం మొదటిగా క్రీస్తు సంఘమును ప్రేమించినట్లుగా మనము ప్రేమించడము మన బాధ్యతయై యున్నది. క్రీస్తు ప్రేమ ఎంత అపరిమితమైనదనగా సిలువపై తన ప్రాణము నర్పించాడు.

**గురి, ఆశయాలు** :(GOALS) :-

**జ్ఞానము**: (KNOWLEDGE)

ఆయన బిడ్డలుగా అంగీకరించడానికి ఆయన మన పట్ల చూపిన ప్రేమ అపరిమితమైనదని గ్రహించుట.

క్రీస్తు నందు మనము ఆయన కుటుంబమని ఆయన మనకు పరలోకపు తండ్రి అని గుర్తించుట.

ఆయన కుటుంబ సభ్యులుగా మనకు దేవుడు కొన్ని బాధ్యతలను అప్పగించాడని గుర్తుంచుకోవాలి.

**తీరు, విధము**: (ATTITUDE) :-

ఆయన కుటుంబముగా ప్రభువును స్తుతించుట.

క్రీస్తు శరీరములో ఫాలి బాగస్తులమైన మనము దేవుని కుటుంబమని ఒకరి పట్ల ఒకరు సహోదర భావాన్ని కలిగియుండవలెను.

**కార్యాలు**: (ACTIONS) :-

దేవుని కుటుంబ సభ్యులుగా సేవా దృక్పదాన్ని కలిగియుండుట.

ఇతరులకు కృప జూపి త్యాగ పూరితమైన క్షమాపణ బావాన్ని కలిగియుండుట.

**జ్ఞాపకముంచుకోవలసిన వాక్య బాగాలు** :

మత్తయి 6 : 14 " మనుష్యుల అపరాదములను మీరు క్షమించిన యెడల, మీ పరలోకపు తండ్రియు మీ అపరాదయులను క్షమించును".

మార్కు 3 : 35 "దేవుని చిత్తము చొప్పున జరిగించు వాడే నా సహోదరుడును నా సహోదరియు నా తల్లియునని చెప్పెను".

**ద్యానము కొరకైన లేఖన బాగాలు** :

నిర్గమ 20 : 12, ద్వితీ 6 : 4-9, మార్కు 3 : 31-35, 10 : 29 -30

లూకా 9 : 57 - 62, ఎఫెసీ 5 : 22-6 : 4, కొలొస్స 3 : 17-21, 1 తిమోతి 3 : 4-5, 5 : 8

**పాఠము నందలి ప్రశ్నలు** :

1. సిలువ యొద్ద నున్న వారి సమక్షములో వారు ఏమి చేసిరి ?
   (యోహాను 19 : 25-26)
2. యేసు తల్లితో, మరియు తన శిష్యునితో ఏమని సూచించాడు ?
   (యోహాను 19 : 26-27)
3. యోహాను యొక్క స్పందనను ఎలా చూపించెను ?
   (యోహాను 19 : 27)
4. తన ఆస్తిలో భాగమిమ్మని చిన్న కుమారుడు తన తండ్రిని ఆడగడములోని అర్ధము ఏమిటి ?
   (లూకా 15 : 12-13)
5. కుమార స్వాస్థ్యము నివ్వడము వలన తండ్రి యొక్క సంబంధము ఏమిటి ?
   (లూకా 15 : 12)
6. కుమారుడు తన ఆస్తి అంతయు ఖర్చు చేసిన తరువాత ఏమి నేర్చుకొనెను ?
   (15 : 13-16)
7. అంతయు అయిపోయిన తరువాత ఆకలికి చచ్చిపోవుచున్నప్పుడు ఆ కుమారుడు ఏమి చేశాడు ?
   (లూకా 15 : 14 -19)
8. ఆశీర్వాదము కొరకు ఆయన ఎలాగు సమస్యలను ఎదుర్కొన్నాడు ?
   (లూకా 15 : 17-19)
9. తండ్రితో కుమారుడు ఏమని వేడుకొన్నాడు ?
   (లూకా 15 : 18-19)
10. తండ్రి స్పందన ఏమిటి ? ఎందుకు ?
    (లూకా 15 : 20-24)
11. పెద్ద కుమారుడు ఏమని అన్నాడు ? ఎందుకు ?
    (లూకా 15 : 25)
12. ఎందుకు తండ్రి లోపలికి పోయి తన కుమారుని రమ్మని అడిగాడు ?
    (లూకా 15 : 28-32)

**చర్చనీయాంశాలు** :

1. ఇతరుల శోధనలలో మనము ఎలాగు వారికి ఊతమివ్వగలము ?
   (యోహాను 19 : 25)
2. మన కుటుంబాలలో మన బాధ్యతలు ఏమిటి ?
   (యోహాను 19 : 26-27)
3. సంఘమును క్రీస్తు ప్రేమించినట్టుగా నీ ప్రేమ వుందా ?
4. కుటుంబాన్ని ప్రేమించడానికి పరిస్థితులు తేలికగా వుంటాయా ?
   (ఉండవు)
5. తండ్రి మనకు పరలోకము నుండి అనుగ్రహించే వాటిని ఎలాగు ఆ సంపదను వృధా చేయుచున్నాము ?
   (లూకా 15 : 12-13)
6. ఎలాంటి శోధనలను దేవుడు మన జీవితములోకి అనుమతినిస్తాడు ?
   (లూకా 15 : 14-16)
7. నీకు నీ తండ్రి యొక్క జ్ఞాపకము ఏమిటి ?
8. ఎలాగు దేవుడు అంతయు ఖర్చు చేసిన వాని తండ్రి వలె యున్నాడు ?
   (లూకా 15 : 20)
9. ప్రభువుతో వేడుకొనడానికి ఎలాంటి మాటలను సిద్దము చేసుకొనుచున్నావు ?
10. ఎప్పుడు ప్రభువు మన అవసరతలు చూస్తాడు ?
    (లూకా 15 : 20)
11. అవసరతలో మనము దేవుని యొద్దకు వచ్చినపుడు తండ్రి యొక్క స్పందన ఏమిటి ?
    (లూకా 15 : 32)
12. జీవితములో దేవుని యొక్క యోగ్యతకు మించిన కృపను మనము చూసినపుడు మన యొక్క స్పందన ఏమిటి ?
    (లూకా 15 : 27-28)
13. ఎలాగు మనము తరచుగా పెద్ద కుమారుని వలె వ్యవహరిస్తాము ?
    (లూకా 15 : 28-30)
14. నీ భార్యతో, పిల్లలతో మరియు తల్లి తండ్రులతో నీ సంబంధము ఎలాగు వుంది?
    (ఎఫెసీ 5 : 22-33, 6 : 4)
15. ఎలాగు నీ అపరిమితమైన ప్రేమను నీ భార్యకు పిల్లలకు చూపుచున్నావు ?
16. నీ కుటుంబము కొరకు ఎలాగు నీవు సమకూర్చుచున్నావు ?
    (1 తిమోతి 5 : 8)
17. ఇప్పుడు నీ పరలోకపు తండ్రి నీతో ఏమి చెప్పుచున్నాడు ?

## 76. ఇరుగు పొరుగు వారి పట్ల జాగ్రత్త

## లూకా 10 : 25 - 37

**లూకా 10**

25. ఇదిగో ఒకప్పుడు ధర్మశాస్త్రోపదేశకుడొకడు లేచి - బోధకుడా, నిత్యజీవమునకు వారసుడనగుటకు నేనేమి చేయవలెనని ఆయనను శోధించుచు అడిగెను.

26. అందు కాయన - ధర్మశాస్త్రమందేమి వ్రాయబడియున్నది ; నీ దేవుడైన ప్రభువును నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణ మనస్సుతోను నీ పూర్ణ శక్తితోను, నీ పూర్ణ వివేకముతోను ప్రేమింపవలెననియు, నిన్ను వలె నీ పొరుగు వాని ప్రేమింపవలెననియు, వ్రాయబడియున్నదని చెప్పెను.

28. అందుకాయన - నీవు సరిగా ఉత్తరమిచ్చితివి ; ఆలాగు చేయుము అప్పుడు జీవించెదవని అతనితో చెప్పెను.

29. అయితే తాను నీతిమంతుడైనట్లు కనబరచుకొనగోరి. అతడు - అవును గాని నా పొరుగువాడెవడని యేసు నడిగెను.

30. అందుకు యేసు ఇట్లనెను - ఒక మనుష్యుడు యెరూషలేము నుండి యెరికో పట్టణమునకు దిగి వెళ్ళుచు దొంగల చేతిలో చిక్కెను ; వారు అతని బట్టలు దోచుకుని, అతని కొట్టి కొర ప్రాణముతో విడిచిపోయిరి.

31. అప్పుడొక యాజకుడు ఆ త్రోవను వెళ్ళుట తటస్థించెను అతడు అతనిని చూచి ప్రక్కగా పోయెను.

32. ఆలాగుననే లేవీయుడొకడు ఆ చోటికి వచ్చి చూచి ప్రక్కగా పోయెను.

33. అయితే ఒక సమరయుడు ప్రమాణమై పోవుచు, అతడు పడియున్న చోటికి వచ్చి,

34. అతనిని చూచి, అతని మీద జాలిపడి, దగ్గరకు పోయి, నూనెయు ద్రాక్షా రసమును పోసి అతని గాయములను కట్టి తన వాహనము మీద ఎక్కించి యొక పూట కూళ్ళ వాని ఇంటికి తీసికొనిపోయి అతని పరామర్శించెను.

35. మరునాడతడు రెండు దేనారములు తీసి ఆ పూటకూళ్ళ వానికిచ్చి - ఇతని పరామర్శించుము, నీవింకేమైనను ఖర్చు చేసిన యెడల నేను మరల వచ్చునప్పుడు అది నీకు తీర్చెదనని అతనితో చెప్పి పోయెను.

36. కాగా దొంగల చేతిలో చిక్కిన వానికి ఈ ముగ్గురిలో ఎవడు పొరుగు వాడాయెనని నీకు తోచుచున్నది అని యేసు అడుగగా అతడు - అతని మీద జాలి పడిన వాడే అనెను.

37. అందుకు యేసు - నీవును వెళ్ళి ఆలాగు చేయుమని అతనితో చెప్పెను.

## 76. ఇరుగు పొరుగు వారి కొరకు జాగ్రత్త (మంచి సమరయుడు)
## లూకా 10 : 25 - 37)
## ధ్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయం** : (INTRODUCTION) :- ధర్మశాస్త్రమును అర్ధము చేసుకొనుటకు దేవుని ప్రేమించినట్టుగా ఇతరులను ప్రేమించడము అంగీకార యోగ్యమైనది. ఇరుగు పొరుగు వారిని ఎలా ప్రేమించవలెననుటకు మంచి సమరయుని కథ ఒక మంచి మాదిరైయున్నది. కొందరిని ప్రేమించడము చాలా తేలిక ఎందుకనగా వారు స్నేహితులు వారి వలన ప్రయోజనములు పొందుచుండడం. ఇతరులకు చూపిన ప్రేమ ఫలితంగా వారి నుండి ఏదైనా పొందాలని ఆశించడము స్వార్ధపూరితమవుంది. వారెవ్వరో ఎక్కడి వారో తెలియక పోయినను, శత్రువులైనను కూడా వారి పట్ల ప్రేమను చూపడము నిస్వార్ధమైనది అట్టి ప్రేమను కలిగి యుండమమే క్రీస్తు బోధనల సారాంశము. అట్టి ప్రేమను యేసు బయలు పరచెను. మనము ఏమి చెల్లించలేని వారిగా ఉన్నప్పుడు మన పక్షంగా సమస్థము చెల్లించి మన బాధలన్నింటిని నివృత్తి కలిగించడానికి దేవుని ప్రేమ మన పట్ల వెల్లడి పరచబడింది. ఇతరుల నుండి మనమేదో పొందుకున్నామనే ఉద్దేశ్యముతో వారిని ప్రేమించవలయును. మత్తయి 25 : 40 లో యేసు ఇలాగునుచున్నాడు. " అందుకు రాజు-మిక్కిలి అల్పునలై యీ నా సహోదరులలో ఒకనికి మీరు చేసితిరి గనుక నాకు చేసితిరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నానని వారితో అనును".

**గురి, ఆశయాలు** : (GOALS) :-

**జ్ఞానము** : (KNOWLEDGE)

ఇతరులను ప్రేమించడము వలన దేవుని ప్రేమ మనలో ఉండునని గ్రహించుట.

నిరంతరము ప్రేమను చూపించే అవకాశమును గుర్తించుట.

**తీరు, విధము** :(ATTITUDE):-

ఏ విధమైన తారతమ్య బేధములు లేకుండా యేసు ఇతరుల పట్ల చూపిన ప్రేమను కలిగి యుండడము.

ఇతరులను మన కంటే మంచిగా గుర్తించడం.

**కార్యాలు** :(ACTIONS) :-

క్రీస్తు ప్రేమ మరియు కరుణావసరత వున్న వారి వైపు చూడడము.

క్రీస్తు వలె ఇతరుల కొరకు నిస్వార్ధ పూరితమైన ప్రేమను త్యాగము చేయుట.

**జ్ఞాపకముంచుకోవలసిన లేఖన బాగాలు** :-

1 యోహాను 4 : 7-9 "ప్రియులారా మనము ఒకనినొకడు ప్రేమింతము, ఏలయనగా ప్రేమ దేవుని మూలముగా కలుగుచున్నది ; ప్రేమించు ప్రతివాడును దేవుని మూలముగా పుట్టిన వాడై దేవుని ఎరుగును. దేవుడు ప్రేమా స్వరూపి, ప్రేమలేని వాడు దేవుని ఎరుగడు, మనము ఆయన ద్వారా జీవించునట్లు దేవుడు తన అద్వితీయ కుమారుని లోకములోనికి పంపెను. దీని వలన దేవుడు మన యందుంచిన ప్రేమ ప్రత్యక్ష పరచబడెను".

**ద్యానము కొరకైన లేఖన బాగాలు** :

మత్తయి 25 : 35-40, యెహాను 13 : 34-35, రోమా 5 : 6-8,
1 కొరింథీ13 : 4-8, ఫిలిప్పీ 2 : 1-11, 1 యోహాను 4 : 7-19.

**పాఠము నందలి ప్రశ్నలు** :

1. ధర్మశాస్త్ర యోగ్యతను యేసు ఎలా ప్రభావితము చేశాడు ?
   (లూకా 10 : 25, 37)
2. నిత్యజీవమును పొందుటకు నేనేమి చేయవలెను అనే ప్రశ్న యొక్క అర్ధము ఏమిటి ?
   (లూకా 10 : 25)
3. నిత్యజీవము కొరకు ఏమి చేయవలెనో తెలిసి కూడా నిత్య జీవమును పొందుటకు నేనేమి చేయవలెనని ఎందుకు అతడు ప్రశ్నించాడు ?
   (లూకా 10 : 26-27)
4. దేవుడు చెప్పిన దానికి ఎలాగు అతడు తన ప్రేమను చూపించాడు ?
   (లూకా 10 : 27)
5. దొంగ, యాజకుడు మరియు లేవీయుడు మధ్య గల వ్యత్యాసము ఏమిటి ?
   (లూకా 10 : 30-32)
6. ఎందుకు యాజకుడు మరియు లేవీయుడు చావుబ్రతుకుల మధ్య పడియున్న ఆ దొంగను చూచి ప్రక్కగా వెళ్ళి పోయిరి ?
   (లూకా 10 : 31 - 32 )
7. గాయ పడిన ఆ దొంగపట్ల ఆ మంచి సమరయుడు తన ప్రేమను ఎలాగు చూపించాడు ?
   (లూకా 10 : 33 -34 )
8. ఎందుకు మంచి సమరయుడు పూటకూళ్ళ వాని యొద్ద ఆ దొంగను చేర్చి దేనారములనిచ్చి మరలా వచ్చెదనని వాగ్ధానము చేశాడు ?
   (లూకా 10 : 35 )
9. సమరయుని యొక్క స్పందన ఏమి బయలు పరచుచున్నది ?
   (లూకా 10 : 33 - 35 )
10. ధర్మశాస్త్రములో ప్రఖ్యాతి గాంచిన విషయమైన నీ పొరుగు వానిని గురించి ఎందుకు యేసు అడిగాడు ?
   (లూకా 10 : 37 )

**చర్చనీయాంశాలు** : -

1. నిత్యరాజ్యములో ప్రవేశంచుటకు మన జీవితములో ఆ ధర్మశాస్త్ర ప్రఖ్యాతి ఏ విధంగా మన కోరికకు దోహదపడుతుంది ?
2. ప్రేమను ఎక్కడ వెతకవలసిన అవసరము మనకున్నది ?
   (లూకా 10 : 26 )
3. దేవుడు ప్రజలను ప్రేమించునట్లు మనము ఇతరులను ఎలా ప్రేమించగలము ?
   (లూకా 10 : 27 )
4. ఇతరులను ప్రేమించడము మనకు కష్టము ఎందువలన ?
   ( లూకా 10 : 27,37 )
5. దొంగ, యాజకుడు మరియు లేవియుని వలె మనము చేసే కొన్ని మార్గాలేమిటి ?
   (లూకా 10 : 30 - 32 )
6. ఇతరులపట్ల మనము ప్రేమ చూపినపుడు దేవుని ప్రేమ ఎలాగ ప్రతి బింబిస్తుంది ?
   (లూకా 10 : 33 - 35 )
7. సహాయము కొరకు చూచే వారి పట్ల మన స్థితి దోహద పడుతుంది ?
8. నీ పొరుగు వానిని ప్రేమింపవలెననగా అర్ధమేమిటి ?
   (మత్తయి 7 : 12 )
9. ఈ ఉపమానమును బట్టి మన బాద్యత ఏమిటి ?
   (లూకా 10 : 33 )

## సంఘము కొరకు జాగ్రత్త

**అ.కా 2 ; 42 -47 మరియు అ.కా. 18 :1 - 11**

**<u>అపొస్తలులకార్యములు 2</u>**

42. వీరు అపొస్తలుల బోధయందును సహవాసమందును రొట్టె విరుచుట యందును ప్రార్థన చేయుట యందును ఎడతెగక యుండిరి.

43. అప్పడు ప్రతివానికిని భయము కలిగెను మరియు అనేక మహత్కార్యములును సూచక క్రియలును అపొస్తులుల ద్వారా జరిగెను.

44. విశ్వసించిన వారందరు ఏకముగా కూడి తమకు కలిగిన దంతయు సమష్టిగా ఉంచుకొనిరి.

45. ఇదియుగాక వారు తమ చరస్థిరాస్తులను అమ్మి అందరికిని వారి వారి అక్కరకొలది పంచిపెట్టిరి.

46. మరియు వారేకమనస్కులై ప్రతిదినము దేవాలయములో తప్పక కూడుకొనుచు ఇంటింట రొట్టెవిరుచుచు దేవుని స్తుతించుచు ప్రజలందరి వలన దయ పొందినవారై.

47. ఆనందముతోను నిష్కపటమైన హృదయముతోను ఆహారము పుచ్చుకొనుచుండిరి. మరియు ప్రభువు రక్షణ పొందుచున్న వారిని అనుదినము వారితో చేర్చుచుండెను.

**<u>అపొస్తలులు కార్యములు 18</u>**

1. అటుతరువాత పౌలు ఏథెన్సు నుండి బయలుదేరి కొరింథునకు వచ్చి పొంతు వంశీయుడైన అకుల అను ఒక యూదుని, అతని భార్యయైన ప్రిస్కిల్లను కనుగొని వారి యొద్దకు వెళ్లెను.

2. యూదులందరు రోమా విడిచి వెళ్లిపోవలెనని క్లౌదియ చక్రవర్తి ఆజ్ఞాపించినందున, వారు ఇటలీ నుండి క్రొత్తగా వచ్చినవారు.

3. వారు వృత్తికి డేరాలు కుట్టువారు పౌలు అదే వృత్తిగలవాడు గనుక వారితో కాపుర ముండెను; వారు కలసి పని చేయుచుండిరి.

4. అతడు ప్రతి విశ్రాంతి దినమున సమాజమందిరములో తర్కించుచు యూదులను గ్రీసు దేశస్థులను ఒప్పించుచు నుండెను.

5. సీలయు తిమోతియు మాసిదోనియ నుండి వచ్చినప్పడు పౌలు వాక్యము బోధించుటయందు ఆతురతగలవాడై యేసే క్రీస్తని యూదులకు దృఢముగా సాక్ష్యమిచ్చుచుండెను.

6. వారు ఎదురాడి దూషించునప్పడు, అతడు తన వస్త్రములను దులుపుకొని - మీ నాశనమునకు మీరే ఉత్తరవాదులు, నేను నిర్ధోషిని, యికమీదట అన్యజ.నులు యొద్దకు పోవుదునని వారితో చెప్పి.

7. అక్కడ నుండి వెళ్లి దేవుని యందు భక్తి గల తీతియు యూస్తు అను ఒకని యింటికి వచ్చెను. అతని యిల్లు సమాజ మందిరమును ఆనుకొని యుండెను.

8. ఆ సమాజమందిరపు అధికారియైన క్రిస్పు తన యింటి వారందరితో కూడ ప్రభువు నందు విశ్వాస ముంచెను. మరియు కొరింథీయులలో అనేకులు విని విశ్వసించి బాప్తిస్మము పొందిరి.

9. రాత్రి వేళ దర్శనమందు ప్రభువు - నీవు భయపడక మాటలాడుము మౌనముగా ఉండకుము.

10. నేను నీకు తోడైయున్నాను, నీకు హాని చేయుటకు నీమీదికి ఎవడును రాడు; ఈ పట్టణములో నాకు బహు జనమున్నదని పౌలుతో చెప్పగా ।

11. అతడు వారిమధ్య దేవుని వాక్యము భోధించుచు, ఒక సంవత్సరము మీద ఆరునెలలు అక్కడ నివసించెను.

# 77. సంఘము కొరకు జాగ్రత్త (ఆది సంఘం )
## (అపో ॥కా 2 : 42 - 47 మరియు అపోకా 18 : 1 - 11)
## ధ్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయము**:(INTRODUCTION) :- అపొస్థులుల కార్యము 2 వ అధ్యాయము సంఘ విధానమును అందులో ప్రతి ఒక్కరు ఒక బాగంగా ఉండడము వివరించు చున్నది. ప్రజలు దేవుని యొక్క వాక్యము నందు వృద్ధి చెందింది. అనేక మహత్కార్యములు జరగడము, దిన దినము అనేకమంది సంఘములో చేర్చబడుచు వారు ఆనందించు చుండిరి. అపో ॥ కా 18 వ అధ్యాయము వ్యత్యాసపు పటము వరించ బడుచున్నది. కొరింధు లోని ప్ర.జలు దూషకులు, యూదుల సమాజమందిరము బద్దలైంది క్రైస్తవ సంఘము తరువాయి కూడిక తలుపు తెరవబడడము ప్రారంభమైంది సమాజమందిరపు అధికారులు నూతన సంఘములోచేర్చబడిరి .పౌలు కూడా భయపడక బోధించు అవసరత కలిగి యుండెను. సంఘసభ్యులముగా, క్రీస్తు శరీరములో బాగమై యున్నాము. మనము పాపులమై యున్నప్పటికి, సంఘమునకు క్రీస్తు శిరస్సునందు నిరీక్షిణ మనకున్నది. శరీరములో అవయవములుగా మనము ఉన్నప్పడు ఆయనకు మనము సమర్పణ చేసుకొనవలసి ఉంది. శరీరమంతయు కలసి పని చేయవలెను. అయితే శిరస్సయిన ప్రభువును విడనాడినప్పడు శరీరము వత్తిడిని ఎదుర్కొంటుంది. పై రెండు వాక్య బాగాలు సంఘము పట్ల ఎట్టి జాగ్రత్త కలిగియుండవలెనో మనకు బోదించుటకు ప్రోత్సాహకరంగా ఉన్నాయి కాబట్టి పెండ్లి కుమారుడైన క్రీస్తు వైపు చూడడము మనకు అవసరమై యున్నది.

**గురి, ఆశయాలు** :(GOALS)

**జ్ఞానము** :(KNOWLEDGE)

సంఘమును మన ఇల్లుగా దేవుని మన పరలోకపు తండ్రిగా చూడడం.

సంఘము క్రీస్తు యొక్క శరీరమని మరియు క్రీస్తు సంఘమునకు శిరస్సు అని జ్ఞాపకముంచుకొనవలెను.

సంఘమే భూమి పై దేవుని సంఘమై యున్నది.

**తీరు, విదము** :(ATTITUDE)

లోకములోని విశ్వాసులతో, సంఘసవావాసములో సంతోషించవలెను.

**కార్యాలు** : (ACTIONS)

ఆరాధించుట మరియు విశ్వాసుల యొక్క అన్యోన్య సహవాసంగా క్రీస్తును పంచుకొనుట.

క్రీస్తు శరీరమైన సంఘస్తుల యొక్క భౌతిక మరియు ఆద్యాత్మిక అవసరాలలో తోడ్పాటునివ్వవలెను.

దేవుని వాక్యమును కేంద్రీకరించుకొని వున్న ఇతర క్రైస్తవులతో సహవాసం కొరకు వెదకుట.

**జ్ఞాపకముంచుకొనవలసిన వాక్యభాగాలు** :-

యోహాను 13 : 34 -35 “మీరు ఒకరినొకరు ప్రేమింపవలెనని మీకు క్రొత్త ఆజ్ఞ ఇచ్చుచున్నాను, నేను మిమ్మును ప్రేమించినట్టే మీరును ఒకరి నొకరు ప్రేమింపవలెను. మీరు ఒకని యెడల ఒకడు ప్రేమ గలవారైన యెడల దీని బట్టి మీరు నా శిష్యులని అందరును తెలిసి కొందురనెను.”

1 యోహాను 3 : 17 - 18 “ఈ లోకపు జీవనోపాధిగలవాడై యుండి, తన సహోదరునికి లేమి కలుగుట చూచియు, అతని యెడల ఎంత మాత్రమును కనికరమును చూపని వాని యందు దేవుని ప్రేమ ఏలాగు నిలుచును ?చిన్న పిల్లలారా, మాటతోను, నాలుకతోను కాక క్రియతోను సత్యముతోను ప్రేమింతుము”.

**ద్యానము కొరకైన లేఖన బాగాలు** :-

యోహాను 13 : 34 :35, రోమా 12 : 3 - 8, 1 కొరింధీ 12 అద్యాయం,

హెబ్రి 10 : 23 - 25, 1 యోహాను 3 : 11 - 20, 4 :7 - 21.

**పాఠమునందలి ప్రశ్నలు** :-

1. దేవుని వాక్యము ఆది సంఘములో భాగంగా ఏలాగు పని చేసిందీ ?
   (అపో ॥ కా 2 : 42, అపో ॥ కా 8 : 5, 11 )
2. ఆది సంగములో ఏ విధమైన క్రమ పట్టిక కలిగి వుంది ?
   ( అపో ॥ కా 2 : 42 - 46, 18 : 7, 8 )
3. ఆది సంఘములో ఆరాదన ఎక్కడ చూపబడింది ? (అరాధన దేనితో కూడి వుంది )
   ( అపో ॥ కా 2 : 42, 47, 18 : 7 )
4. ఏ విదంగా ఈ వాక్యభాగాలు వారు ఇతరులను సంఘములో చేర్చడానికి ప్రయత్నించారు అని చెప్పచున్నవి ?
   (అపో ॥ కా 2 : 45, 47, 18 : 4, 8 )
5. వృద్ధి చెందుచున్న విశ్వాసుల ద్వారా ఏ విధంగా ప్రభువు బయలు పరుచు కొన్నాడు ?
   (అపో ॥ కా 2 : 43, 47, 18 : 5, 8 - 10 )
6. ఏ విధంగా ఆది సంఘము అందరు సమిష్టిగా, సమానంగా ఉండడానికి ప్రయత్నం చేసింది ?
   ( అపో ॥ కా 2 : 45 )
7. అందరూ కలసి రొట్టె విరవడములో వారి తీరు ఏమిటి ?
   ( అపో ॥ కా 2 : 46 )
8. ఆది సంఘము అవసరతలలో నిజముగా కూడి యున్నారని ఏ విధంగా చూపించింది ?
   (అపో ॥ కా 2 : 45, 18 : 3, 7 )
9. ఎందువలన కొరింథులో సంఘము వ్యత్యాసములను కలిగి యున్నది ?
   (అపో ॥ కా 18 : 6 )
10. ఎలాగు పౌలు ప్రభువు బోధద్వారా ప్రోత్సహించాడు ?
    (అపో ॥ కా 18 : 9 )

**చర్చనీయాంశాలు** :-

1. ఏ విధంగా దేవుని వాక్యము మన జీవితాలను మారుస్తుంది ?
   ( అపో ॥ కా 2 : 42, 18 : 5, 11 )
2. మన సంఘములో సహవాసమును ఎలాగు వివరించగలము ?
   ( అపో ॥ కా 2 : 42 - 46, 18 : 7, 8 )
3. వినోద కార్యక్రమము వలె కాక దేవుని స్పందన కలుగు నిమిత్తము ఆరాధన ఎలాగుండాలి ?
   (అపో ॥ కా 2 : 42, 47, 18 : 7, 8 )
4. లోకములో మన చుట్టూ వున్న వారిని ఎలాగు చేరుకొనగలము ?
   ( అపో ॥ కా 2 : 45, 47, 18 : 4, 8 )
5. సంఘములలో మన స్వాగత వైఖరి ఏమిటి ?
   ( అపో ॥ కా 2 : 44 - 47)
6. మన సంఘములలో దేవుని బయల్పాటును ప్రజలు ఎలా చూడగలరు ?
   (అపో ॥ కా 2 : 43, 47, 18 : 5, 8 - 10 )
7. సంఘముగా మన సహవాసమును అందించుటలో దేవుని వాక్యము కేంద్రంగా ఉండనపుడు ఏమి జరుగుతుంది ?
8. సంఘములో మన ప్రేమను ఇతరులపట్ల ఎలా చూపగలము ?
   ( రోమా 12 : 6 - 8 )
9. విశ్వాస సంఘ సహవాసమునకు ఎందుకు హాజరు కావలసిన అవసరత ఉన్నది ?
   (హెబ్రి 10 : 23 - 25 )
10. సంఘ శరీరములో ఏ విదంగా నీవు తోడ్పాటు నివ్వగలవు ?
11. దేవుని వాక్యము తో క్రీస్తు శరీరంగా సహవాసము కొరకు కూడుకొన్నప్పడు వచ్చే సహజ పలితాలు ఏమిటి ?
    ( అపో ॥ కా 2 : 46 - 47 )
12. పరిచర్యలో ఏ విదంగా ప్రభువు మనలను నడిపిస్తాడు ?
    ( అపో ॥ కా 2 : 47, 18 : 10 )
13. పరిచర్యలో ఏ విదంగా నీవు సహాయ పడగలవు ?
14. ఎందుకు పరిచర్యలో సంగము కొరకు కష్టాలు ఎదురవుతాయి ?
    ( అపో ॥ కా 18 : 6 )
15. పరిచర్యలో ప్రభువు నుండి ప్రోత్సాహము పొందవలసిన అవసరము నీకుందా ?
    ( అపో ॥ కా 18 : 9 - 10 )

## 78. సంఘము యొక్క ఐక్యత - సంఘముతో శాఖలు

## 1 కొరింథీ 3 : 1-11 మరియు అ.కా. 15 : 1-12

**1 కొరింథీయులకు 3**

1. సహోదరులారా, ఆత్మ సంబంధులైన మనుష్యులతో మాటలాడినట్లు నేను మీతో మాటలాడలేక పోతిని. శరీర సంబంధులైన మనుష్యులే అనియు, క్రీస్తు నందు పసిబిడ్డలే అనియు, మీతో మాటలాడవలసివచ్చెను !
2. అప్పటిలో మీకు బలము చాలకపోయినందున పాలతోనే మిమ్మును పెంచితిని గాని అన్నముతో మిమ్మును పెంచలేదు. మీరింకను శరీర సంబంధులై యుండుట వలన ఇప్పుడును మీరు బలహీనులైయున్నారు కారా ?
3. మీలో అసూయయును కలహమును ఉండగా మీరు శరీర సంబంధులై మనుష్య రీతిగా నడుచుకొనువారు కారా !
4. ఒకడు - నేను పౌలు వాడను, మరియొకడు - నేను అపోల్లో వాడను, అని చెప్పునప్పుడు మీరు ప్రకృతి సంబంధులైన మనుష్యులు కారా ? అపోల్లో ఎవడు, పౌలెవడు ? పరిచారకులే కదా ?
5. ఒక్కొక్కరికి ప్రభువనుగ్రహించిన ప్రకారము వారి ద్వారా మీరు విశ్వసించితిరి.
6. నేను నాటితిని, అపోల్లో నీళ్ళు పోసెను, వృద్ధి కలుగచేసిన వాడు దేవుడే.
7. కాబట్టి వృద్ధి కలుగచేయు దేవునిలోనే గాని, నాటు వానిలోనైనను నీళ్ళు పోయువానిలోనైనను ఏమియులేదు !
8. నాటు వాడును నీళ్ళు పోయువాడును ఒక్కటే. ప్రతివాడు తాను చేసిన కష్టము కొలది జీతము పుచ్చుకొనును !
9. మేము దేవుని జత పనివారమై యున్నాము ; మీరు దేవుని వ్యవసాయమును దేవుని గృహమునై యున్నారు.
10. దేవుడు నాకనుగ్రహించిన కృప చొప్పున నేను నేర్పరియైన శిల్ప కారునివలె పునాది వేసితిని. మరియొకడు దాని మీద కట్టుచున్నాడు, ప్రతి వాడు దాని మీద ఏలాగు కట్టుచున్నాడో జాగ్రత్తగా చూచుకొనవలెను.
11. వేయబడినది తప్ప మరియొక పునాది ఎవడును వేయనేరడు, ఈ పునాది యేసు క్రీస్తే !

## 78. అపోస్తులుల కార్యములు
## 15వ అధ్యాయము

1. కొందరు యూదయ నుండి వచ్చి - మీరు మోషె నియమించిన ఆచారము చొప్పున సున్నతి పొందితేనే గాని రక్షణ పొందలేరని సహోదరులకు భోధించిరి !
2. పౌలునకు బర్నబాకును వారితో విశేష వివాదమును తర్కలామును కలిగినప్పుడు, ఈ అంశము విషయమై పౌలును బర్నబాయు తమలో మరి కొందరును యెరూషలేమునకు అపోస్తులుల యొద్దకును పెద్దల యొద్దకు వెళ్ళవలెనని సహోదరులు నిశ్చయించిరి.
3. కాబట్టి వారు సంఘము వలన సాగనంపబడి, ఫేనీకే సమరయ దేశముల ద్వారా వెళ్ళుచు అన్యజనులు దేవుని వైపు తిరిగిన సంగతి తెలియ పరచి సహోదరుల కందరికిని మహా సంతోషము కలుగచేసిరి !
4. వారు యోరుషలేమునకు రాగా, సంఘపు వారును అపోస్తులులను పెద్దలును వారిని చేర్చుకొనిరి, దేవుడు తమకు తోడై యుండి చేసిన వన్నియు వారు వివరించిరి.
5. పరిసయ్యుల తెగలో విశ్వాసులైన కొందరు లేచి అన్యజనులుకు సున్నతి చేయింప వలెననియు, మోషె ధర్మ శాస్త్రమును గైకొనుడని వారికి ఆజ్ఞాపింపవలెననియు చెప్పిరి.
6. అప్పుడు అపోస్తలులును పెద్దలును ఈ సంగతిని గూర్చి ఆలోచించుటకు కూడి వచ్చిరి. బహు తర్కము జరిగిన తరువాత పేతురు లేచి వారితో ఇట్లనెను.
7. సహోదరులారా, ఆరంభమందు అన్య జనులు నా నోట సువార్త వాక్యము విని విశ్వసించులాగున మీలో నన్ను దేవుడేర్పరచుకొనెనని మీకు తెలియును.
8. మరియు హృదయములను ఎరిగిన దేవుడు మనకు అనుగ్రహించినట్టుగానే వారికిని పరిశుద్ధాత్మను అనుగ్రహించి వారిని గూర్చి సాక్ష్యమిచ్చెను.
9. వారి హృదయములను విశ్వాసము వలన పవిత్ర పరచి మనకును వారికిని ఏ భేదమైనను కనుపరచలేదు !
10. గనుక మన పితరులైనను మనమైనను మోయలేని వాటిని శిష్యుల మెడ మీద పెట్టి మీరెందుకు దేవుని శోధించుచున్నారు.
11. ప్రభువైన యేసు కృప చేత మనము రక్షణ పొందుదుమని నమ్ముచున్నాము గదా ! అలాగే వారును రక్షణ పొందుదురు అనెను.
12. అంతట ఆ సమూహమంతయు ఊరకుండి బర్నబాయు పౌలును తమ ద్వారా దేవుడు అన్యజనులలో చేసిన సూచక క్రియలను అద్భుతములను వివరించగా ఆలకించెను.

## 78. సంఘము యొక్క ఐక్యత - సంఘములో శాఖలు
## (1 కొరింధీ 3 : 1-11 - అపో ॥ కా 15 : 1-12)
## ధ్యానాంశపు - ప్రశ్నావలి

**పరిచయం** :(INTRODUCTION) :- నేడు మన సంఘాలలో మనము ఎదుర్కొనే పోరాటాల లాగే కొరింధు సంఘములో కూడా అనేకమైన పోరాటములు కలవు. అపోల్లో నాయకత్వమునకు విరుద్దముగా పౌలు అధికారము గురించి వారు వివిధ రకాలైన అభిప్రాయ భేదాలు కలిగియున్నారు. మరియు ఈర్ష్య ద్వేషాలు కలిగి మాట్లాడుకొనుచుండిరి. ఎందుకనగా ఆ సంఘము యేసుపై స్థాపించబడిందనే విషయాన్ని తూలనాడిరి. సున్నతి విషయముపై అవే రకమైన పోరాటము జరిగింది అంతియెకయలో. ఈ విషయమును యెరూషలేములోని సంఘమునకు తెచ్చినప్పుడు ఆది సంఘము ముక్కలైపోయే సంఘటన జరిగింది. తరువాత అపోస్థలులు మరియు పెద్దలు చర్చించి వారిని సరైన దారిలోకి అనగా యేసు యొద్దకు మరియు ఆయన కృపలోనికి తెచ్చుటకు పరిష్కారం కనుగొనిరి.

ఒక కుటుంబము వలె, సంఘము కూడా అనేకమైన సమస్యలను కలిగియుంటుంది ఎందుకనగా సంఘములో కొంతమంది సభ్యులు మరియు పాపులు కూడా ఉంటారు. ఆ సమస్యల నుండి బయటకు తెచ్చుటకు పరిష్కారమును కనుగొనాలి. యేసు కూడా అనేక సమస్యల గుండా తన పని జరిగించి యున్నాడు. సంఘము ఐక్యతగా ఉండడమంటే సమస్యలు లేకుండా ఉండడమని కాదు, ఆ సమస్యల గుండా పని కొరకు ఏకగ్రీవ తీర్మానమును కలిగియుండుట. యేసువైపు చూడవలసిన దానికి బదులుగా సమస్యల వైపు చూడకూడదు. రోమా 15 : 5 ఇలాగు చెప్పుచున్నది. " మీరొక భావము గలవారై యేక గ్రీవముగా, మన ప్రభువైన యేసుక్రీస్తు తండ్రియగు దేవుని మహిమ పరచు నిమిత్తము, క్రీస్తు యేసు చిత్త ప్రకారము ఒకనితో నొకడు మనస్సు కలిసిన వారై యుండునట్లు ఓర్పునకు ఆదారణకును కర్తయగు దేవుడు మీకు అనుగ్రహించును గాక" !

**గురి, ఆశయాలు** : (GOALS)

**జ్ఞానము** :(KNOWLEDGE)

క్రీస్తు శరీరమునకు శిరస్సు అయినట్లయినా, ఆ శరీరము ఒక్కటే అని అర్థము చేసుకొనుట.

మనము ఆయన సేవకులమని ఆయనకు మహిమ తెచ్చుటకే ఉన్నామని గుర్తించుట.

**తీరు, విధము** : (ATTITUDE)

ఆయన శరీరములోని సభ్యులు ఒక్కొక్కరికి దేవుడు అనుగ్రహించిన దానిని బట్టి వారిని అభినందించుట.

**కార్యాలు** : (ACTIONS)

ఇతర ప్రజల యొక్క శాస్త్రమును వినుట మరియు గ్రహించుట

క్రీస్తు శరీరములోని తోటి సహోదరి, సహోదరులను ప్రోత్సహించుట

లోకమును క్రీస్తు కొరకు సంపాదించుటలో ఐక్యతగా ఉండుట.

**జ్ఞాపకముంచుకొనవలసిన వాక్య బాగము** :

1 పేతురు 3 : 8 " తుదకు మీరందరు ఏక మనస్కులై ఒకరి సుఖ దు:ఖముల యందు ఒకరు పాలుపడి సహోదర ప్రేమ గల వారును, కరుణా చిత్తమును వినయ మనస్కులునై యుండుడి".

**ధ్యానము కొరకైన లేఖన బాగాలు** :-

కీర్తనలు 133, రోమా 12 : 3-8, 1 కొరింథీ 6 : 5-8, 12 ఎఫెసీ 4 : 1-7

హెబ్రీ 10 : 23-25, 1 పేతురు 3 : 8-11, 1 యోహాను 3 : 11-20, 4 : 7-21

**పాఠము నందలి ప్రశ్నలు** :

1. కొరింధు సంఘమును పౌలు ఎలాగు విచారించెను ?
   (1 కొరింథీ 3 : 1-4)
2. పౌలు మరియు అపోల్లో యొక్క యోగ్యతలు ఎలాగు వివరించబడెను ?
   (1 కొరింటీ 3 : 5-9)
3. ఆ ఇద్దరు వివిధ నాయకులపై లేవనెత్తబడిన సమస్య ఏమిటి ?
   ( 1 కొరింది 3 : 3-4)
4. నాయకుడు సంఘమునకు ఎలాగు సహాయపడును ?
   ( 1 కొరింథీ 3 : 5-9)
5. నాయకుడు సంఘమునకు ఎలాగు బాధ కలిగించును ?
   ( 1 కొరింటీ 3 : 3-4)
6. నాయకుని యొక్క పని ఏమిటి ?
   (1 కొరింటీ 3 : 5-11)
7. దేవుడు ఎలాగు మహిమను పొందుకుంటాడు ?
   (1 కొరింథీ 3 : 9-11)
8. క్రీస్తు పునాది మీద కట్టబడాలనే హెచ్చరికను పౌలు ఎందుకు ఇచ్చాడు ?
   (1 కొరింటీ 3 : 10)
9. సున్నతి అంశము ఎందువలన చాలా ప్రాముఖ్యమైయున్నది ?
   (అపో॥కా 15 : 1)
10. భయంకరమైన అంతి యొకయకు యూదయ నుండి కొందరు ఎలాంటి బోధన తీసుకొని వచ్చారు?
    (అపో॥కా 15:1)
11. అంతియెకయ వారు ఏమి చేసిరి ?
    (అపో॥కా 15 :2-3)
12. సంఘములో ఐక్యతను ప్రోత్సాహించడానికి పౌలు, బర్నబా ఎలాగు సాక్ష్యమిచ్చారు ?
    (అపో॥కా 15 : 3-4)
13. పరసయ్యుల జాతికి చెందిన విశ్వాసులకు అపోస్తలులు మరియు పెద్దలు ఎలాగు స్పందన చూపిరి?
    (అపో॥కా 15 : 6-11)

**చర్చనీయాంశాలు** :

1. మనము పోరాటలలో, కోపములో, తర్కములలో ఉన్నప్పుడు సంఘము లోకానికి ఎలా కనబడుతుంది?

   (1 కొరింది 3 : 1-4)

2. సంఘములో భేదములు, తర్కములున్నప్పుడు మనము ఎలా స్పందించాలి ?

   (అపో॥కా 15 : 2, 8, 11)

3. యేసు నాయకత్వమును కాక మానవ నాయకత్వాన్ని అనుసరిస్తే వచ్చే సమస్య ఏమటి ?

   (1 కొరిందీ 3 : 3-4)

4. దేవుని పరిచర్యలో మన స్థాయిని యోగ్యకరంగా ఎలాగు ఉంచుకోవాలా ?

   (1 కొరిందీ 3 : 5-6)

5. సంఘ శరీరమునకు సేవ చేయుటకు నీవు కలిగియున్న మార్గాలు ఏమిటి ?

6. మనము ఎలాగు సంఘమునకు సహాయం చేయగలము లేక హాని కలిగించవచ్చు?

   (1 కొరిందీ 3 : 3-9)

7. ఎలా పరిచర్యలో మనము ఐక్యతగా ఉండగలము ?

   (అపో॥కా 15 : 3-4, 11-12)

8. నీ సంఘములో ప్రభువు చేసే పనిని నీవు ఏ విధంగా చూడగలగుచున్నావు ?

9. పరిచర్చ అంతటి వలన దేవునికి మహిమ ఘనతా తీసుకొని రావాలి ఎందుకని ?

   (1 కొరిందీ 3 : 7)

10. మన పరిచర్య ఏమిటో తెలియక పోయినను అర్థము కాక పోయినను మనము సంఘములో ఏమి చేయవలెను ?

    (1 కొరిందీ 3 : 5-8)

11. ఏ పునాది మీద మన పరిచర్య కట్టు బడాలి ?

    (1 కొరింథీ 3 : 10-11, అపో॥కా 15 : 11)

అబద్ద ప్రవక్తలపై లేఖనాలు

ద్వితీ 13 : 1-3, - యిర్మి 23 : 16-18

అబద్ద ప్రవక్తల పనేమిటి ?

మత్తయి 7 : 15-23 - 2 పేతురు 2 : 1-3

అంత్య దినాల్లో ఏమి సంభవించును ?

2 తిమోతి 4 : 2 - 4 - 2 తిమోతి 3 : 1-5

మత్తయి 24 : 23-24 - ప్రక 13 : 11-18

ప్రకటన 19 : 20 - 2 కొరింథీ 11 : 2-4, 13-15

## 79. స్వస్థత కొరకు ప్రార్థన

## లూకా 7 : 1-22

**లూకా 7**

1. ఆయన తన మాటలన్నియు ప్రజలకు సంపూర్తిగా వినిపించిన తరువాత కపెర్నహూములోనికి వచ్చెను.
2. ఒక శతాధిపతికి ప్రియుడైన దాసుడొకడు రోగియై చావ సిద్ధమైయుండెను.
3. శతాధిపతి యేసును గూర్చి విని, ఆయన వచ్చి తన దాసుని స్వస్థపరచవలెనని ఆయనను వేడుకొనుటకు యూదుల పెద్దలను ఆయన యెద్దకు పంపెను.
4. వారు యేసునొద్దకు వచ్చి - నీ వలన ఈ మేలు పొందుటకు అతడు యోగ్యుడు.
5. అతడు మన జనులను ప్రేమించి మనకు సమాజ మందిరము తానే కట్టించెనని ఆయనతో చెప్పి మిక్కిలి బతిమాలుకొనిరి.
6. కావున యేసు వారితో కూడ వెళ్లెను. ఆయన ఆ ఇంటి దగ్గరకు వచ్చినప్పుడు శతాధిపతి తన స్నేహితులను చూచి-మీరాయన యెద్దకు వెళ్లి-ప్రభువా, శ్రమ పుచ్చుకొనవద్దు, నీవు నా ఇంటిలోనికి వచ్చుటకు నేను పాత్రుడను కాను.
7. అందుచేత నీ యొద్దకు వచ్చుటకు పాత్రుడనని నేను ఎంచుకొనలేదు. అయితే మాట మాత్రము సెలవిమ్ము. అప్పుడు నా దాసుడు స్వస్థపరచబడును.
8. నేను సహ అధికారమునకు లోబడిన వాడను, నా చేతి క్రిందను సైనికులు వున్నారు. నేనొకని పొమ్మంటే పోవును, ఒకని రమ్మంటే వచ్చును. నా దాసుని చేయుమంటే ఇది చేయునని నేను చెప్పినట్లు ఆయనతో చెప్పుమని వారిని పంపెను.
9. యేసు ఈ మాటలు విని అతని గూర్చి ఆశ్చర్యపడి, తన వెంట వచ్చుచున్న జన సమూహము వైపు తిరిగి - ఇశ్రాయేలులోనైనను ఇంత గొప్ప విశ్వాసము నేను చూడలేదని మీతో చెప్పుచున్నాననెను.
10. పంపబడిన వారు ఇంటికి తిరిగివచ్చి, ఆ దాసుడు స్వస్థుడై యుండుట కనుగొనిరి.
11. వెంటనే ఆయన నాయినను ఒక ఊరికి వెళ్ళుచుండగా, ఆయన శిష్యులును బహు జన సమూహమును ఆయనతో కూడ వెళ్ళుచుండిరి.
12. ఆయన ఆ ఊరి గవిని యొద్దకు వచ్చినప్పుడు, చనిపోయిన యొకడు వెలుపలికి మోసికొని పోలుడుచుండెను, అతని తల్లికి అతడొక్కడే కుమారుడు, ఆమె విధవరాలు, ఆ ఊరి జనులు అనేకులు ఆమెతో కూడ ఉండిరి.
13. ప్రభువు ఆమెను చూచి ఆమె యందు కనికరపడి - ఏడువ వద్దని ఆమెతో చెప్పి దగ్గరకు వచ్చి పాడెను ముట్టగా మోయుచున్నవారు నిలిచిరి.
14. ఆయన చిన్నవాడా, లెమ్మని నీతో చెప్పుచున్నాననగా !
15. ఆ చనిపోయిన వాడు లేచి కూర్చుండి మాటలాడసాగెను. ఆయన అతనిని అతని తల్లికి అప్పగించెను.

16. అందరు భయక్రాంతులై - మనలో గొప్ప ప్రవక్త బయలుదేరి యున్నాడనియు దేవుడు తన ప్రజలకు దర్శనమును గ్రహించి యున్నాడనియు దేవుని మహిమ పరచిరి.

17. ఆయనను గూర్చిన ఈ సమాచారము యూదయ యందం తటను చుట్టుపట్ల ప్రదేశమందంతటను వ్యాపించెను.

18. యెహోను శిష్యులు ఈ సంగతులన్నియు అతనికి తెలియచేసిరి.

19. అంతట యోహాను తన శిష్యులలో ఇద్దరిని పిలిచి - రాబోవు వాడవు నీవేనా ? మేము మరి యొకని కొరకు కనిపెట్టవలెనా ? అని అడుగుటకు వారిని ప్రభువు వద్దకు పంపెను.

20. ఆ మనుష్యులు ఆయన యొద్దకు వచ్చి రాబోవు వాడువు నీవేనా ! లేక మరియొకని కొరకు మేము కనిపెట్టవలెనా ? అని అడుగుటకు బాప్తిస్మమిచ్చు యెహోను మమ్మును నీ యొద్దకు పంపెనని చెప్పిరి.

21. ఆ గడియలోనే ఆయన రోగములును, బాధలును, గ్రుడ్డి వారికి చూపు దయచేసెను.

22. అప్పుడాయన - మీరు వెళ్లి, కన్న వాటిని విన్న వాటిని యోహానుకు తెలుపుడి, గ్రుడ్డివారు చూపు పొందు చున్నారు. కుంటి వారు నడుచుచున్నారు. కుష్ట రోగులు శుద్ధులగుచున్నారు. చెవిటి వారు వినుచున్నారు. చనిపోయినవారు లేపబడుచున్నారు. బీదలకు సువార్త ప్రకటింపబడుచున్నది.

## 79. స్వస్థత కొరకు ప్రార్థించుచుండుట.
## (యేసు శతాదిపతి యొక్క దాసుని, నాయీనను ఊరికి చెందిన కుమారుని బాగు చేయుట)
## (లూకా 7 : 1 - 22 )
## ద్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయం** : (INTRODUCTION) :- మరణము మరియు రోగములతో నిండియున్న అపాయకరమైన లోకములో మనము జీవించుచున్నాము. పాపము సృష్టి యొక్క ప్రతి దృక్పథముపై మన ఆరోగ్యాలతో కలిపి అన్నింటిపైన ప్రభావితము చూపుచున్నది. ఏమైనప్పటికి దేవుని కార్యాలు ఎంతో గంభీరములు. దేవుని కార్యాలు ఈ భూమిపై జరగడానికి దేవుని శక్తితో పాటు వ్యక్తి యొక్క విశ్వాసము కూడా సమపాళ్లలో వుండవలెను. మనకొరకు లోతైన కోరిక గల వానిని తెలుసుకొని బయటకు పిలుచుట వలన విశ్వాసమును వ్యక్తపరచవలెను. ఈవిధముగా ప్రార్థనలో ఆయనను అడగడం ద్వారా అసాధ్యమైనవి కూడ ఆయన వలన పొంద సామర్థ్యము గల వారమగుదుము. ఈ పాఠ్యబాగములో రోమా శతాదిపతి తన దాసుని స్వస్థపరచమని యేసును వేడుకొనెను. అతని యొక్క గొప్ప విశ్వాసముయేసు ఆశతాధిపతి యొక్క దాసుని స్వస్థపరచెను. అప్పడు చనిపోయున ఆ విధవరాలి కుమారుని కూడా బ్రతికించాడు. యేసునకు రోగముల మీద మరియు మరణము మీద కూడా సర్వాధికారము గలవాడని ఋజువు పరిచెను,“నా నామము పేరిట ఏది అడిగినను అది మీకనుగ్రహింపబడునని” చెప్పెను (యోహాను 14 : 14 ).

**గురి, ఆశయాలు** :(GOALS)

**జ్ఞానము** :(KNOWLEDGE)

యేసురోగముల మీద మరణము మీద అధికారము గలవాడని గ్రహించుట.

మనము విశ్వాసముతో ప్రార్థించినపుడు ఆయన సమాధానము ఇవ్వగలవాడని గ్రహించుట.

**తీరు, విదము** :(ATTITUDE)

మన చుట్టూ వున్న వారు రోగములతో, వేదనలతో ఉన్నప్పడు వారిపట్ల దయచూపి వారి పక్షంగా ప్రభువు యెదుట ప్రారింధంచుట.

ప్రభువునందు పరిపూర్ణమైన విశ్వాసము కలిగి యుండి ప్రార్థనలకు ఇచ్చిన దానిని బట్టి ఆయనకు వందనములు చెల్లించవలెను.

**కార్యాలు** :(ACTIONS)

దేవుడు ఏదైనా చేయగల సమర్థుడని నమ్మకముతో మనచుట్టూ వున్న అవసరాల నిమిత్తము ప్రభువును వేడుకొనుట.

**జ్ఞాపకముంచుకొనవలసిన వాక్యభాగాలు** :

యాకోబు 5 : 16 “ మీ పాపములు ఒకనితో నొకడు ఒప్పకొనుడి, మీరు స్వస్థత పొందునట్లు ఒకని కొరకు ఒకడు ప్రార్థన చేయుడి, నీతిమంతుని విజ్ఞాపన మన:పూర్వకమైనదై బహుబలము గలదై యుండును”.

1 యోహాను 5 : 14 - 15 " ఆయనను బట్టి మనకు కలిగిన ధైర్యమేదనగా, ఆయన చిత్తానుసారముగా మనమేది అడిగినను ఆయన మనవి ఆలకించునని మనమెరిగిన యెడల మనమాయనను వేడుకొనినవని మనకు కలిగినవని యెరుగుదుము".

**ధ్యానము కొరకైన లేఖన బాగాలు** :

నిర్గమ 15 : 26, 1 రాజులు 17 : 7 - 24, మత్తయి 15 : 22 - 28, మార్కు 5 : 25 - 34, లూకా 18 : 1 - 5, అపొ ॥ కా 28 : 27 - 28, హెబ్రి 11 :6, యాకోబు 5 : 14 - 20, 1 యోహాను 5 : 14 - 15.

**పాఠము నందలి ప్రశ్నలు** :

1. దాసుని గురించి ఈ పాఠ్యబాగము ఏమి చెప్పచున్నది ?
   ( లూకా 7 : 1 - 2 )
2. శతాధిపతిని గురించి మనము తెలుసుకొనునది ఏమిటి ?
   (లూకా 7 : 3 - 9 )
3. ఎందుకు పెద్దలు యేసుతో వాదనకు దిగిరి ?
   (లూకా 7 : 4 )
4. యేసునకు శతాధిపతి ఇచ్చిన సందేశమును గురించిన అసాధరణమైన విషయము ఏమిటి ?
   ( లూకా 7 : 6 - 8 )
5. యేసు శక్తి పట్ల శతాధిపతి ఎలాగు తన విశ్వాసమును చూపించాడు ?
   ( లూకా 7 : 7 )
6. శతాధిపతి యొక్క స్పందనకు యేసు ఎందుకు ఆశ్చర్యపడ్డాడు ?
   ( లూకా 7 : 9 )
7. ఆ స్వస్థత యేసును గూర్చి ఏమి తెలియజేయుచున్నది ?
   (లూకా 7 : 10 )
8. తన కుమారుడు చనిపోయినపుడు ఆ స్త్రీ ఏ పరిస్థితులలో ఉన్నది ?
   (లూకా 7 : 11 - 12 )
9. చనిపోయిన వ్యక్తిని మోసికొని వచ్చుచున్నారంటే దాని అర్ధమేమిటి ?
   (లూకా 7 : 12 )
10. తల్లికి యేసు చూపిన స్పందన ఏమిటి ?
    (లూకా 7 : 13 )
11. లోకములో మరణముపై యేసు బయలు పరిచిన శక్తి ఏమిటి ?
    (లూకా 7 : 14 )
12. పునరుత్థాన అద్భుతము యొక్క ఫలితము ఏమిటి ?
    (లూకా 7 : 16 )
13. రాబోవు వాడవు నీవేనా అని ఎందుకు యోహాను యేసును అడిగాడు ?
    (లూకా 7 : 19 )
14. సాదారణమైన జవాబును బలంగా యేసు ఎలా చెప్పాడు ?
    (లూకా 7 : 22 )

**చర్చనీయాంశాలు** :

1. యేసు యొద్దకు తెచ్చుటకు నీ జీవితములో ఉన్న సమస్యలు ఏమిటి ?
2. ప్రార్థన గురించి మనకు శతాధిపతి యొక్క అభ్యర్థన చూపించునది ఏమిటి ?
   ( లూకా 7 : 6 - 7 )
3. శతాధిపతి యొక్క మంచి పనులు తన దాసుని యేసు బాగు చేయడానికి కారణమైందా ?
   ( లూకా 7 : 4 - 7 )
4. మన విశ్వాసమును బట్టి దేవుడు మన జీవితములో కార్యములు చేయును ?
   ( లూకా 7 : 13 - 15 )
5. యేసు స్వస్థపరుచుటకు సమర్థుడైతే, మరి ఇంకా రోగాలు మనలో ఎందుకు ఏలుబడి చేయుచున్నాయి.
   ( మత్తయి 13 : 54 - 58 )
6. ఎల్లప్పడు స్వస్థపరుచుట చిత్తమా ?
   (కాదు) (2 కొరింథీ 12 : 7 - 9 ), ( 1 యోహాను 5 : 14 -15 )
   (యోహాను 9 : 1 - 3, 11 : 4 )
7. మన విశ్వాసము ఎలాగు బయలు పడును ?
   ( లూకా 7 : 9 )
8. నీ జీవితములో ఎట్టి పరిస్థితులను నిన్ను సాగదీయుచున్నాయి ? నీ విశ్వాసం వృద్ధి చెందుటకు కారణమేది ?
9. రోగాలను ఎదుర్కొన్నప్పడు మనము చేయవలసినది ఏమిటి ?
   ( లూకా 7 : 4 యాకోబు 5 : 13 - 16 )
10. నీవు ఎదుర్కొన్న సమస్యలలో, రోగాలలో నీవు ఎలాగు దేవున్ని మహిమ పరచ గలవు ?
11. యేసు భూమి పై జీవించినపుడు ప్రజల పట్ల తాను చూపిన కరుణను బట్టి దేవుని గుణాన్ని గురించి ఏమి నేర్చుకొనగలవు ?
    ( లూకా 7 : 13 )
12. చుట్టూ బాధపడే వారి పట్ల ఏ రకమైన హృదయాన్ని కలిగి యున్నావు ? వారి పట్ల నీ బాధ్యత ఏమిటి ?
13. దేవుడు అద్భుతాలు చేయడము మనము చూసినపుడు, మనము ఎలా స్పందించాలి.
    (లూకా 7 : 16 )
14. యోహాను వలె మనము కూడా అనుమానాన్ని కలిగి యున్నాము ? మనము ఎలా స్పందించాలి?
15. కుంటి వారిని, గ్రుడ్డివారిని, పక్షవాయువు గలవారిని, చెవిటి, మూగ వారిని, సమస్థ రోగాలను యేసు బాగు చేసినప్పడు, మరి నీ జీవితములో ఆయన నీకు ఏమి చేయగలరు ?

## 80. సాక్ష్యమిచ్చుట అ.కా 4 : 1 - 21
## సమాజమందిరము యెదుట పేతురు మరియు యోహాను

**అపొస్తలుల కార్యములు** : 14

1. వారు ప్రజలతో మాటలాడుచుండగా యాజకులను దేవాలయపు అధిపతియు సద్దూక కయ్యులును,
2. వారు ప్రజలకు బోధించుటయు యేసును బట్టి మృతులలోనుండి పునరుత్థానము కలుగునని ప్రకటించుటయు చూచి కలవరపడి వారి మీదికి వచ్చి
3. వారిని బలత్కారముగా పట్టుకొని. సాయంకాలమైనందున మరునాటి వరకు వారిని కావలిలో వుంచిరి.
4. వాక్యము వినినవారిలో అనేకులు నమ్మిరి వారిలో పురుషుల సంఖ్య యించుమించు అయిదువేలు ఆయెను.
5. మరునాడు వారి అధికారులను పెద్దలును శాస్త్రులును యెరూషలేములో కూడుకొనిరి.
6. ప్రధాన యాజకుడైన అన్నయు కయపము యోహానును అలెక్సంద్రును ప్రధాన యాజకుని బంధువులందరును వారితో కూడిరి.
7. వారు పేతురును యోహానును మధ్యను నిలువ బెట్టి - మీరు ఏ బలము చేత ఏ నామమును బట్టి దీనిని చేసితిరని అడుగగా
8. పేతురు పరిశుద్ధాత్మలో నిండినవాడై యిట్లనెను ప్రజల అధికారులారా పెద్దలారా
9. ఆ దుర్బలునికి చేయబడిన ఉపకారమును గూర్చి వాడుదేని వలన స్వస్థత పొందెనని నేడు మమ్మును విమర్శించుచున్నారు గనుక
10. మీరందరు ఇశ్రాయేలు ప్రజలందరును తెలిసికొనవలసిన దేమనగా మీరు సిలువ వేసినట్టియు మృతులలో నుండి దేవుడులేపి నట్టి నజరేయుడైన యేసుక్రీస్తు నామముననే స్వస్థత పొంది మీయెదుట నిలుచుచున్నాడు.
11. ఇల్లుకట్టు వారైన మీరు తృణీకరించిన రాయి ఆయనే ఆ రాయి మూలకుతలరాయి ఆయెను.
12. మరి ఎవరి వలనను రక్షణ కలుగదు ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని ఆకాశము క్రింద మనుష్యులలోయియ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అనెను.
13. వారు పేతురు యోహానుల ధైర్యము చూచినప్పడు వారు విధ్యాలేని పామరులన్ని గ్రహించి ఆశ్చర్యపడి వారు ఏసుతో కూడ వుండిన వారిని గుర్తెరిగిరి.
14. స్వస్థత పొందిన ఆమనుష్యుడు వారితో కూడి నిలిచియుండుట చూచి యేమియు ఎదురు చెప్పలేకపోయిరి.
15. అప్పడు - సభ వెలుపలికి పొండని వారికా జ్ఞాపించి తమలో తాము ఆలోచనచేసి
16. ఈ మనుష్యులను మనమేమి చేయుదుము వారి చేత ప్రసిద్ధమైన సూచకక్రియ చేయబడివున్నదని యెరూషలేములో కాపురమున్న వారికందరికి స్పష్టమే. అది జరుగలేదని చెప్పజాలము
17. అయినను ఇది ప్రనజలలో ఇంక వ్యాపింపకుండుటకై - ఇక మీదట ఈ నామమును బట్టి యే మనుష్యులతోనైనను మాటలాడకూడదని మనము వారిని బెదరు పెట్టవలెనని చెప్పకొనిరి.
18. అప్పడు వారిని పిలిపించి - మీరు యేసు నామమును బట్టి యెంతమాత్రమును మాటలాడకూడదు బోధింపకూడదని వారికా జ్ఞాపించిరి.

19. అందుకు పేతురును యోహానును వారిని చూచి - దేవుని మాట వినుట కంటె మీ మాట వినుట దేవుని దృష్టికి న్యాయమా ? మీరే చెప్పుడి.

20. మేము కన్నవాటిని విన్నవాటిని చెప్పకయుండలేమని వారికి ఉత్తరమిచ్చిరి.

21. ప్రజలందరు జరిగిన వానిని గూర్చి దేవుని మహిమ పరచుచుండిరి. గనుక సభవారు ప్రజలకు భయపడి వీరిని శిక్షించు విధయేమియు కనుగొనలేక వీరిని గట్టిగ బెదిరించి విడుదల చేసిరి.

## 80.సాక్ష్యమిచ్చుట.

## (సన్‌హెడ్రిన్ సభయెదుట పేతురు యోహానులు )

## ( అపో॥ కా 4 : 1 - 21 )

## ద్యానాంశపు - ప్రశ్నావళి

**పరిచయం** :(INTRODUCTION):-పేతురు, యోహానులు ప్రార్ధనచేయుటకై దేవాలయమునకు వెళ్లిరి. పుట్టుకతో కుంటివాడై దేవాలయపు వాకిటి పడియుండి బిక్షమెత్తుకొనుచున్న ఒక వ్యక్తిని వారు బాగుచేసిరి. దీనిని ఆధారము చేసుకొని యేసును గూర్చి ఆయన శక్తిని గూర్చి వారు ప్రకటించుచుండగా వారు నేరము మోపబడిన వారై ఖైదీ పాలైరి. ఏది ఏమైనప్పటికి అక్కడ వున్న పాలకులకు, పెద్దలకు , ధర్మశాస్త్రోపదేశకులకు మరియు ప్రధాన యాజకులకు యేసును గూర్చి చెప్పడానికి ఖైదీ వారికి అవకాశముగా లభించినట్లుగా వారు బావించిరి.

నేటి దినాల్లో యేసును గూర్చి చెప్పడానికి మనము కూడా అనేక విదములైన వ్యతిరేకతలను ఎదొర్కొనవలసి వుంది. అయినప్పటికి లోకమునకు సువార్త అందించవలసిన అవసరత మనకు ఉన్నది. శోధనలో ఉన్నప్పడు, ప్రభువు కొరకు అనేక జీవితాలను మార్చడానికి ప్రతి పరిస్థితిని కూడా దేవునికి స్తుతి చెల్లించే సమయంగా ఎంచవలెను. భూలోకములో మన ఉద్దేశ్యం కేవలము యేసును తెలుసుకొన్న యేసును తెలియజేయడము. పేతురు నాయకులకు స్పష్టమైన సందేశమును ఇచ్చాడు అదేమనగా పైన ఆకాశమందే కాని, క్రింద భూమియందే గాని ఇయ్యబడిన మరి ఏ నామములో రక్షణ లేదు యేసు నామములో తప్ప.

**గురి, ఆశయాలు** :(GOALS)

**జ్ఞానము** :(KNOWLEDGE)

అందరికి వినవలసిన అవసరతవుందని, దేవుని యొక్క అనుభవాన్ని పొందుటకు అనగా విశ్వసించేవారందరి కొరకు ప్రభువు అనుగ్రహింపబడెనని తెలుసుకొనుట.

విగ్రహారాధనతో నిండిన పనులు దేవునికి వ్యతిరేకమైనవని గ్రహించుట.

**తీరు విదము** : (ATTITUDE)

యేసును గూర్చి సాక్ష్యమిచ్చుట యందు ధైర్యమును మరియు దయను కలిగి యుండుట.

**కార్యాలు** : (ACTIONS)

దేవుని గొప్పతనాన్ని, ఆయన ఆశీర్వాదాలను ప్రజలకు వివరించుట

సువార్త పరిచర్యలో దేవుని లోబడుట.

**జ్ఞాపకముంచు కొనవలసిన వాక్యబాగాలు :-**

మత్తయి 10 : 19 - 20 " వారు మిమ్మును అప్పగించునప్పడు, ఎలాగామాటలాడుదుము ? ఏమి చెప్పదుము ? అని చింతింపకుడి ; మీరేమి చెప్పవలెనో అది ఆ గడియలోనే మీకనుగ్రహింపబడును. మీ తండ్రి ఆత్మ మీలో ఉండి మాటలాడుచున్నాడే గాని మాటలాడు వారు మీరు కారు".

1 పేతురు 3 : 15 - 16 " నిర్మలమైన మంచి మనస్సాక్షి గలవారై, మీలోనున్న నిరీక్షణను గూర్చి హేతువు అడుగు ప్రతి వానికిని సాత్వికముతోను , భయముతోను సమాధానము చెప్పటకు ఎల్లప్పడు సిద్ధముగా ఉండి, మీ హృదయముల యందు క్రీస్తును ప్రభువుగా ప్రతిష్టించండి. అప్పడు మీరు దేని విషయమై దుర్మార్గులని దూషింపబడుదురో దాని విషయమై క్రీస్తునందున్న మీ సత్ప్రవర్తన మీద అపనింద వేయు వారు సిగ్గుపడుదురు".

**ధ్యానము కొరకైన లేఖన బాగాలు**

మత్తయి 10 : 19 - 20, 28 : 18 - 20, అపో ॥కా 1 : 8, 2 : 22 - 38, 14 : 1 - 7,
రోమా 1 : 16, 1 కొరింథీ 15 : 1 - 6, 1 పేతురు 3 : 15 - 16.

**పాఠమునందలి ప్రశ్నలు :**

1. దేవాలయమందు యేసును గూర్చి బోధించుచున్నందుకు మరియు ఒక వ్యక్తిని స్వస్థ పరిచినందుకు అరెస్టు గురించిన వింత ఏమిటి ?
   ( అపో ॥కా 4 : 1 )
2. యేసును గూర్చి బోధించుచున్నందుకు ప్రధాన యాజకులు మరియు దేవాలయపు అధికారి ఎందుకు పేతురు యోహానులను ఖైదీలో ఉంచారు ?
   ( అపో ॥కా 4 : 1 -2 )
3. పేతురు యోహాలు ఎదుర్కొన్న వివిధ రకాలైన వ్యతిరేకతలు ఏమిటి ?
   ( అపో ॥కా 4 : 3, 7, 18 )
4. వర్తమానము గురించి వచ్చిన స్పందనకు కారణము ఏమిటి ?
   ( అపో ॥కా 4 : 10 - 12 )
5. యేసును గూర్చిన సువార్త ప్రకటించుచుండగా ఆ వర్తమానము వినిన జనసమూహము యొక్క స్పందన ఏమిటి ?
   ( అపో ॥కా 4 : 4 )
6. వారి వర్తమానమునకు ధర్మశాస్త్రోపదేశములు ప్రధాన యాజకులు, పెద్దలు, అధికారుల యొక్క స్పందన ఏమిటి ?
   ( అపో ॥కా 4 : 13 - 17 )
7. ఏ విదమైన శక్తి పేర్కొన బడింది ?
   ( అపో ॥కా 4 : 7 - 19 )
8. ఆ వ్యక్తిని స్వస్థపరిచినందుకు ఎందుకు పేతురు యేసునకు మాత్రమే ఆ మహిమ చెందాలను కొన్నాడు ?
   ( అపో ॥కా 4 : 10 )
9. పేతురు యోహానులకు ప్రక్కగా ఉన్న మతనాయకుల యొక్క ప్రశ్నార్థకము ఏమిటి ?
   ( అపో ॥కా 4 : 19 - 20 )

**చర్చనీయాంశాలు** :-

1. యేసును గూర్చి ప్రజలకు తెలియ జేసేటప్పడు మనము ఎదుర్కొనే వింత ఏమిటి ?

    (అపో ॥ కా 4 : 1 )

2. లోకములో మన చుట్టూ వున్న వారి యొద్దకు తీసుకొని వెళ్లి ప్రకటించవలసిన సందేశము ఏమిటి ?

    (అపో ॥ కా 4 : 2, 12 )

3. ఇతరులకు ఎలాగా నీవు యేసును గూర్చి పంచుకొనగలవు ?

4. అవకాశములు దొరికినప్పడు నీ అనుకూల స్పందన ఏమిటి ?

5. యేసును గూర్చి పంచుకొనేటప్పడు ఏ రకమైన వ్యతిరేకతలు మనము ఎదుర్కొంటాము ?

    (అపో ॥ కా 4 : 3, 7, 18 )

6. యేసుక్రీస్తు సువార్త లోకములో చుట్టూ ఉన్న వారికి పంచుకొన్నప్పడు నీకు లభించే స్పందన ఏమిటి?

    (లూకా 4 : 1 - 4 )

7. మన విశ్వాసమును గూర్చి ఎవరైనా ప్రశ్నించినపుడు మనము ఏమి చెప్పదుమా అని ఎందుకని భయపడకూడదు ?

    ( లూకా 4 :8 ) (మత్తయి 10 : 19 - 20 )

8. మన జీవిత విదానము వలన ప్రశ్నించబడినప్పడు యేసుకొరకు ఎలాంటి సాక్షిగా నీవ ఉండగలవు ?

    ( అపో ॥ కా 4 : 10 - 11)

9. సాదారణమైన వ్యక్తుల పట్ల కూడా దేవుడు తన మహిమను చూపుతాడు ఎందుకని ?

    (అపో ॥ కా 4 : 13 )

10. లోకములోని వ్యతిరేకతలకు క్రైస్తవునిగా మన యొక్క స్పందన ఎలాగు ఉండాలి ?

    (అపో ॥ కా 4 : 19 - 20 )

11. ప్రభువు నీకు చెప్పచున్న కొన్ని విషయాలు ఏమిటి ? అప్పడు నీ స్పందన ఎలాగుంటుంది ?

## సువార్తీకరణ అ . కా. 26 : 1 - 29
## అగ్రిప్ప రాజు యెదుట పౌలు

**అపొస్తలుల కార్యములు 26.**

1. అగ్రిప్ప పౌలును చూచి - నీ పక్షమున చెప్పుకొనుటకు నీకు సెలవైనదనెను. అప్పుడు పౌలు చేయి చాచి యీలాగు సమాధానము చెప్పసాగెను,-
2. అగ్రిప్ప రాజా, తమరు యూదులలో ఉండు సమస్తమైన ఆచారములను వివాదములను విశేషముగా ఎరిగిన వారు గనుక,
3. యూదులు నామీద మోపిన నేరములన్నింటిని గూర్చి నేడు తమరి యెదుట సమాధానము చెప్పకొనబోవుచున్నందుకు నేను ధన్యుడనని యనుకొనుచున్నాను ; తాల్మితో నామనవి వినవలెనని వేడుకొను చున్నాను,

4. మొదటి నుండి, యోరూషలేములో నా జనము మధ్యను బాల్యము నుండి నేను బ్రతికిన బ్రతుకు ఏలాటిదో యూదులందరు ఎరుగుదురు,
5. వారు మొదటి నుండి నన్ను ఎరిగిన వారు గనుక సాక్ష్యమిచ్చుటకు వారికిష్టమైతే నేను మన మతములోని బహునిష్టగల తెగను అనుసరించి, పరిసయ్యుడనుగా ప్రవర్తించినట్లు చెప్పగలరు.
6. ఇప్పడైతే దేవుడు మన పితురులకు చేసిన వాగ్ధానము విషయమైన నిరీక్షణను గూర్చి నేను విమర్శింపబడుటకు నిలిచియున్నాను.
7. మన పండ్రెండు గోత్రములవారు ఎడతెగక దివారాత్రులు దేవుని సేవించుచు ఆ వాగ్ధానము పొందుదుమని నిరీక్షించుచున్నారు ? ఓ రాజా, యీ నిరీక్షణ విషయమే యూదులు నా మీద నేరము మోపియున్నారు, దేవుడు మృతులను లేపునను సంగతి నమ్మతగినదని మీరేల యెంచుచున్నారు,
8. నజరేయుడైన యేసు నామమునకు విరోధముగా అనేక కార్యములు చేయవలెనని నేననుకొంటిని.
9. యెరూషలేయులో నేనాలగు చేసితిని నేను ప్రధాన యాజకుల వలన అధికారము పొంది, పరిశు ద్ధులను అనేకులను చెరసాలలో వేసి, వారిని చంపిప్పడు సమ్మతించితిని ;
10. అనేక పర్యాయములు సమాజమందిరములన్నింటిలో వారిని దండించి వారు దేవ దూషణ చేయునట్లు బలవంత పెట్ట చూచితిని మరియు వారి మీద మిక్కిలి క్రోధము గలవాడనై యితర పట్టణములకును వెళ్లి వారిని హింసించుచుంటిని.
11. అందు నిమిత్తము నేను ప్రధాన యాజకుల చేత అధికారమును ఆజ్ఞయు పొంది దమస్సునకు పోవుచుండగా,
12. రాజా, మధ్యాహ్నమందు నా చుట్టును నాతో కూడా వచ్చిన వారి చుట్టును ఆకాశమునుండి సూర్య తేజస్సుకంటే మిక్కిలి ప్రకాశమానమైన యొక వెలుగు త్రోవలో ప్రకాశించుట చూచితిని,
13. మేమందరమును నేలపడినప్పడు - సౌలా సౌలా, నన్నెందుకు హింసించు చున్నావు ? మునికోలలకు ఎదురు తన్నుట నీకు కష్టమని హెబ్రీ భాషలో ఒక స్వరము నాలో పలుకుట వింటిని,

14. అప్పుడు నేను - ప్రభువా, నీవు ఎవడవని అడుగగా ప్రభువు నేను - నీవు హింసించుచున్న యేసును.

15.16.17. నీవు నన్ను చూచి యున్న సంగతిని గూర్చియు నేను నీకు కనబడబోవు సంగతిని గూర్చియు నిన్ను పరిచారకునిగాను సాక్షినిగాను నియమించుటకై కనబడియున్నాను, నీవు లేచి నీ పాదములు మోపి నిలువుము ? నేను ఈ ప్రజల వలనను అన్యజనులవలనను హాని కలుగకుండ నిన్ను కాపాడెదను ; వారు చీకటిలో నుండి వెలుగులోనికిని సాతాను అధికారము నుండి దేవుని వైపుకును తిరిగి, నా యందలి విశ్వాసము చేత పాపక్షమాపణను, పరిశుద్ధపరచ బడిన వారిలో స్వాస్థ్యమును పొందునట్లు వారి కన్నులు తెరుచుటకై నేను నిన్ను వారియొద్దకు పంపెదనని చెప్పెను,

18. కాబట్టి అగ్రిప్ప రాజా, ఆకాశమునుండి, కలిగిన ఆ దర్శనమునకు నేను అవిధేయుడను కాక,

19. మొదట దమస్కులోని వారికిని, యెరూషలేములోను యూదయ దేశమంతటను, తరువాత అన్యజనులకును, వారు మారు మనస్సు పొంది దేవుని తట్టు తిరిగి మారు మనస్సునకు తగిన క్రియలు చేయవలెనని ప్రకటించుచుంటిని,

20. ఈ హేతువు చేత యూదులు దేవాలయములో నన్ను పట్టుకొని చంపుటకు ప్రయత్నము చేసిరి;

21. అయినను నేను దేవుని వలనైన సహాయము పొంది నేటి వరకు నిలిచియుంటిని ;క్రీస్తు శ్రమపడి మృతుల పునరుత్థానము పొందు వారిలో మొదటివాడగుట చేత ఈ ప్రజలకును అన్యజనులకును వెలుగు ప్రచురింపబోవునని,

22. ప్రవక్తలును మోషేయు ముందుగా చెప్పినవి కాక మరి ఏమియు చెప్పక అల్పులకును ఘనులకును సాక్ష్యమిచ్చుచుంటిని,

23. అతడు ఈలాగు సమాధానము చెప్పుకొను చుండగా ఫేస్తు - పౌలా, నీవు వెర్రివాడవు, అతి విద్య వలన నీకు వెర్రి పట్టినదని గొప్ప శబ్ధముతో చెప్పెను,

24. అందుకు పౌలు ఇట్లనెను - మహా ఘనత వహించిన ఫేస్తూ, నేను వెర్రివాడను కాను గాని సత్యమును స్వస్థబుద్ధియుగల మాటలనే చెప్పచున్నాను,

25. రాజు ఈ సంగతులెరుగును గనుక అతని యెదుట నేను ధైర్యముగా మాటలాడుచున్నాను; వాటిలో ఒకటియు అతనికి మరుగైయుండ లేదని రూఢిగా నమ్ముచున్నాను; ఇది యొక మూలన జరిగిన కార్యము కాదు,

26. అగ్రిప్ప రాజా, తమరు ప్రవక్తలను నమ్ముచున్నారా ; నమ్ముచున్నారని నేనెరుగుదును.

27. అందుకు అగ్రిప్ప - ఇంత సులభముగా నన్ను క్రైస్తవుని చేయ జూచచున్నావే అని పౌలుతో చెప్పెను.

28. అందుకు పౌలు - సులభముగానో దుర్లభము గానో, తమరు మాత్రము కాదు, నేడు నా మాట విను వారందరును ఈ బంధకములు తప్ప నా వలె ఉండునట్లు దేవుడను గ్రహించుగాక అనెను,

## 81. సువార్తీకరణ
## (అగ్రిప్ప రాజు యెదుట పౌలు)
## (అపో ॥ కా 26 : 1 - 29 )
## ధ్యానాంశవు - ప్రశ్నావళి

**పరిచయం** :(INTRODUCTION):- ప్రభువైన యేసుక్రీస్తు చేసిన దానిని చెప్పడమే సాక్ష్యము.
యేసును గూర్చి పంచుకొనడములోని ప్రారంభదశయే సువార్తీకరణ. దేవుని ఫలితాలు పొందుకోవడానికి ఆహ్వానము తెలుపబడుచుండగా దానికి స్పందించడమే సువార్త ఉద్దేశ్యం. దురదృష్టవశాత్తు చాలా మంది క్రైస్తవులు ఈ విషయములో అపజయముపాలగుచున్నారు. సామాన్య కారణము విశ్వాసి తన విశ్వాసమును గూర్చి పంచుకొనకపోవడం అలా చేసినట్లయితే ఎక్కడ తిరస్కారమునకు గురవుతామోననే, భయము, హింసకు గురవుతామోననే భయము కాక ఏమి చెప్పవలెనో తెలియక ఈ విధముగా పలురకాలైన భయాలతో నిండి వుండి సువార్తీకరణలో ముందుకు వెళ్ళలేక పోవుచున్నారు. ఒక విషయాన్ని తప్పక మనము గుర్తించుకొనవలెనో అదేమనగా మన దేవుడు లోకములో ఉన్నవానికంటే గొప్పవాడు.
అపోస్థలుల కార్యములలో పౌలు చేసినట్టుగా మనము ధైర్యంగా నమ్మకముతో ఆ పని చేయగలగాలి. ఈ పాఠ్యభాగములో యేసునందు విశ్వాసములో పౌలు అనేక పరీక్షలు శోధనలు ఎదుర్కొన్నాడు అయితే యేసుక్రీస్తు సువార్తను స్పష్టంగా వివరించడము ద్వారా యేసు వైపునకు తిరుగవలెనని పౌలు రాజైన అగ్రిప్పకు ఆహ్వానమును ఇచ్చుచున్నాడు. రోమా 10 : 14 లో " వినని వారు ఎట్లు విశ్వాసించుదురు " అని తనకు దొరికిన ప్రతి సమయములో యేసును గూర్చి మాట్లాడెను.

**గురి ఆశయాలు** :(GOALS)

**జ్ఞానము** :(KNOWLEDGE)

అందరు రక్షింపబడవలెనని, మరియు ఆయన సత్యముక్రిందకు రావలెనని దేవుడు కోరుచున్నాడని గ్రహించుట.
లోకమునకు యేసును గూర్చి మనము పంచుకోవడము ఆయన కోరిక అని గ్రహించుట.

**తీరు విధము** : (ATTITUDE)

యేసుని ఎరుగని వారు నరకమునకు అప్పగించబడి కాల్చబడుదరు ఎవరి హృదయాలు తెరువబడలేదో వారు.
నశించే ప్రతి ఆత్మ రక్షణానందము పోగొట్టుకొంటారు అని తెలుసుకొనుట.

**కార్యాలు** : (ACTIONS)

లోకములోనికి వెళ్ళి పాపక్షమాపణను గూర్చి యేసుక్రీస్తు ద్వారాలభించే నిత్యరాజ్యమును పొందుటకు నూతన జన్మనుభవాన్ని పొందుటను గూర్చి ప్రకటించవలెను.
అనేక మంది రక్షింపబడడానికి లోకములోనికి దేవుడు తనపరివారలను పంపునట్లు ప్రార్థించవలెను.

**జ్ఞాపకముంచుకొనవలసిన వాక్యబాగాలు** :

మత్తయి 7 : 37 - 38 " కోత విస్తారమే గాని పనివారు కొద్దిగా ఉన్నారు గనుక తన కోతకు పని వారిని పంపుమని కోత యజమానుని వేడుకొనుడని శిష్యులతో చెప్పెను".

**ధ్యానము కొరకైన లేఖన బాగాలు :**

మత్తయి 9 : 36 - 38, మార్కు 16 : 15 -18, లూకా 15 : 7

అపో ॥ కా 1 : 8, 1 కొరింది 15 : 1 - 7, 1 తిమోతి 2 : 4, ఫిలెమోను 1 : 6,

1 పేతు 3 : 15 - 16, 1 యోహాను 4 : 4.

**పాఠము నందలి ప్రశ్నలు :**

1. అగ్రిప్ప రాజు యొదుట నిలబడినందుకు నేను ధన్యుడనని పౌలు ఎందుకు అన్నాడు ?
   (అపో ॥ కా 26 : 2 - 3 )
2. సహనముతో వినమని ఎందుకు పౌలు అగ్రిప్ప రాజును వేడుకున్నాడు ?
   (అపో ॥ కా 26 : 3 )
3. పౌలు గారి యొక్క గత చరిత్ర యొక్క ప్రత్యేకత ఏమిటి ?
   (అపో ॥ కా 26 : 5 - 7 )
4. ఎందుకని మృతుల పునరుత్థానమును గూర్చి నమ్ముటకు అగ్రిప్ప గాని మరియు అక్కడివారు కష్టముగా తలంచిరి ?
   (అపో ॥ కా 26 : 8 )
5. నజరేయుడైన యేసునామమునకు వ్యతిరేకముగా గతములో నడుచుఉన్న దానిలో పౌలు లేవనెత్తిన విషయమేమిటి?
   (అపో ॥ కా 26 : 9 - 10 )
6. పౌలు మారడానికి కారణము ఏమిటి ?
   (అపో ॥ కా 26 : 12 - 16 )
7. యేసు పౌలునకు ఏమని ఆజ్ఞాపించెను ?
   (అపో ॥ కా 26 : 16 - 18 )
8. దర్శనపు ప్రాముఖ్యతకు ఏందుకు పౌలు స్పందించాడు ?
   (అపో ॥ కా 26 : 19 - 20 )
9. పౌలు తన వర్తమానమును ఆధారము చేసుకొని ఏమి చెప్పాడు ?
   (అపో ॥ కా 26 : 22 )
10. యేసుక్రీస్తును గూర్చి పౌలు సాక్ష్యమిచ్చునప్పడు ఏవిదమైన జవాబును పొందాడు ?
    (అపో ॥ కా 26 : 24 )
11. విమర్శలకు పౌలు ఎలా స్పందించాడు ?
    (అపో ॥ కా 26 : 25 )
12. ఆ సమయములో అగ్రిప్ప ఏమి గ్రహించాడని పౌలు తెలుసుకున్నాడు ?
    (అపో ॥ కా 26 : 26 - 27 )
13. చివరగా పౌలు చెప్పిన నిజమైన ప్రామాణికము ఏమిటి ?
    (అపో ॥ కా 26 : 28 - 29, 1 తిమో 2 : 4, మత్తయి9 : 36 - 38 )

**చర్చనీయాంశాలు :**

1. సువార్తను పంచుకోవడము ఆధిక్యతగా బావిస్తున్నామా ?

   (అపో ॥ కా 26 : 2 - 3 )

2. నీవు ఏమినమ్ముతున్నావు దాని గురించి చెప్పమని ఎవరైనా అడిగితే నీవు ఎలా స్పందిస్తావు?

3. మన గత జీవితాన్ని ప్రభువుకు సాక్ష్యార్ధమై ఆత్మలను ప్రభువు కొరకు సంపాదించడానికి ఎలా వుపయోగిస్తున్నాము ?

   (అపో ॥ కా 26 : 5 - 11 )

4. నీ చుట్టూ వున్న వారిని ఎవరినైనా ప్రభువును గూర్చి చెప్పడానికి నీవు కలుసుకొన్నావా ?

5. ఇతరుల జీవితాలను మార్చడానికి పౌలు వారికి ఏమి చూయించాడు ?

   (అపో ॥ కా 26 : 12 - 14 ) ( లూకా 19 : 10 )

6. ఎలాగు ఇతరులకు నీ సాక్ష్యాన్ని పంచుకొనుచున్నావు, నీ జీవితాన్ని ఎలాగు ప్రభువునకు నమ్మకముగా కనపరుచుకొనుచున్నావు ?

7. పౌలు వలె, మన వర్తమానము దేనిని ఆధారము చేసుకొని వుండవలెను ?

   (అపో ॥ కా 26 : 22 )

8. సువార్తను గూర్చి యేసు మనకు ఇచ్చిన ఆజ్ఞ ఏమిటి ?

   (అపో ॥ కా 26 : 16 18 )

9. నీవు నమ్మునదేమిటి ? ఎందుకు పలు రకాలైన అపహాస్యపు మాటలు ఇతరుల నుండి ఎదురైనపుడు నీవు ఎలా స్పందిస్తావు ?

   (అపో ॥ కా 26 : 24 - 25 )

10. ప్రభువు కొరకు ఆత్మలను సంపాందించడములో నశించే ఆత్మలపట్ల నీ వైఖరి ఏమిటి ?

   ( అపో ॥ కా 26 : 28 - 29 )

## 82. దేవుని పిలుపు

## యిర్మీయా 1 : 4 - 10 మరియు యోనా 1 - 4.

**యిర్మీయా 1.**

4. యెహోవా వాక్కు నాకు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను గర్భములో నేను నిన్ను
5. రూపింపక మునుపే నిన్నెరిగితిని, నీవు గర్భము నుండి బయలుపడక మునుపే నేను నిన్ను ప్రతిష్ఠించితిని, జనములకు ప్రవక్తగా నిన్ను నియమించితిని!
6. అందుకు - అయ్యో ప్రభువగు యెహోవా, చిత్తగించుము నేను బాలుడనే, మాటలాడుట నాకు శక్తి చాలదని నేననగా
7. యెహోవా నాకీలాగు సెలవిచ్చెను నేను బాలుడుననవద్దు, నేను నిన్ను పంపువారందరి యొద్దకు నీవు పోవలెను, నీకాజ్ఞాపించిన సంగతులన్నియు చెప్పవలెను.
8. వారికి భయపడకుము, నిన్ను విడిపించుటకు నేను నీకు తోడైయున్నాను, ఇదే యెహోవా వాక్కు
9. అప్పుడు యెహోవా చేయి చాపి నా నోరు ముట్టి యీలాగు సెలవిచ్చెను - ఇదిగో నేను నీ నోట నా మాటలు ఉంచి యున్నాను
10. పెల్లగించుటకును విరుగ గొట్టుటకును, నశింజేయుటకును పడద్రోయుటకును, కట్టుటకును, నాటుటకును, నేను ఈ దినమున జనముల మీదను రాజ్యములమీదను నిన్ను నియమించియున్నాను.

## యోనా 1 - 4 - 10.

**యోనా 1 అధ్యాయం.**

**1 -17.**

1. యెహోవా వాక్కు అమిత్తయి కుమారుడైన యోనాకు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను.
2. నీనెవె పట్టణస్థుల దోషము నా దృష్టికి ఘోరమాయెను గనుక నీవు లేచి నీనెవె మహా పట్టణమునకు పోయి దానికి దుర్గతి కలుగునని ప్రకటింపుము.
3. అయితే యోహోవా సన్నిధిలో నుండి తర్షీషు పట్టణమునకు పారిపోవలెనని యోనా యెప్పేకు పోయి తర్షీషునకు పోవు ఒక ఓడను చూచి, ప్రయాణమునకు కేవు ఇచ్చి, యోహోవా సన్నిధిలో నిలువక ఓడవారితో కూడి తర్షీషునకు పోవుటకు ఓడ ఎక్కెను.
4. అయితే యోహోవా సముద్రము మీద పెద్దగాలి పుట్టింపగా సముద్రమందు గొప్ప తుపాను రేగి ఓడ బద్దలై పోవుగతి వచ్చెను.
5. కాబట్టి నావికులు భయపడి, ప్రతివాడును తన తన దేవతను ప్రార్థించి, ఓడ చులకన చేయుటకై అందులోని సరుకులను సముద్రములో పారవేసిరి. అప్పటికి యోనా, ఓడ దిగువ భాగమునకు పోయి పండుకొని గాఢ నిద్రపోయి యుండెను.
6. అప్పడు ఓడ నాయకుడు అతని యొద్దకు వచ్చి , - ఓయీ నిద్రబోతా, నీకేమి వచ్చినది లేచి నీ దేవుని ప్రార్థించుము. మనము చావకుండ ఆ దేవుడు మనయందు కనికరించునేమో అనెను.
7. అంతలో ఓడవారు - ఎవని బట్టి ఇంత కీడు మనకు సంభవించినది తెలియుటకై మనము చీట్లు వేతము రండని యొకరితో ఒకరు చెప్పకొని, చీట్లువేయగా చీటి యోనా మీదికి వచ్చెను.
8. కాబట్టి వారు అతని చూచి - యెవరిని బట్టి ఈ కీడు మాకు సంభవించెనో, నీ వ్యాపార మేమిటో, నీ వెక్కడ నుండి వచ్చితివో, నీ జననమేదో, యీ సంగతి యంతయు మాకు తెలియజేయమనగా.
9. అతడు వారితో ఇట్లనెను - నేను హెబ్రీయుడను, సముద్రమునకును భూమికిని సృష్టికర్తయై ఆకాశమందుండు దేవుడైయున్న యోహోవాయందు నేను భయభక్తులు గల వాడనై యున్నాను.
10. తాను యోహోవా సన్నిధిలో నుండి పారి పోవుచున్నట్టు అతడు ఆ మనుష్యులకు తెలియజ.ఏసి యుండెను గనుక వారా సంగతి తెలిసికొని మరింత భయపడి నీవు చేసిన పని ఏమని అతని నడిగిరి.
11. అప్పడు వారు - సముద్రము పొంగుచున్నది, తుపాను అధికమౌ చున్నది సముద్రము పొంగుచున్నది, సముద్రము మామీదికి రాంకుండ నిమ్మళించునట్లు మేము నీకేమి చేయవలెనని అతని నడుగగా
12. యోనా నన్ను బట్టియే యీ గొప్పతనము మీమీదికి వచ్చెనని నాకు తెలిసియున్నది నన్ను ఎత్తి సముద్రములో పడివేయబడి, అప్పడు సముద్రము మీమీదికి రాకుండ నిమ్మళించునని అతడు వారితో చెప్పినను.

13. వారు ఓడను దరికి తెచ్చుటకు తెడ్లను బహు బలముగా వేసిరిగాని గాలి తమకు ఎదురై తుపాను బలము చేత సముద్రము పొంగియుండుట వలన వారి ప్రయత్నము వ్యర్థమాయెను.
14. కాబట్టి వారు యెహోవా, నీ చిత్తప్రకారముగా నీవే దీని చేసితివి ఈ మనుష్యుని బట్టి మమ్మును లయము చేయకుందువు గాక నిర్దోషిని చంపితిరన్న నేరము మామీద మోపకుందువుగాక అని యెహోవాకు మనవి చేసికొని.
15. యోనాను ఎత్తి సముద్రములో పడవేసిరి, పడవేయగానే సముద్రము పొంగకుండ ఆగెను.
16. ఇది చూడగా ఆ మనుష్యులు యెహోవాకు మిగుల భయపడి, ఆయనకు బలి అర్పించి మ్రొక్కు బళ్ళుచేసిరి.
17. గొప్ప మత్స్యము ఒకటి యోనాను మ్రింగవలెనని యెహోవా నియమించి యుండగా యోనా మూడు దినములు ఆ మత్స్యము యొక్క కడుపులో నుండెను.

**యోనా 2 : 1 - 10**

1. ఆ మత్స్యము కడుపులో వుండి యోనా యెహోవాను ఈ లాగున ప్రార్థించెను.
2. నేను ఉపద్రవములో ఉండి యెహోవాకు మనవిచేయగా ఆయన నాకు ప్రత్యుత్తరమిచ్చెను పాతాళ గర్భములో నుండి నేను కేకలు వేయగా నీవు నా ప్రార్థన నంగీకరించియున్నావు.
3. నీవు నన్ను అగాధమైన సముద్రగర్భములో పడవేసి యున్నావు, ప్రవాహములు నన్ను చుట్టుకొని యున్నవి నీ తరంగములును నీ తెగుళ్ళును నన్ను కప్పియున్నవి.
4. నీ సన్నిధిలో నుండి నేను వెలివేయబడినను, నీ పరిశుద్ధాల యముతట్టు మరల చూచెదనను కొంటిని.
5. ప్రాణాంతకము వచ్చునంతగా జలములు నన్ను చుట్టుకొనియున్నవి. సముద్రాగాధము నన్ను ఆవరించియున్నది, సముద్రపునాచు నా తలకు చుట్టుకొనియున్నది.
6. నేను మరెన్నటికిని ఎక్కిరాకుండ భూమి గడియలు వేయబడియున్నవి. పర్వతముల పునాదులలోనికి నేను దిగియున్నాను, నా దేవా, యెహోవా, నీవు నా ప్రాణము కూపములో నుండి పైకి రప్పించి యున్నావు.
7. కూపములో నుండి నా ప్రాణము నాలో మూర్ఛిల్లగా నేను యెహోవాను జ్ఞాపకము చేసుకొంటిని నీ పరిశుద్ధాలయములోనికి నీ యొద్దకు నా మనవి వచ్చెను.
8. అసత్యమైన వ్యర్థదేవతలయందు లక్ష్యముంచువారు తమ కృపాధారమును విసర్జింతురు.
9. కృతజ్ఞతాస్తుతులు చెల్లించి నేను నీకు బలుల నర్పింతును నేను మ్రొక్కుబళ్లను చెల్లింపక మానను . యెహోవా యొద్దనే రక్షణ దొరుకును అని ప్రార్థించెను.
10. అంతలో యెహోవా మత్స్యమునకు ఆజ్ఞ ఇయ్యగా అది యోనాను నేలమీద కక్కివేసెను.

**యోనా 3 . 1 . 6 - 10.**

1. అంతట యెహోవా వాక్కు రెండవ మారు యోనాకు ప్రత్యక్షమై సెలవిచ్చెనదేమనగా.
2. నీవు లేచి నీనెవె మహాపురమునకు పోయి నేను నీకు తెలియజేయు సమాచారము దానికి ప్రకటన చేయుము.
3. కాబట్టి యోనా లేచి యెహోవా సెలవిచ్చిన ఆజ్ఞ ప్రకారము నీనెవె పట్టణమునకు పోయెను. నీనెవె పట్టణము దేవుని దృష్టికి గొప్పదై మూడు దినముల ప్రయాణమంత పరిమాణము గల పట్టణము.
4. యోనా ఆ పట్టణములో ఒక దిన ప్రయాణమంత దూరము సంచరించుచు - ఇక నలువది దినములకు నీనెవె పట్టణము నాశనమగునని ప్రకటనచేయగా.
5. నీనెవె పట్టణపు వారు దేవుని యందు విశ్వాసముంచి ఉపవాస దినము చాటించి, ఘనులేమి అల్పులేమి అందరును గోనెపట్ట కట్టుకొనిరి.
6. ఆ సంగతి నీనెవె రాజునకు వినబడినప్పుడు అతడును తన సింహాసనము మీద నుండి దిగి, తన రాజ వస్త్రములు తీసివేసి గోనె పట్ట కట్టుకొని బూడిదెలో కూర్చుండెను.
10. ఈ నీనెవె వారు తమ చెడు నడతలను మానుకొనగా వారు చేయుచున్న క్రియలను దేవుడు చూచి పశ్చాత్తాప్తుడై వారికి చేయుదునని తాను మాట ఇచ్చిన కీడు చేయక మానెను.

**యోనా 4 : 1-11**

1. యోనా దీని చూచి బహు చింతా క్రాంతుడై కోపగించుకొని - యెహూవా, నేను నా
2. దేశమందుండగా ఇట్లు జరుగునని నేననుకొంటిని గదా ! అందు వలననే నీవు కటాక్షమును జాలియును బహు శాంతమును అత్యంత కృపము గల దేవుడవై యుండి పశ్చాత్తాప పడి కీడు చేయక మానుదువని నేను తెలిసికొని దానికి ముందు గానే తర్షీషునకు పారిపోతిని.
3. నేనిక బ్రదుకుట కంటే చచ్చుట మేలు, యెహూవా, నన్నిక బ్రదుకనియ్యక చంపుమని యోహూవాకు మనవి చేసెను.
4. అందుకు యెహూవా - నీవు కోపించుట న్యాయమా ! అని యడిగెను.
5. అప్పుడు యెనా ఆ పట్టణములో నుండి పోయి దాని తూర్పు తట్టున బసచేసి అచ్చట పందిలి యెకటి వేసికొని పట్టణమునకు ఏమి సంభవించునో చూచెదనని ఆ నీడను కూర్చుని యుండగా.
6. దేవుడైన యోహూవా సొర చెట్టొకటి ఏర్పరచి అతనికి కలిగిన శ్రమ పోగొట్టుటకై అది పెరిగి యోనా తలకు పైగా నీడ ఇచ్చునట్లు చేసెను. ఆ సొర చెట్టును చూచి యోనా బహు సంతోషించెను.
7. మరుసటి ఉదయమందు దేవుడు ఒక పురుగును ఏర్పరచగా అది ఆ చెట్టును తొలిచినందున చెట్టు వాడి పోయెను.
8. మరియు ఎండ కాయగా దేవుడు వేడిమి గల తూర్పు గాలిని రప్పించెను మోనా తలకు ఎండదెబ్బ తగలగా అతడు సొమ్మసిలి - బ్రదుకుట కంటె చచ్చుట నాకు మేలనుకొనెను.
9. అప్పుడు దేవుడు ఈ సొరచెట్టును గురించి నీవు కోపించుట న్యాయమా ! అని యోనాను అడుగగా యోనా ప్రాణము పోవునంతగా కోపించుట న్యాయమే అనెను.
10. అందుకు యోహూవా - నీవు కష్టపడకుండను పెంచకుండను ఒక రాత్రిలోనే పుట్టి పెరిగి ఒక రాత్రిలోగానే వాడిపోయిన ఈ సొరచెట్టు విషయములో నీవు విచారపడు చున్నావే.
11. అయితే నూట ఇరువది వేల కంటె ఎక్కువై కుడి యెడమల ఎరుగని జనమును బహు పశువులును గల నీనెవె మహాపురము విషయములో నేను విచారపడవద్దా, అని యోనాతో సెలవిచ్చెను.

## 82. దేవుని పిలుపు (యిర్మీయాకు దేవుని పిలుపు)
## (యిర్మీయా 1 : 4-10 మరియు యోనా 1-4)
## ధ్యానాంశవు - ప్రశ్నావళి

**పరిచయం** :(INTRODUCTION) :- దేవుని యొక్క పిలుపును గ్రహించడం, లేక అంగీకరించడము కష్టము. మన శక్తికి మించిన పనులు చేయమని ప్రభువు అడుగుతాడు. దేవుని ప్రణాళికలు మన పట్ల అసాధ్యములుగా కనబడతాయనేది వాస్తవము. అయితే దేవునికి అసాధ్యమైనది ఏదియు లేదు. మనము బలహీనులము భయపడేవారమైనప్పటికిని దేవుని యొక్క గొప్పతనము ఎంతో విస్మయమైనది. దేవుడు మనలను తన మహిమార్ధమై వాడుకొనగల సమర్ధుడు. ఎందుకనగా పనిచేయువాడు ఆయనే.
చిన్నవాడైన యిర్మీయా ప్రభువు పని కొరకు పిలువబడ్డాడు. అది ఆయన సామర్థ్యము కంటే మించినది అనుకొన్నాడు. అయితే యిర్మీయా దేవుని పనికొరకై సృజింపబడి పిలువబడ్డాడు మరియు దేవుడు యిర్మీయాకు అంతము వరకు నడిపించి వాడుకొన్నాడు. యోనాను కూడా దేవుడు తన ప్రవక్తగా పిలిచాడు. అయితే యోనా దానిని తిరస్కరించాడు, దేవుడు చెప్పిన దానికి బదులుగా వేరొక మార్గమునకు వెళ్లడానికి ప్రయత్నించాడు. యిర్మీయాను మరియు యోనాను ఇద్దరిని పిలిచి వారికి వాగ్ధానాలను ఇచ్చి వారిని దేవుని వాక్యము ప్రకటించడానికి వాడుకొన్నాడు.

**గురి, ఆశయాలు** :(GOALS)

**జ్ఞానము** :(KNOWLEDGE)

అసాధ్యమనుకొన్నవి కూడా సాధ్యము చేయడములో దేవుడు మన పట్ల కొన్ని ప్రణాళికలు కలిగి యున్నాడని గ్రహించుట.

దేవుని సముఖమునకు మనము మరుగైయుండలేమని గ్రహించుట.

**తీరు, విధము** : (ATTITUDE)

దేవుని మీద ఆయన నమ్మకత్వముపై విశ్వాసముంచాలి. ఊహించిన దానికంటే విస్తారంగా ఆయన మనలను తన పని కొరకు వాడుకొనగలడు.

విధేయులైన సేవకుల వలె ఇష్టముగా ఉండుట.

**కార్యాలు** : (ACTIONS)

మన జీవితములో దేవుని నడిపింపు కొరకు సహనముతో వెదకుట

ఏ విధమైన ప్రశ్నలు వేయకుండా దేవుని పిలుపుకు లోబడాలి.

**జ్ఞాపకముంచుకొనవలసిన వాక్య బాగాలు** :-

నిర్గమ 4 : 11-12 "యెహోవా - మానవునకు నోరిచ్చిన వాడెవడు ?
మూగ వానినే గాని చెవిటి వానినే గాని గ్రుడ్డి వానినే గాని పుట్టించిన వాడెవడు ? యెహోవానైన నేనే గదా ! కాబట్టి వెళ్లుము, నేను నీ నోటికి తోడై యుండి నీవు ఏమి పలుకవలసినది నీకు బోధించెదనని అతనితో చెప్పెను".

**ధ్యానము కొరకైన లేఖన బాగాలు** :
నిర్గమ 4 : 1-12, 1 సమూ 16 : 7-13, యెషయా 6 : 8, మత్తయి 28 : 19-20,
మార్కు 16 : 15-16, యోహాను 1 : 35-51, లూకా 10 : 1-11, 17 -21 అపో॥కా 26 : 12-18

**పాఠము నందలి ప్రశ్నలు** :

1. యిర్మియా యొక్క పిలుపు గురించిన భావమేమిటి ?
   (యిర్మియా 1 : 4-10)
2. తల్లి గర్భమున రూపింపబడక మునుపే దేవుడు యిర్మియా పట్ల సంకల్పాన్ని కలిగి యుండడము ముఖ్యమైనది. ఎందువలన ?
   (యిర్మి 1 : 5)
3. యిర్మియా తన వయస్సును బట్టి సామర్థ్యమును బట్టి ఎలా స్పందించాడు ?
   (యిర్మి 1 : 6)
4. యిర్మియా సామర్థ్యము పట్ల తను కలిగియున్న భయాలలో దేవుని యొక్క ప్రభావము ఏమిటి ?
   (యిర్మియా 1 : 7)
5. నేను నీ నోట నామాటలు ఉంచియున్నాను అని ప్రభువు చెప్పిన మాట యొక్క వ్యత్యాసము ఏమిటి?
   (యిర్మియా 1 : 9)
6. "దేవుని వాక్యము ఎన్నుకొనెను" అనే దాని యొక్క అర్థమేమిటి ?
   (యిర్మియా 1 : 5, 10 )
7. యోనా పిలుపులోని ఆంతర్యమేమిటి ?
   (యోనా 1 : 1-3)
8. దేవుని పిలుపు నుండి ఎలాగు యోనా వేరే మార్గమునకు పోవాలనుకొన్నాడు ?
   (యోనా 1 : 3, 5, 12)
9. ఈ పాఠములో ఎలాగు దేవుని కృప మరియు కరుణ ప్రకాశించుచున్నది ?
   (యోనా 1 : 2,4, 17, 2 : 10, 3 : 1, 10 , 4 : 6,8
10. ఓడ నావికుని స్పందన ఎలాగు ఉంది ? మరియు నీనివే పట్టణపు వారి స్పందన ఎలాగు ఉన్నది?
    (యోనా 1 : 15-16, 3 : 5-6)
11. ఎందుకు ఓడ నావికుడు మరియు నీనెవె వారు మారు మనస్సు పొంది దేవుని ఆరాదించిరి ?
    (యోనా 1 : 15-16, 3 : 5-6)
12. నీనెవే వారు పశ్చాత్తాప పడడము చూచి దేవుడు ఎలా ప్రతి స్పందించాడు ?
    (యోనా 3 : 10)
13. యోనా అతని తీరు వలన ప్రమాదాన్ని ఎదుర్కొన్నాడు ?
    (యోనా 4 : 1-4, 8-10)
14. యోనా కొరకు దేవుడు ఎందుకు సొరచెట్టును మొలిపించాడు ?
    (యోనా 4 : 6)
15. నీనెవే వారి పట్ల దేవుడు తన కరుణను చూపడము యోనా చూసి దేవుని యొక్క గుణాన్ని ఎలా వర్ణించాడు ?
    (యోనా 4 : 2)
16. ఈ కథ ఎలాగు క్రీస్తుకు సంబందాన్ని సూచిస్తుంది ?
    (మత్తయి 12 : 29-41)

**చర్చనీయాంశాలు** :

1. దేవుని పిలుపు ఏమిటి దానిని నీవు ఎలా గుర్తించావు ?
   (యిర్మియా 1 : 4, యోనా 1 : 2)
2. నీవు నీ జీవితములో దేవుని యొక్క పిలుపు అనుభవము కలిగియున్నావా ?
   (రోమా 10 : 13-15)
3. మన కొరకు దేవుని పిలుపు గురించి ఎందుకు నీవు సమాధానాన్ని కలిగియున్నావు ?
   (యిర్మియా 1: 5, 8)
4. ఏ రకమైన వారిని దేవుడు వాడుకొంటాడు ? ఇది మనకు ఎలాగు ప్రోత్సాహకరము ?
   (యిర్మియా 1 : 6-7)
5. మన సమస్యల వైపు, బలహీనతల వైపు చూచినపుడు మన విశ్వాసము యొక్క ఆధారము ఏమిటి ?
   (యిర్మియా 1 : 6-7)
6. సులువైన వాటి కొరకు దేవుడు మనలను పిలిచాడా ?
   (యిర్మి 1 : 1-2)
7. దేవుని నుండి మనము పారిపోగలమా ? ఎందుకు పోలేము ? ఎందుకు పోకూడదు ?
   (యోనా 1 : 3)
8. తన చిత్త ప్రకారంగా దేవుని గుణము ఎలాగు ఉంటుంది ?
   (యోనా 3 : 1)
9. ప్రభువు నీకు రెండవ అవకాశాన్ని ఇచ్చాడా ?
10. నమ్మకమైన బోదకులుగా వున్నప్పుడు దేవుడు ఎలాగు మనలను వాడుకొంటాడు ?
   (యోనా 3 : 4-5)
11. నీవు నీ జీవిములో దేవుని యొక్క కరుణను చూశావా ?
12. యేసుక్రీస్తు ద్వారా మానవ జాతి పట్ల దేవుడు ఎలాగు తన కరుణను చూపుచున్నాడు ?
   (రోమా 5 :8)
13. ఈ సొరచెట్టు సంఘటన మనము పరిచర్యలో తప్పటడుగు వేయుచున్నట్లయితే ఎలాగు మనలను ప్రోత్సహిస్తుంది.
   (యోనా 4 :6)

## 83. సువార్త కొరకు శ్రమ పడుట

## అ.కా 27 : 27-44 ; 28 : 1-10

**అపొస్తలుల కార్యములు 27**

27. పదునాలుగవ రాత్రి వచ్చినప్పుడు మేము అద్రియ సముద్రములో ఇటు అటు కొట్టుకొని పోవు చుండగా అర్ధరాత్రి వేళ ఓడవారు ఏదో యొక దేశము దగ్గర పడుచున్నదని యూహించి

28. బుడుదు వేసి చూచి యిరువది బారల లోతని తెలిసికొనిరి. ఇంకను కొంత దూరము వెళ్లిన తరువాత, మరల బుడుదువేసి చూచి పదునైదు బారల లోతని తెలిసికొనిరి.

29. అప్పుడు రాతి తిప్పలు గల చోట్ల పడుదుయేమో అని భయపడి వారు ఓడ అమరములో నుండి నాలుగు లంగరులు వేసి యెప్పుడు తెల్లవారునా అని కాచుకుని యుండిరి.

30. అయితే ఓడవాడు ఓడ విడిచి పారిపోవలెనని చూచి, తాము అనివిలో నుండి లంగరులు వేయబోవునట్లుగా సముద్రములో పడవ దింపివేసిరి.

31. అందుకు పౌలు - వీరు ఓడలో ఉంటేనే గాని మీరు తప్పించుకొన లేరని శతాధిపతిలోను సైనికులతోను చెప్పను.

32. వెంటనే సైనికులు పరువ త్రాళ్ళు కోసి దాని పట్టుకొని పోనిచ్చిరి.

33. తెల్లవారు చుండగా పౌలు పదునాలుగు దినముల నుండి మీరేమియు పుచ్చుకొనక ఉపవాసముతో కనిపెట్టుకొని యున్నారు గనుక ఆహారము పుచ్చుకొనుడని మిమ్మును వేడుకొనుచున్నాను !

34. ఇది మీ ప్రాణ రక్షణకు సహాయమగును. మీలో ఎవని తల నుండియు ఒక వెంట్రుకయైనను నశింపదని చెప్పుచు ఆహారము పుచ్చుకొనుడని అందరిని బతిమాలెను.

35. ఈ మాటలు చెప్పి యొక రొట్టె పట్టుకొని అందరి యెదుట దేవునికి కృతజ్ఞతలూ స్తుతులు చెల్లించి దాని విరిచి తిన సాగెను.

36. అప్పుడందరు ధైర్యము తెచ్చుకొని ఆహారము పుచ్చుకొనిరి.

37. ఓడలో వున్న మేమందరము రెండు వందల డెబ్బది ఆరుగురము.

38. వారు తిని తృప్తి పొందిన తరువాత గోధుమలను సముద్రములో పారబోసి ఓడ తేలికచేసిరి.

39. ఉదయమైనప్పుడు అది ఏ దేశమో వారు గుర్తు పట్టలేదు గాని దరిగల యొక సముద్రపు పాయను చూచి, సాధ్యమైన యెడల అందులోనికి ఓడను త్రోయవలెనని ఆలోచించిరి.

40. గనుక లంగరుల త్రాళ్ళుకోసి వాటిని సముద్రములో విడిచిపెట్టి చుక్కానుల కట్టు విప్పి ముందటి తెరచాప గాలికెత్తి సరిగా దరికి నడిపించిరి గాని

41. రెండు ప్రవాహములు కలిసిన స్థలమందు చిక్కుకుని ఓడను మెట్టపట్టించిరి. అందువలన అనివి కూరుకొనిపోయి కదలక యుండెను. అమరము ఆ దెబ్బకు బద్దలై పోసాగెను.

42. ఖైదీలలో ఎవడును ఈదుకొని పారి పోకుండునట్లు వారిని చంపవలెనని సైనికులకు ఆలోచన పుట్టెను గాని

43. శతాధిపతి పౌలును రక్షింపనుద్దేశించి వారి ఆలోచన కొనసాగనియ్యక మొదట ఈదగలవారు సముద్రములో దుమికి దరికి పోవలెననియు

44. కడమ వారిలో కొందరు పలక మీదను, కొందరు ఓడ చెక్కల మీదను, పోవలెననియు ఆజ్ఞాపించెను. ఈలాగు అందరు తప్పించుకొని దరిచేరిరి.

**అపొస్తలుల కార్యములు : 28 , 1 : 10**

1. మేము తప్పించుకొనిన తరువాత ఆ ద్వీపము మెలితే అని తెలిసికొంటిమి.
2. అనాగరికులగు ఆ ద్వీపవాసులు మాకు చేసిన ఉపచార మింతంతకాదు ఎలాగనగా, అప్పుడు వర్షము కురియుచు చలిగా వున్నందున వారు నిప్పు రాజబెట్టి మమ్మును అందరిని చేర్చుకొనిరి.
3. అప్పుడు పౌలు మోపెడు పుల్లలేరి నిప్పుల మీద వేయగా ఒక సర్పము కాకకు బయటికి వచ్చి అతని చెయ్యి పట్టెను.
4. ఆ ద్వీప వాసులు ఆ జంతువతని చేతిని వ్రేలాడుట చూచినప్పుడు - నిశ్చయముగా ఈ మనుష్యుడు నరహంతకుడు ; ఇతడు సముద్రము నుండి తప్పించుకొనినను న్యాయమాతనిని బ్రదుకనియ్యదని తమలో తాము చెప్పుకొనిరి.
5. అతడైతే ఆ విష జంతువును అగ్నిలో జాడించివేసి, యే హానియు పొందలేదు.
6. వారతని శరీరము వాచునో లేక అతడు అకస్మాత్తుగా పడి చచ్చునో అని కనిపెట్టుచుండిరి. చాల సేపు కనిపెట్టు చుండిన తరువాత అతనికి ఏ హానియు కలుగకుండుట చూచి ఆ అభిప్రాయము మాని - ఇతడొక దేవత అని చెప్ప సాగిరి.
7. పొప్లి అను ఒకడు ఆ ద్వీపములో ముఖ్యుడు. అతనికి ఆ ప్రాంతములలో భూములుండెను. అతడు మమ్మును చేర్చుకొని మూడు దినములు స్నేహభావముతో ఆతిధ్యమిచ్చెను.
8. అప్పుడు పొప్లి యొక్క తండ్రి జ్వరము చేతను రక్తభేది చేతను బాధపడుచు. పండుకొని యెండెను. పౌలు అతని యొద్దకు వెళ్ళి ప్రార్ధన చేసి అతని మీద చేతులుంచి స్వస్థపరచెను.
9. ఇది చూచి ఆ ద్వీపములో వున్న కడమ రోగులు కూడ వచ్చి స్వస్థత పొందిరి.
10. మరియు వారు అనేక సత్కారములతో మమ్మును మర్యాద చేసి, మేము ఓడ ఎక్కి వెళ్ళినప్పుడు మాకు కావలసిన వస్తువులు తెచ్చి ఓడలో ఉంచిరి.

## 83. సువార్త కొరకు శ్రమ పడుట
## (పౌలు - ఓడ బ్రద్దలుగుట)
## అపో ॥ కా 27 : 27-28 : 10)
## ధ్యానాంశవు - ప్రశ్నావలి

**పరిచయం** :(INTRODUCTION) :- ఈ పాఠ్యభాగములో ఓడలో పౌలు ఖైదీగా వున్నాడు రెండు వారాలు అతి భయంకరమైన తుఫాను మధ్య ఓడలో వున్నాడు. కైసరు యెద్ద నిలబెట్టుటకు రోమాకు తీసుకొని పోబడుచున్నాడు. సువార్త కొరకు శ్రమ పడడమంటే పౌలుకు బాగుగా తెలియును. 2 కొరింధీ 11 : 24-26 ఇలాగు చెప్పుచున్నది. యూదుల చేత అయిదు మారులు ఒకటి తక్కు నలుబది దెబ్బలు తింటిని. ముమ్మారు బెత్తములతో కొట్టబడితిని, ఒకసారి రాళ్లతో కొట్టబడితిని. ముమ్మారు ఓడ పగిలి శ్రమ పడితి, ఒక రాత్రింబగళ్ళు సముద్రములో గడిపితిని. అనేక పర్యాయములు ప్రయాణములలోను, నదులవలనైన ఆపదలోను, దొంగల వలెనైన ఆపదలలోను, నా స్వజనులవలైన ఆపదలలోను, అన్యజనుల వలనైన ఆపదలలోను, అరణ్యములో ఆపదలలోను, సముద్రములో ఆపదలలోను, కపట సహోదరుల వలనైన ఆపదలలోను ఉంటిని.పౌలుకు పరిచర్యలో వున్న భారమును, సాతాను శోధనను మరియు ప్రజల యొక్క హింసను ఎరిగిన వాడు. అన్నియును తనకు అనుకూలముగా పంచుకొన్నాడు. యోహాను 16 : 33. నాయందు మీకు సమాధానము కలుగునట్లు ఈ మాటలు మీతో చెప్పుచున్నాను. లోకములో మీకు శ్రమ కలుగును. అయినను ధైర్యము తెచ్చుకొనుడి, నేను లోకమును జయించియున్నాననెను. పరలోకములో పొందబోయె బహుమానము కొరకు ఈ లోకములోని శ్రమలను సహించుచు యేసు వైపు చూచుచు ముందుకు కొనసాగవలయును.

**గురి, ఆశయాలు :** (GOALS)

**జ్ఞానము :** (KNOWLEDGE)

యేసు బాధలను అర్థము చేసుకొంటాడని జ్ఞాపకముంచుకొనుట.

కొన్ని సార్లు తన మహిమార్థమై శ్రమలను మనకు అనుమతినిస్తాడని గ్రహించుట

శోధనలో, శ్రమలలో విశ్వాసముతో ప్రభువు మీద ఆధారపడడము వలన పరలోకమును పొందగలమని గుర్తించుట.

**తీరు, విధము** : (ATTITUDE)

బలము పొందు నిమిత్తము ప్రతి దినము యేసు నందు విశ్వాసముంచుట.

అశాశ్వితమైన ఈ లోక సంబంధమైన వాటి మీద కాక శాశ్వితమైన పరలోక సత్యమందు ఆనందించుట

**కార్యాలు** : (ACTIONS)

మనము జరిగించిన ప్రతి దానిని బట్టి అంతిమంగా ప్రభువు యెదుట తీర్పు పొందుదుమని యెరిగి జాగ్రత్తగా నడుచుకొనుట.

**జ్ఞాపకముంచుకొనవలసిన వాక్య బాగం :**

1 పేతురు 4 : 16 "ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాదననుభవించిన యెడల అతడు సిగ్గు పడక ఆ పేరును బట్టియే దేవుని మహిమ పరచవలెను".

**ధ్యానము కొరకైన వాక్య బాగాలు :**

మత్తయి 5 : 10-12, యోహాను 15 : 18-20, 16 : 33, అపో॥కా 14 : 21-22
రోమా 8 : 35 - 39, 1 కొరింటీ 4 : 11-13, 2 కొరింటీ 4 : 7-12, 11 : 24-33, 2 తిమోతి 3 : 12, 1 పేతురు 4 : 12-14, 16 యాకోబు 1 : 2-3, ప్రక 6 : 9-11.

**పాఠము నందలి ప్రశ్నలు :**

1. ఖైధీగా మరియు శ్రమనొందుచున్న వానిగా ఓడలో వున్నప్పుడు సంభవించిన తుఫానును పౌలు ఎదుర్కొన్న వైఖరి ఏమిటి ?
   (అపో॥కా 27 : 31, 33-35, 28 : 5,8)
2. పౌలు ఎదుర్కొన్న భయాలు ఏమిటి ?
3. ఖైదీగా ఓడ బ్రద్దలవడము మరియు సర్పము కాటువేయడము వంటి పరిస్థితుల గుండా పౌలు ఎందుకు వెళ్ళాడు ?
4. ఎన్ని రకాలైన పరిస్థితులను పౌలు స్వాధీనమందుచుకొన్నాడు ?
5. పాఠములో వున్న కొన్ని భాద్యతలు ఏమిటి ?
6. పౌలు ఎలాగు దేవునిపై నమ్మకమును ఉంచాడు ?
   (అపో॥కా 27 : 35)
7. ఈ పాఠములో ప్రభువు తన్నుతాను కనబడుచుకొన్నాడు ?
   ( అపో॥కా 27 : 23-25)
8. ఈ రకాలైన శోధనలలో ప్రతి ఒక్కరిని ప్రభువు ఎలాగు సంరక్షించును ?
   (అపో॥కా 28 : 1, 5)
9. పౌలు ద్వీపములో ఇబ్బందికరమైన పరిస్థితులలో వున్నప్పటికి ఆ పరిస్థితులను పరిచర్యకు అనుకూలంగా ఎలా వాడుకొన్నాడు ?
   (అపో॥కా 28 : 8-9)

**చర్చనీయాంశాలు :**

1. నీ జీవితములో ఎదుర్కొనుచున్న పరిస్థితులు ఏమిటి ? సువార్త కొరకు నీవు ఎదుర్కొనే కష్టాలు ఏమిటి ?
2. విశ్వాసులు కఠినమైన మరియు బాధాకరమైన పరిస్థితులను వారికి వారే ఎందుకు సహించవలెను?
3. కష్టమైన పరిస్థితులలో మనమున్నప్పుడు మన బాధ్యతలు ఏమిటి ?
4. శోధనల మధ్యలో ఎందుకు మనము నమ్మకముగా ఉండాలి ?

   (అపో॥కా 27 : 27-29)
5. కష్టాల మరియు శోధనల మధ్యలో వున్నప్పుడు ఎలాగు మనము దేవునికి కృతజ్ఞత చెల్లించవలెను?

   (అపో॥కా 27 : 35)
6. కష్టమైన బాధాకరమైన పరిస్థితులు ఎదుర్కొనుచున్నపుడు నీవు ఏ విధంగా ఇతరులకు మాదిరిగా ఉండగలవు?
7. మన జీవితాలలో ఏ విధంగా దేవుని సంరక్షణను మరియు సహాయమును చూడగలము ?
8. దేవుడు రక్షణ మరియు దుర్గముగా వున్నాడనే ప్రోత్సాహాన్ని ఎలాగు తెలుసుకొనగలము ?
9. ఇబ్బందికర పరిస్థితులలో కూడా ప్రజలకు పరిచారకుడిగా ఎలా ఉండగలవు ?

   (అపో॥కా 28 : 8-9)

## 84. మిళిత సంస్కృతి సేవలు
## అ.కా. 10 : 1-8, 17-48

**అపొస్తలుల కార్యములు 10**

1. ఇటలీ పటాలమనబడిన పటాలములో శతాధిపతియైన కొర్నేలీ అను భక్తి పరుడొకడు కైసరయలో వుండెను.
2. అతడు తన ఇంటి వారందరితో కూడా దేవుని యందు భయభక్తులు గలవాడైయుండి, ప్రజలకు బహు ధర్మయు చేయుచు ఎల్లప్పుడును దేవునికి ప్రార్థన చేయువాడు.
3. పగలు ఇంచుమించు మూడు గంటల వేళ దేవుని దూత అతని యొద్దకు వచ్చి - కొర్నేలి అని పిలుచుట దర్శనమందు తేటగా అతనికి కనబడెను.
4. అతడు దూత వైపు తేరి చూచి భయపడి - ప్రభువా, ఏమని యేసుని అడిగెను. అందుకు దూత - నీ ప్రార్థనలును నీ ధర్మ కార్యములును దేవుని సన్నిధికి జ్ఞాపకార్థముగా చేరినవి.
5. ఇప్పుడు నీవు యుప్పేకు మనుష్యులను పంపి పేతురు అను మారు పేరు గల సీయోనును పిలిపించుము ;
6. అతడు సముద్రపు దరినున్న సీమోనను ఒక చర్మకారుని ఇంట దిగియున్నాడని అతనితో చెప్పెను.
7. అతనితో మాటలాడిన దూత వెళ్ళిన పిమ్మట అతడు తన యింటి పని వారిలో ఇద్దరిని, తన యొద్ద ఎల్లప్పుడు కనిపెట్టుకొని యుండు వారిలో భక్తి పరుడగు ఒక సైనికుని పిలిచి ;
8. వారికి ఈ సంగతులన్నియు వివరించి వారిని యుప్పేకు పంపెను.
17. పేతురు తనకు కలిగిన దర్శనమయ్యె యుండునో అని తనలో తనకు ఎటుతోచక యుండగా, కొర్నేలి పంపిన మనుష్యులు సీమోను ఇల్లు ఏదని విచారించి తెలిసికొని, వాకిట నిలిచి యింటి వారిని పిలిచి.
18. పేతురు అను మారు పేరు గల సీమోను ఇక్కడ దిగియున్నాడా ? అని అడిగిరి.
19. పేతురు ఆ దర్శనమును గూర్చి, యోచించుచుండగా ఆత్మ ఇదిగో - ముగ్గురు మనుష్యులు నిన్ను వెదకు చున్నారు.
20. నీవు లేచి క్రిందికి దిగి, సందేహింపక వారితో కూడా వెళ్ళుము ; నేను వారిని పంపియున్నానని అతనితో చెప్పను.
21. పేతురు ఆ మనుష్యుల యెద్దకు దిగి వచ్చి - ఇదిగో మీరు వెదకువాడను నేనే మీరు వచ్చిన కారణమేమని అడిగెను.
22. అందుకు వారు - నీతి మంతుడును, దేవునికి భయపడు వాడును - యూద జనులందరి వలన మంచి పేరు పొందిన వాడునైన శతాధి పతియగు కొర్నేలియను ఒక మనుష్యుడున్నాడు ; అతడు నిన్ను తన ఇంటికి పిలువ నంపించి నీవు చెప్పు మాటలు వినవలెనని పరిశుద్ధ దూత వలన భోదింపబడినని చెప్పిరి ; అప్పుడు అతడు వారిని లోపలికి పిలిచి ఆతిధ్యమిచ్చెను.
23. మారునాడు అతడు లేచి, వారితో కూడా బయలు దేరెను ; యుప్పేవారైన కొందరు సహోదరులును వారితో కూడా వెళ్ళిరి.
24. మరునాడు వారు కైసరములో ప్రవేశించిరి. అప్పుడు కొర్నేలి తన బంధువులను ముఖ్య స్నేహితులను పలిపించి వారి కొరకు కనిపెట్టుకొని యుండెను.

25. పేతురు లోపలికి రాగా కొర్నేలి అతనిని ఎదుర్కొని అతని పాదముల మీద పడి నమస్కారము చేసెను.

26. అందుకు పేతురు - నీవు లేచి నిలువుము, నేను కూడా నరుడనే అని చెప్పి అతనిని లేవనెత్తి.

27. అతనితో మాటలాడుచు లోపలికి వచ్చి, అనేకులు కూడియుండుట చూచెను.

28. అప్పుడతడు - అన్యజాతి వానితో సహవాసము చేయుటయైనను, అట్టి వానిని ముట్టుకొనుటయైనను యూదునికి ధర్మముకాదని మీకు తెలియును అయితే ఏ మనుష్యుడును నిషేధింప దగినవాడనియైనను అపవిత్రుడనియైనని చెప్పకూడదని దేవుడు నాకు చూపించియున్నాడు.

29, కాబట్టి నన్ను పిలిచినప్పుడు అడ్డమేమియు చెప్పక వచ్చితిని గనుక, ఎందు నిమిత్తము న్ను పిలువ నంపితిరో దానిని గూర్చి అడుగుచున్నానని వారితో చెప్పెను.

30. అందుకు కొర్నేలి - నాలుగు దినములు క్రిందట పగలు మూడు గంటలు మొదలుకొని ఈ వేళ వరకు నేను ఇంట ప్రార్థన చేయుచుండగా ప్రకాశమానమైన వస్త్రములు ధరించిన వాడొకడు నా యెదుట నిలిచి,

31. కొర్నేలి నీ ప్రార్థన వినబడెను ; నీ ధర్మకార్యములు దేవుని సముఖమందు జ్ఞాపకముంచబడి, యున్నవి గనుక నీవు యుప్పేకు వర్తమానము పంపి,

32. పేతురు అను మారు పేరు గల సీమోనును పిలిపించుము ; అతడు సముద్రపు దరినున్న చర్మకారుడైన సీమోను ఇంట దిగియున్నాడని నాతో చెప్పెను.

33. వెంటనే నిన్ను పిలిపించితిని ; నీవు వచ్చినది మంచిది ప్రభువు నీకు ఆజ్ఞాపించినవన్నియు వినుటకై యిప్పుడు మేమందరము దేవుని యెదుట ఇక్కడ కూడియున్నామని చెప్పెను. అందుకు పేతురు నోరు తెరచి ఇట్లనెను.

34. దేవుడు పక్షపాతి కాడని నిజముగా గ్రహించి యున్నాను.

35. ప్రతి జనములోను ఆయనకు భయపడి నీతిగా నడుచుకొనువానిని ఆయన అంగీకరించును.

36. యేసుక్రీస్తు అందరికి ప్రభువు. ఆయన ద్వారా దేవుడు సమాధానకరమైన సువార్తను మీరెరుగుదురు,

37. యోహాను బాప్తీస్మము ప్రకటించిన తరువాత గలిలయ మొదలుకొని యూదయ యందంతట ప్రసిద్ధమైన సంగతి మీకు తెలియును.

38. అదేదనగా దేవుడు నజరేయుడైన యేసును పరిశుద్ధాత్మతోను శక్తితోను అభిషేకించెనను నదియే దేవుడాయనకు తోడైయుండెను గనుక ఆయన మేలు చేయుచు, అపవాది చేత పీడింపబడిన వారినందరిని స్వస్థపరచుచు సంచరించుచుండెను.

39. ఆయన యూదుల దేశమందును యెరూషలేము నందును చేసిన వాటి కన్నిటికిని మేము సాక్షులము, ఆయనను వారు మ్రానున వ్రేలాడదీసి చంపిరి.

40. దేవుడాయనను మూడవ దినమున లేపి,

41. ప్రజలందరికి కాక దేవుని చేత ముందుగా ఏర్పరచబడిన సాక్షులకే, అనగా ఆయన మృతులలో నుండి లేచిన తరువాత ఆయనతో కూడ అన్నపానములు పుచ్చుకొనిన మాకే ఆయన ప్రత్యక్షముగా కనబడునట్లు అనుగ్రహించెను.

42. ఇదియుగాక దేవుడు సజీవులకును మృతులకును న్యాయాధిపతినిగా నియమించిన వాడు ఈయనే అని ప్రజలకు ప్రకటించి ధృడసాక్ష్యమియ్యవలెనని మాకు ఆజ్ఞాపించెను.

43. ఆయనయందు విశ్వాసముంచువాడెవడో వాడు ఆయన నామము మూలముగా పాపక్షమాపణ పొందుననని ప్రవక్తలందరు ఆయనను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నారనెను.

44. పేతురు ఈ మాటలు ఇంక చెప్పుచుండగా అతని బోధ విన్నవారందరి మీదికి పరిశుద్ధాత్మ దిగెను.

45. సున్నతి పొందిన వారిలో పేతురుతో కూడా వచ్చిన విశ్వాసులందరు, పరిశుద్ధాత్మ వరము అన్యజనుల మీద సయితము కుమ్మరింపబడుట చూచి విభ్రాంతి నొందిరి, ఏలయనగా వారు భాషలతో మాటలాడుచు దేవుని ఘనపరచుచుండగా వినిరి,

46. అందుకు పేతరు - మనవలె పరిశుద్ధాత్మను పొందిన వీరు బాప్తీస్మము పొందకుండ ఎవడైనను నీళ్లకు ఆటంకము చేయగలడా అని చెప్పి

48. యేసు క్రీస్తు నామమందు వారు బాప్తీస్మము పొందవలెనని ఆజ్ఞాపించెను. తరువాత కొన్ని దినములు తమ యొద్ద ఉండుమని వారతని వేడుకొనిరి.

## 84. మిళిత సంస్కృతి సేవలు (కొర్నేలి నమ్మకము)
## (అపో॥కా 10 : 1-8, 17 - 48)
## ధ్యానాంశము - ప్రశ్నావళి

**పరిచయం :** (INTRODUCTION) : మన సంస్కృతి లేక స్థానిక సంఘాలలో వున్న వారికి సువార్త సందేశము అందించడము అనుకూలంగా వుంటుంది. అయితే దేవుని హృదయ వాంఛేమనగా అందరికి సువార్త అందించబడవలెననుది అనగా ప్రతి దేశము, ప్రతిజాతి మరియు వివిధ భాషలు మాట్లాడు వారందరు యేసును ప్రభువుగా ఒప్పుకొనవలెనునది. దేవుని హృదయ వాంఛ తీర్చడములో భాగంగా అన్ని సంస్కృతులకు చెందిన వారికి సువార్త అందవలెను. అట్టి వారందరిని ప్రభువు యెద్దకు తెచ్చుటకు మనము ఒక వంతెనగా ఉండవలెను.

పేతురు మరియు కొర్నేలి వేరు వేరు సంస్కృతికి చెందినవారు. కొర్నేలి రోమీయుడు మరియు ఒక శతాధిపతి, పేతురు చేపలు పట్టువారు కపెర్నహూమునకు చెందిన యూదుడు. యూదులు రోమీయులు ఇండ్లకు వెళ్లరు. ఇది పేతురుకు మిళిత సంస్కృతి సేవ, యూదుడు కొర్నేలితో సువార్తను పంచుకొనెను అనగా ఒక రోమీయునికి, కొర్నేలి అధికారము గలవాడైనప్పటికి పేతురును విధేయతో అడిగాడు, ఆ చేపలు పట్టువాడు అధికారి ఇంటికి వచ్చి అతనికి దేవుని వాక్యమును భోదించెను.

**గురి, ఆశయాలు** : (GOALS)

**జ్ఞానము** : (KNOWLEDGE)

ప్రతి వారి పట్ల దేవుడు కోరిక కలిగియున్నాడు వారందరు పరలోకము సింహాసనము యెదుట నిలబడాలని

సర్వలోకముతో సంబంధము కలిగియుండునని, ప్రభువును రక్షకుడనైన యేసులో పునరుత్థానమందు ఉండవలెనని ఆయనకు తలంచుచున్నాడని గ్రహించుట.

**తీరు, విధము** : (ATTITUDE)

అందరికి దేవుని ప్రేమను పంచుటకు అందరికి స్వాగతము చెప్పుట.

**కార్యాలు :** (ACTIONS):

యేసు కొరకు జాతి, బాష, మత, లింగ భేదము లేకుండా ప్రజలను సంపాదించుట.

**జ్ఞాపకముంచుకోవలసిన వాక్య బాగాలు :**

రోమా 10 : 12-14 "యూదుడని, గ్రీసు దేశస్తుడని బేధము లేదు. ఒక్క ప్రభువే అందరికి ప్రభువై యుండి, తనకు ప్రార్ధన చేయు వారందరి యెడల కృప చేపుటకు ఐశ్వర్యవంతుడైయున్నాడు. ఎందుకనగా ప్రభువు నామమును బట్టి ప్రార్ధన చేయువాడెవడో వాడు రక్షింపబడును, వారు విశ్వసింపని వానికి ఎట్లు ప్రార్ధన చేయుదురు ? వినని వానిని ఎట్లు విశ్వసించుదురు ? ప్రకటించువాడు లేక వారెట్లు విందురు?"

**<u>ధ్యానము కొరకైన లేఖన బాగాలు:-</u>**

మత్తయి 9 : 36-38, 28 : 18-20, మార్కు 7 : 19, 16 : 15-16,
అపో॥కా 1-18, 8 : 26-40, రోమా 10 : 8-17, గలతీ 2 : 11-16,
1 తిమోతి 2 : 4.

**పాఠము నందలి ప్రశ్నలు :**

1. విశ్వాసిగా ఉండటానికి కొర్నేలి ఏమి చేసెను ?
   (అపో॥కా 10 : 1-2)
2. ఎందుకు పేతురు, కొర్నేలి ఒకే రకమైన దర్శనాన్ని చూశారు ?
   (అపో॥కా 10 : 3, 17)
3. పేతురు కొర్నేలి ఇంటికి రావడము కొర్నేలి పేతురును ఆహ్వానించడములో గుర్తించవలసిన కదలిక ఉండియున్నదా ?
   (అపో॥కా 10 :4)
4. దేవదూత వర్తమానమునకు కొర్నేలి యొక్క ప్రతి స్పందన ఏమిటి ?
   (అపో॥కా 10 : 7-8)
5. పేతురు ఆహ్వానాన్ని అంగీకరించడములో ఆసక్తి ఏమిటి ?
   (పేతురు 10 : 21-22)
6. పేతురు చెప్పిన దానికి శతాధిపతియైన కొర్నేలి పేతురు పాదములపై పడడములోని అర్థము ఏమిటి?
   (అపో॥కా 10 : 25-26)
7. ఏ వ్యక్తి యొక్క యోగ్యతను గూర్చియైనను దేవుడు పేతురుకు ఏమి బయలు పరిచాడు ?
   (అపో॥కా 10 : 28)
8. కొర్నేలి మరియు పేతురు సంస్కృతులను కలిపిన వంతెన ఏమిటి ?
   (అపో॥కా 10వ అధ్యాయం)
9. ఆయనకు భయపడి సరియైన దానిని ఎంచుకొనే వారు ఏ జాతివారైనా సరే దేవుడు ఎందుకు అంగీకరిస్తాడు ?
   (అపో॥కా 10 : 34-35)
10. పెద్ద సమూహంగా కొర్నేలి ఎందుకు కూడుకొన్నారు ?
    (అపో॥కా 10 : 27, 33)
11. పేతురు చెప్పేది వినుచున్న ప్రజలకు ఏమి జరిగింది ?
    (అపో॥కా 10 : 44)
12. యేసుక్రీస్తు నందు విశ్వాసమునకు ఒక వ్యక్తి ఏమి తెస్తాడు ?
    (అపో॥కా 10 : 44)
13. బాప్తిస్మము పొందుడి పరిశుద్ధాత్మను పొందండి అని ఎందుకు పేతురు వారికి ఆజ్ఞాపించాడు ?
    (అపో॥కా 10 : 47-48)

**చర్చనీయాంశాలు :**

1. ఇతర సంస్కృతి వారు సువార్త వినడానికి అనర్హులా ?
   (అపో॥కా 10 : 1-6)
2. దేవుని ప్రేమను చూపుటకు నీకు కష్టము ఎందుకు? ఇతరులకు దేవుని ప్రేమను ఎలా కనపరచగలవు?
3. నశించుచున్న వారికి ప్రేమను చూపించడము కొరకు గల చైతన్యమేమిటి ?
   (1 యోహాను 4 : 19)
4. ప్రభువు పిలుపునకు స్పందించి ముందుకు వచ్చే వారి పట్ల నీవు ఎలా నడుచుకొంటావు ?
   (అపో॥కా 10 : 19-20)
5. ఎక్కడికైనా వెళ్ళి తన కొరకు ఏదో చేయమని ప్రభువు నిన్ను పిలిచినపుడు నీ యొక్క ప్రతి స్పందన ఏమిటి ?
   (అపో॥కా 10 : 29)
6. నీవు చేయడానికి కలిగియున్న దేవుని పిలుపు ఏమిటి ? నీ యొక్క స్పందన ఎలాగు యున్నది?
7. దేవుడు పక్షపాతి కాడు అనే మాట అర్థము ఏమిటి ?
   (అపో॥కా 10 : 34-35)
8. సువార్త పరిచర్యలో అనేకులు ప్రభువు తెలుసుకొనడానికి విభిన్న జాతులు, దేశములు, సంస్కృతి కలవారి మధ్య వంతెనగా ఉండడానికి నీవు ఇష్టపడుచున్నావా ?
   ఇదివరుకెన్నడు సువార్తను వినని వారి యొద్దకు నీవు ఎలాగు సువార్తను తీసుకొని వెళ్ళగలవు?
9. మనము అందరికి ప్రకటించడానికి మనము కలిగియున్న వర్తమానము ఏమిటి ?
   (అపో॥కా 10 : 36-43)